RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 19.01.2024 | సంపుటి : 10 సంచిక : 189 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

రైతులకు కార్పొరేట్ తరహా

లాభాలు రావాలి

రైతును రాజును చేయడమే మాలక్ష్యం.. ఇదే నా కల

దావోస్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి • టాటా గ్రూపుతో స్కిల్ సెంటర్లపై ఒప్పందం

హైదరాబాద్(జనంసాక్షి): రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు రావాలన్నదే తన స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 'ఆహార వ్యవస్థలు, స్థానిక చర్యలు' సదస్సు జరిగింది. ఇందులో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత్‌లో రైతుల ఆత్మహత్యలు అతిపెద్ద సమస్య అన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు రావు, ఆధునిక టెక్నాలజీ లేదన్నారు. రైతులకు సరైన లాభాలు రావడం లేదని.. తెలంగాణలో మాది రైతు ప్రభుత్వమని చెప్పారు. రైతు భరోసా ద్వారా నేరుగా పెట్టుబడి సాయం అమలు చేస్తున్నామన్నారు. రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నమని.. లాభాలు వస్తే రైతు ఆత్మహత్యలు 99శాతం ఉండదవన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అవసరమని, ఎంతో సాయం చేస్తున్న రైతులకు ప్రపంచం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు స్థిరమైన మోడల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని.. రైతులు ఎప్పుడూ ప్రపంచానికి సహాయం చేస్తూనే ఉన్నారని.. ఇప్పుడు ప్రపంచం రైతులకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు టాటా గ్రూప్

మిగతా 2లో..

ఆకాశమే హద్దు

ఏరో స్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం: కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

- అమెరికాకు నేరుగా విమానాలు నడపాలి
- కేంద్రమంత్రికి మంత్రి కోమటిరెడ్డి వినతి
- బేగంపేటలో 'వింగ్స్ ఇండియా-2024' ప్రదర్శన ప్రారంభం

హైదరాబాద్(జనంసాక్షి): పౌర విమానయాన రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, గత రెండేళ్లలో ప్రయాణికుల సంఖ్యా 260 మిలియన్‌లు పెరిగిందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. బేగంపేట విమానాశ్రయంలో 'వింగ్స్ ఇండియా-2024' వైమానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి వీకే సింగ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు."2047 నాటికి విమానయాన రంగం 20 ట్రిలియన్ డాలర్ల వృద్ధిని సాధించే దిశగా ముందుకు వెళ్తున్నాం. పదేళ్లలో ఎంతో ప్రగతి సాధించాం. ముంబయి, దిల్లీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి తీసుకొచ్చాం.

మిగతా 2లో..

హైదరాబాద్‌లో ఉబెర్ సేవల విస్తరణ

దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌తో కంపెనీ ప్రతినిధి బృందం చర్చలు

హైదరాబాద్(జనంసాక్షి): ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఉబర్ కంపెనీ హైదరాబాద్ లో తమ సేవలను విస్తరించనుంది. దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉబెర్ ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. ఉబర్ కంపెనీ అమెరికా తర్వాత అతి పెద్ద టెక్ సెంటర్‌ను

మిగతా 2లో..

తెలంగాణకు 09 సొల్యూషన్స్

సప్లైచైన్ స్కిల్స్ అకాడమీ ఏర్పాటు

హైదరాబాద్(జనంసాక్షి): 09 సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ, దాని గ్లోబల్ క్లయింట్‌ల కోసం సప్లై చైన్ స్కిల్స్ సామర్థ్యాన్ని పెంపొందించడానికి హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించనుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

మిగతా 2లో..

ముందు చేనేతపై జిఎస్టీ ఎత్తేయండి

బండి సంజయ్‌కు మంత్రి పొన్నం కౌంటర్

హైదరాబాద్(జనంసాక్షి): బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సిఎం రేవంత్‌కు రాసిన లేఖపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ట్వీట్ చేశారు. అలాగే సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ రాసారు. దీనిపై మంత్రి ట్వీట్ చేస్తూ...మీ మొసలి కన్నీరు ఆపి.. ముందు మీ బాధ్యత నెరవెర్చి చేనేత కార్మికుల భారాన్ని తగ్గించాలన్నారు.

మిగతా 2లో..

2028 కల్లా అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్

ఇస్రో చైర్మన్ సోమనాథ్

చండీగఢ్(జనంసాక్షి): భారత్ సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటుపై ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక విషయం వెల్లడించారు. భారత స్పేస్ స్టేషన్ ప్రాథమిక వెర్షన్ 2028లో నింగిలోకి వెళుతుందని తెలిపారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో గురువారం జరిగిన ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కార్యక్రమం సందర్భంగా సోమనాథ్ మాట్లాడారు. 'భారత్ స్పేస్ స్టేషన్‌కు సంబంధించి వచ్చే ఏడాదికల్లా తొలి రౌండ్ పరీక్షలు నిర్వహిస్తాం. స్పేస్ స్టేషన్ బేసిక్ మోడల్‌ను 2028లో కక్ష్యలోకి పంపి 2035కల్లా దానికి పూర్తిస్థాయి రూపు తీసుకువస్తాం. స్పేస్ స్టేషన్ క్రూ కమాండ్ మాడ్యూల్, నివాస మాడ్యూల్, ప్రొపల్షన్ మాడ్యూల్, డాకింగ్ పోర్ట్ అనే విభాగాలు కలిగి ఉంటుంది. ఈ మొత్తం స్టేషన్ 25 టన్నుల బరువు ఉంటుంది. అవసరమైతే తర్వాత దీనిని విస్తరిస్తాం. స్పేస్ స్టేషన్ ద్వారా మైక్రో గ్రావిటీ పరిశోధనలు చేస్తాం' అని సోమనాథ్ తెలిపారు.

ఎరువులు సిద్ధం చెయ్యండి

పంటలకు అనుగుణంగా స్టాక్ చేర్చాలి

గ్రామస్థాయి ప్రణాళికతో ముందుకు వెళ్లాలి

అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్(జనంసాక్షి): రైతులకు కావలసినటువంటి అన్ని రకాల ఎరువులను సిద్ధంగా పెట్టడమే కాకుండా, గ్రామస్థాయి వరకు చేర్చే ప్రణాళికతో సంసిద్ధంగా ఉండాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో, అగ్రికల్చర్ సంచాలకులు బి. గోపి, ఏం.డి మార్క్‌ఫెడ్ సి.హెచ్. సత్యనారాయణ, ఏం.డి ఆగ్రోస్ కె .రాములు , ఏం.డి టెస్ కాబ్ ఎన్. మురిలిధర్ , ఇతర డిపార్టుమెంట్ అధికారులు ఎరువుల కంపెనీలతో యాసంగి ఎరువుల లభ్యత సరఫరా పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నోడల్ ఏజెన్సీ, ఎరువుల కంపెనీల తో చర్చించి సిద్ధం చేయమని ఆదేశించారు. అంచనా ప్రకారం రైతుల అవసరాల మేరకు, ఎరువులను ముందస్తుగానే గ్రామ స్థాయి వరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మార్క్ ఫెడ్ , వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ

మిగతా 2లో..

నిర్మాణంలోనే కుప్పకూలింది

గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిలో కూలిన వంతెన

నాసిరకంపనుల వల్లే ఘటన • స్థానికుల ఆగ్రహం

ఖమ్మం(జనంసాక్షి): ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిలో భాగంగా వైరా-మధిర మధ్య భారీ వంతెన నిర్మిస్తున్న విషయం తెలిసిందే. గురువారం మధ్యాహ్నం బ్రిడ్జిపై సిమెంట్ కాంక్రీట్ పోస్తుండగా స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలింది. వైరా మండలం సోమవరం దగ్గర ఈ ఘటన జరిగింది. భారీ శబ్దం రావడంతో అటుగా వెళ్లే వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. వంతెన మీద ఉన్న కూలీలు ప్రాణాలు రక్షించుకునేందుకు బ్రిడ్జిపైనుంచి కిందకు దూకేశారు. దీంతో పలువురు కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం, నాసిరకంగా నిర్మించడం

మిగతా 10లో..

ప్రజాసమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం

ఆరు నెల్లో కాంగ్రెస్‌పై ప్రజా తిరుగుబాటు

అదానీని దొంగ అంటూనే అలయ్ బలయ్

పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి:కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఎన్నికల ముందు అదానీ దొంగ అని విమర్శించిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక దావోస్ సాక్షిగా అదానీతో అలయ్-బలయ్ చేసుకున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ-అదానీ ఒకటేనని రాహుల్ అంటున్నారని.. మొన్న రేవంత్ కూడా అదానీ-మోదీ ఒకటేనని విమర్శించారని గుర్తు చేశారు. ఢిల్లీలో అదానీతో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం అదానీతో కలిసి ఎందుకు పనిచేస్తున్నారో చెప్పాలని రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ఏడాదిలో వరుసగా వివిధ ఎన్నికలు ఉన్నాయని.. వీటిని ఎదుర్కోవడం కోసం పార్టీ సంసిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ ఎమ్మెల్సీలతో సమావేశం అయిన ఆయన.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు అవకాశాలు బలంగా

మిగతా 2లో..

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇద్దరే నామినేషన్లు

బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్‌లు ఏకగ్రీవమయ్యే అవకాశం

కాంగ్రెస్‌లో కష్టపడిన వారికి గుర్తింపు:మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి18(జనంసాక్షి): తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసింది. రెండు స్థానాల కోసం ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులునుంచి మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ఇక, ఎవరూ నామినేషన్లు వేయకపోవడంతో బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. నామినేషన్ దాఖలుకు గురువారం ఆఖరి రోజు కావడంతో కాంగ్రెస్ అభ్యర్థులు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇదిలా ఉండగా.. ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయలేదు. దీంతో, వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. మరోవైపు.. శుక్రవారం నామినేషన్ల పరిశీలన కొనసాగనుంది. ఈనెల 22వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంది. అదే రోజున

మిగతా 10లో..

మరింత సమయమివ్వండి

సుప్రీంకోర్టుకు బిల్కిస్‌బానో కేసు దోషుల వినతి

దిల్లీ(జనంసాక్షి): తమకు కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయని, లొంగిపోయేందుకు మరింత సమయం ఇవ్వాలంటూ బిల్కిస్‌బానో కేసులోని ముగ్గురు దోషులు గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు .వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు తన అవసరం ఉందంటూ దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. 'వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత నాదే. నా ఇద్దరు పిల్లల అవసరాలు చూడాలి. ఇప్పుడు నా వయసు 55 సంవత్సరాలు. నేను ఆస్తమాతో బాధపడుతున్నాను. ఇటీవలే నాకు శస్త్రచికిత్స జరిగింది. అలాగే విడుదల సమయంలో ఇచ్చిన ఆదేశాల

మిగతా 2లో..

16 ఏళ్లలోపు వారిని చేర్చుకోవద్దు

ర్యాంకులు, మార్కుల గురించి ఎలాంటి హామీలు ఇవ్వొద్దు

కోచింగ్ సెంట్లర్లకు కేంద్ర విద్యాశాఖ కొత్త మార్గదర్శకాలు

దిల్లీ(జనంసాక్షి): దేశవ్యాప్తంగా వివిధ కోర్సులకు ప్రవేశ పరీక్షలు, ఉద్యోగార్హత పరీక్షల కోసం అభ్యర్థులకు శిక్షణ ఇచ్చే కేంద్రాలకు విద్యాశాఖ నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యార్థుల ఆత్మహత్యలు నివారించడంతో పాటు వారికి సరైన సౌకర్యాలు కల్పించడం, బోధనా విధానాలు

మిగతా 2లో..

మణిపూర్‌లో మళ్లీ హింస

మిలిటెంట్ల కాల్పుల్లో ఇద్దరు పోలీసు కమాండోల మృతి

మరో ఇద్దరు పోలీసు సిబ్బందికి గాయాలు

ఇంఫాల్(జనంసాక్షి): ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లోని మోరేలో బుధవారం మిలిటెంట్లు రెచ్చిపోయారు. పోలీసులపై కాల్పులకు తెగబడ్డారు.ఈ క్రమంలో ఇద్దరు పోలీసు కమాండోలు మరణించారు. మరో ఇద్దరు పోలీసులు తూటా గాయాలకు గురయ్యారు. మృతులు

మిగతా 10లో..

గోవాకు వెళ్తున్నా..

నాలుగోసారి ఈడీ విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు

దిల్లీ(జనంసాక్షి): మద్యం కుంభకోణం కేసు విచారణకు హాజరుకావడం లేదని దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సమాచారం ఇచ్చారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా తాను గోవా పర్యటనకు వెళుతున్నట్లు దానిలో పేర్కొన్నారు. దిల్లీలో నేటి మధ్యాహ్నం విద్యాశాఖ కార్యక్రమానికి కేజ్రీవాల్ హాజరుకానున్నారు. పార్టీ

మిగతా 2లో..

గోవాకు వెళ్తున్నా..

కార్యకర్తల సమావేశంతో పాటు బహిరంగ ర్యాలీలో ఆయన పాల్గొననున్నారు. గోవాలో ముందస్తుగా నిర్ణయించిన పార్టీ కార్యక్రమాలు ఉండటంతో విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు కేజ్రీవాల్ తెలిపారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కలిసి మూడు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే ఈడీ మూడుసార్లు సమన్లు జారీ చేసినా.. కేజ్రీవాల్ విచారణకు హాజరుకాలేదు. ఈ నోటీసులు చట్టవిరుద్ధమని.. రాజకీయ ప్రేరేపితమని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రచారానికి తనను దూరం చేసేందుకే కేంద్రంలోని భాజపా ఇదంతా చేస్తోందని అన్నారు. వీటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, జనవరి 18న విచారణకు హాజరు కావాలని కోరుతూ గత వారం నాలుగోసారి ఈడీ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.

మరింత సమయమివ్వండి

ప్రకారమే నేను నడుచుకుంటున్నాను' అని కోర్టుకు తెలిపాడు. అతడితోపాటు మరో ఇద్దరు దోషులు కూడా లొంగిపోవడానికి అదనపు సమయం కోరారు. 2002లో గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో(ఃతిశ్రీ్ఎతిబ ఃజీనినీ) కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది దోషులు 15ఏళ్లు కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ ఏడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం.. వారి విడుదల చెల్లదని జనవరి 8న తీర్పు వెలువరించింది. వారంతా రెండువారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలి

కంపెనీ ఒప్పందం చేసుకుంది. వీటిలో కొత్త కోర్సులు, మాస్టర్ ట్రైనర్ల నియామకానికి రూ.1500 కోట్ల పెట్టబడులు పెట్టనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఇప్పటికే వివిధ రంగాల్లోవిస్తరించిన టాటా గ్రూప్ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలపై చర్చించారు. టీ రంగంలో టాటా కన్‌స్టలెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ లోని అతి పెద్ద ఐటీ కంపెనీలలో ఒకటి.ఇందులో 80 వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. రాబోయే కొన్నేళ్లలో టీసీఎస్ మరింత వృద్ధి చెందనుంది. టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇప్పటికే గ్లోబల్ డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో పలు ప్రాజెక్టులు చేపట్టింది. బోయింగ్, సికోర్స్ కీ, జిఇ, లాక్‌హీడ్ మార్టిన్ వంటి కంపెనీలతో కలిసి పెట్టుబడులు పెట్టింది. ÷ూష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టు చేపడుతోంది. లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్నితగ్గించే బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తుంది. కొత్త కోర్సులకు పెట్టుబడులు పెడుతుంది. టాటా గ్రూప్ కు చెందిన ఎయిర్ ఇండియా విస్తరణలోనూ హైదరాబాద్ ను ట్రాన్సిట్ హబ్ గా ఎంచుకోనుంది. హైదరాబాద్ నుంచి

డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమానాల కనెక్టివిటీని పెంచనుంది. తెలంగాణ అభివృద్ధికి టాటా గ్రూప్ కీలకమైన భాగస్వామ్యం అందిస్తోందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. వివిధ రంగాలలో పెట్టబడులు పెడుతున్న టాటా గ్రూప్ నకు తగిన సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో అధునాతన నైపుణ్య కేంద్రాల ఏర్పాటుకు టీటీఎల్ బాగస్వామ్యం పంచుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పేందుకు చొరవ చూపాలని సీఎం టాటా గ్రూప్ ను స్వాగతించారు. మ గ్రూప్ పెట్టుబడులకు తెలంగాణ వ్యూహాత్మకమైన కేంద్రంగా ఉందని, వీలైనంత మేరకు రాష్ట్రంలోతమ గ్రూప్ వ్యాపారాలను రాష్ట్రంలో విస్తరిస్తామని టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ అన్నారు. కొత్త ప్రభుత్వంతో కలిసి పని చేయాలనే ఆసక్తితో ఎదురు చూస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం. ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఉబెర్ సేవల విస్తరణ

హైదరాబాద్ లోనే నిర్వహిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ ద్వారా తమ మొబిలిటీ కార్యకలాపాలను మరింత విస్తరించాలని కంపెనీ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుతో సుమారు 1000 మంది ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుంది. హైదరాబాద్‌లో రెండు వినూత్న సేవలను పరిచయం చేయాలని ఈ కంపెనీ నిర్ణయించింది. ఉబెర్ గ్రీన్ పేరుతో జీరో-ఎమిషన్ ఎలక్ట్రిక్ వెహికల్ రైడ్‌లకు ప్రత్యేక యాక్సెస్‌ను అందిస్తుంది. ఎక్కువ కెపాసిటీ ఉన్న వాహనాలపై ప్రీమియం, సమర్థమైన రైడ్‌లను అందించడానికి ఉబెర్ షటిలో సర్వీస్ ను ప్రవేశపెట్టనుంది. తెలంగాణలో పర్యావరణ సంరక్షణ బాధ్యతగా తమ కంపెనీ కట్టుబడి ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఉబెర్ విస్తరణ, హైదరాబాద్‌లో కంపెనీ కొత్త సేవలతో రాష్ట్రంలో మొబిలిటీ మరియు ఆటోమోటివ్ రంగం వృద్ధి చెందనుంది.

తెలంగాణకు 09 సొల్యూషన్స్

సప్లైచైన్ స్కిల్స్ అకాడమీ ఏర్పాటు

వెల్లడించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశం లో నీ9 సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ప్రస్తుతం తయారీ, రిటైల్ రంగాలలో సప్లై చైన్ స్కిల్స్ గ్లోబల్ డిమాండ్ ఉన్న నేపద్యం, స్కిల్స్ పెంపొందించుకోడానికి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ కు ఉపయోగపడుతుంది. ఇందులో పరిశ్రమ, డొమైన్ పరిజ్ఞానం, ఉత్పత్తి నిర్వహణ, ంఎ ఇతర సాంకేతిక నైపుణ్యాలలో శిక్షణ అందించబడుతుంది, స్థానిక ఇంజినీర్లు గ్లోబల్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను సాధించే విధంగా ఇక్కడ శిక్షణనివ్వనున్నారు. నీ9 సోలుషన్స్ పరిశ్రమకు కావాల్సిన డొమైన్ తయారీ నిపుణులను అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని విద్యా సంస్థలు, ఫిజికల్ ట్రైనింగ్ కోసం అవసరమైన మౌలిక వసతులను సమకూరుస్తుంది. ఈ సందర్భంగా ప్రత్యేక సప్లై చైన్ స్కిల్స్ అకాడమీ ఏర్పాటుకు ముందుకు వచ్చిన నీ9 సొల్యూషన్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అకాడమీ ఏర్పాటు వల్ల యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని నీ9 సీఈఓ శ్రీ చక్రి గొట్టెముక్కల ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ జయేష్ రంజన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆకాశమే హద్దు..

ఇటువంటివి మరిన్ని నిర్మించాల్సి ఉంది. ఉడాన్ పథకం కింద జమ్మూకశ్మీర్‌లో హెలికాప్టర్ ప్రయాణాలు అమలు చేస్తున్నాం. కశ్మీర్ అభివృద్ధికి ఇది మరింత దోహదం చేస్తుంది. డ్రోన్‌లకు డిమాండ్ పెరగడంతో.. మహిళా పైలట్లను తీర్చిదిద్దుతున్నాం. ఉడాన్ 5.3ను నేడు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇవాళ పలు విమానయాన సంస్థల మధ్య ఒప్పందాలు జరిగాయి. పౌర విమానయాన చరిత్రలో ఇది నిలిచిపోయే రోజు. అమెరికా, చైనా తర్వాత భారత్ అత్యధిక ఎయిర్‌క్రాఫ్ట్‌లను కొనుగోలు చేస్తోంది. ప్రధాని మోదీ నేతృత్వంలో ఎంతో ముందుకు దూసుకుపోతున్నాం. సాధారణ పౌరుడికి సైతం విమాన ప్రయాణ సౌకర్యం కల్పించాలని మోదీ సంకల్పించారు. ఆ దిశగా ముందుకెళ్తున్నాం.. ఆకాశమే మన హద్దు" అని సింధియా చెప్పారు."హైదరాబాద్‌లో వింగ్స్ ఇండియా ప్రదర్శన నిర్వహించడం సంతోషంగా ఉంది. తెలంగాణలో ఏవియేషన్ రంగానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. సులభతర వాణిజ్య విధానం ఇక్కడ అమలవుతోంది. ఏరో

స్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనుకూలం. డ్రోన్ పైలట్లకు ఎక్కువగా శిక్షణ ఇచ్చి.. వ్యవసాయం, అత్యవసర పరిస్థితులు, శాంతిభద్రతల్లో డ్రోన్లు వినియోగిస్తున్నాం" - మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిప్రదర్శన కోసం లోహ విహంగాలు ఇప్పటికే బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నాయి. భారత వాయుసేనకు చెందిన సారంగ్ బృందం ఈనెల 18 నుంచి 21 వరకు విన్యాసాలు నిర్వహించనుంది. 18న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 వరకు, సాయంత్రం 4.15 నుంచి 5, 19న ఉదయం 11 నుంచి 12 వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 వరకు, సాయంత్రం 4.15-5 వరకు విన్యాసాలు ఉంటాయి. 20, 21వ తేదీల్లో సందర్శకులను అనుమతించనున్నారు. టికెట్ రూ.750గా నిర్ణయించారు. 'బుక్‌మైషో' యాప్ ద్వారా టికెట్లను కొనుగోలు చేయవచ్చు. మూడేళ్లలోపు పిల్లలకు ఉచితం. 30 అడుగుల దూరంలో బారికేడ్ల నుంచి మాత్రమే చూసే అవకాశం ఉంటుంది.

వింగ్స్ ఇండియా హైదరాబాద్‌కు గర్వకారణం - మంత్రి కోమటిరెడ్డి

అమెరికాకు నేరుగా విమానాలు నడపాలి:మంత్రి కోమటిరెడ్డి వింగ్స్ ఇండియా కార్యక్రమానికి హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 'వింగ్స్ ఇండియా' కార్యక్రమం ప్రారంభమవనున్న నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. హైదరాబాద్ నుంచి యూఎస్ఏకు నేరుగా వారంలో కనీసం మూడుసార్లు విమానం వేయాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామన్నారు. ఎయిర్ అంబులెన్స్‌లు ఎక్కువగా హైదరాబాద్‌కు వస్తున్నాయని, డ్రోన్ పైలెట్లకు ఎక్కువగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, అత్యవసరాలకు, శాంతిభద్రతల కోసం డ్రోన్లు వినియోగిస్తున్నా మని, రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానం ఉందని, ఏరో స్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనుకూలంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నుంచి హైద్రాబాద్ మహానగరంలో 'ఇంటర్నేషనల్ వింగ్స్ ఇండియా ఎయిర్ షో' మొదలు అయ్యింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్‌కు దేశ విదేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 తో పాటు అనేక విమానాలను ఇక్కడ ప్రదర్శించనున్నారు. ఈనెల 21వ తేదీ వరకు జరిగే ఈవెంట్‌లో దేశ విదేశాలకు చెందిన ఏరోప్లేన్స్ కనువిందు చేస్తాయి. ఈ ప్రదర్శనలో 106 దేశాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరవుతారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వింగ్స్ ఇండియా కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

హైదరాబాద్‌లో సిస్ట్రా గ్రూప్ డిజిటల్ సెంటర్ ఏర్పాటు

1000 మందికి ఉపాధి అవకాశాలు

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ కేంద్రంగా సిస్ట్రా డిజిటల్ సెంటర్ ను ఏర్పాటు కు సిస్ట్రా గ్రూప్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశం లో సిస్ట్రా గ్రూప్ సీఈఓ పియర్ వెర్జాట్‌తో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో సమావేశమైయ్యారు. తెలంగాణలో డిజిటల్ సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సిస్ట్రా కంపెనీ ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుందిరాష్ట్ర ప్రభుత్వం ఎ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని భావిస్తోందని, విస్తృత డిజిటలైజేషన్ కు సిస్ట్రా డిజిటల్ సెంటర్ (ఎస్‌డిసి) ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు. డిజైన్ ప్రొడక్షన్ ఆప్టిమైజేషన్, సమర్థవంతమైన ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సేవల కోసం డిజిటల్ సాధనాలను అభివృద్ధి చేస్తుంది . దీనిద్వారా 1000 మందికి పైగా యువతకు ఉపాధి లభిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ టాలెంట్‌లకు తెలంగాణ అత్యుత్తమ గమ్యస్థానాలలో ఒకటని సీఈఓ పియర్ వెర్జాట్ అన్నారు.

ఎరువులు సిద్ధం చెయ్యండి

నుండి లారీ డ్రైవర్ల సమ్మె కారణంగా నిర్మల్ జిల్లాలోని రెండు ప్రాంతాలలో ఎరువుల సరఫరాలో జాప్యం పై స్పందిస్తూ జిల్లా అధికారులను సకాలంలో కావలిసిన ఎరువులను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎరువుల పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రాంతాల వారీగా, పంటల వారీగా, పంట దశల వారీగా ఎరువుల అవసరాలను ముందస్తుగానే గుర్తించి, అవసరం మేరకు ఎరువులను అంచనా వేసుకుని గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో వుంచవలసిందిగా అధికారులను నిర్దేశించారు. దీనిపై రైతులు ఎటువంటి ఆందోళన గురి కావాల్సిన అవసరం లేదని కావాల్సిన ఎరువుల నిల్వలు ఉన్నయని తెలిపినారు. పాత రుణాల బకాయిల గురించి సమీక్షించారు, ఈ సమీక్షలో మొండి బకాయిలు మరియు నాన్ అగ్రికల్చర్ రుణాలను తీర్చని వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుణాలను నియమాల ప్రకారం ఆమోదించాలని ఆదేశించారు. నిజామాబాద్ పర్యటనలో రైతులు ఇచ్చిన వినతి పత్రాలు పై సానుకులముగా స్పందించి ఫాక్స్ లో నిభందనలకు విరుధముగా తీసుకున్న రుణాల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏం.డి టెస్ కాబ్ ని ఆదేశించారు. అలాగే ఫాక్స్ సంఘాలని బలోపేతం చేయాలని సూచించారు. వారం రోజులలో రుణాలను తీర్చనీ వారి పై, రుణాల రికవరీ చేయని అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకోమని ఆదేశించారు.

ప్రజాసమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం

ఉన్నాయని నమ్మకం వెలిబుచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు విస్తృతంగా పనిచేయాలని కోరారు. జిల్లా కేంద్రంగా పార్టీ కార్యక్రమాలను మరింత యాక్టివేట్ చేస్తామన్నారు. త్వరలోనే మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలతో సమావేశం ఉంటుందని.. అందులోనే శాసన మండలి పార్టీ నేతను ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు కోసం శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఒత్తిడి కొనసాగిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్‌కు గుర్తు చేస్తామన్నారు. హామీలను అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తే.. అసెంబ్లీలో ఉన్న బలమైన ప్రతిపక్షాలు శాసనసభ వేదికగా ప్రశ్నిస్తాయని హెచ్చరించారు. శాసనమండలి సభ్యులు పార్టీకి కళ్లు, చెవుల మాదిరిగా పని చేయాలని అన్నారు. శాసనమండలి సభ్యులు తమ నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకోవాలన్నారు.పార్టీని గ్రామస్థాయి నుంచి పోలిట్ బ్యూరో వరకు పునర్వ్యవస్థీకరించాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ భావిస్తున్నారని చెప్పారు..

ముందు చేనేతపై జిఎస్టీ ఎత్తేయండి

చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని కేంద్రంతో రద్దు చేయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చేనేత బోర్డును పునరుద్ధరించాలి.. చేనేత కార్మికుల భీమాను, రాయితీలను తిరిగి ప్రారంభించాలి.. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.. మల్లా ఆడలేక పాత గజ్జెలు అంటే ఎలా?.. ఎవరి సలహాలు.. అవసరం లేకుండా.. నరులకు నాగరికత నేర్పిన చేనేతను ఆదుకుని తీరుతాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనడం మంచి పద్ధతి కాదని, అక్షింతలు అంటే ఎమిటో మీ కుటుంబ సభ్యులను అడగాలని, వాటి ప్రాముఖ్యత గురించి తెలియకుండా మాట్లాడవద్దన్నారు. రామ మందిర ప్రాణ ప్రతిష్టని రాజకీయం చేయొద్దన్నారు. అక్షింతలను రేషన్ బియ్యం అనే వారికి వాటి ప్రాముఖ్యత, పవిత్రత తెలియదన్నారు. అక్షింతల గురించి కామెంట్లు చేస్తే వారి ఇంట్లో వాళ్ళు అక్షింతలు వేస్తారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

'ఖని'లో కల్తీ కల్లు కల్లోలం..

ఇద్దరి మృత్యువాత..

- యువకుల మరణం కలచివేసింది..
- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..
- మృతుల కుటుంబాలకు రూ.20లక్షలు పరిహారం ఇవ్వాలి
- ఒకటో నంబర్ కల్లుడిపో సొసైటీ సభ్యులను శిక్షించాలి
- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్..

గోదావరిఖని, జనవరి 18, (జనంసాక్షి) : కల్తీకల్లు అమాయక పేద ప్రజలను బలితీసుకుంటోందని, అధికారుల పర్యవేక్షణ లోపంతో కల్తీ కల్లు అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని ఫైర్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అన్నారు.ఈ నెల 17న గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని ఒకటో నెంబర్ కల్లు డిపోలో కల్తీకల్లు తాగి ఇద్దరు యువకులు మృతి చెందరన్నారు.స్నేహితులు ఇద్దరు కల్తీకల్లు తాగి మృతిచెందడతో పారిశ్రామిక ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయని దినేష్ పేర్కొన్నారు.ఇద్దరు కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని, ఈ కల్తీకల్లుతో మృతి చెందడం బాధాకరమని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర అవేదన వ్యక్తం చేశారు. కల్తీకల్లు తాగి ఇద్దరి చావుకు కారణమైన ఒకటో నెంబర్ కల్లు డిపో సొసైటీ సభ్యులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎక్సైజ్ శాఖ, ఎక్సైజ్ విజిలెన్స్ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారని,కల్తీకల్లు విక్రయించిన దుకాణంలో నమూనాలు సేకరించాలని, ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే దాడులు చేయడం, సీజ్ చేయడం తదనంతరం వదిలేస్తున్నారని విమర్శించారు.కల్లు దుకాణాలపై పర్యవేక్షణ కొరవడిందని, అధికారుల మధ్య సమన్వయ లోపం నెలకొందన్నారు.కల్తీకల్లును అరికట్టడానికి తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టీఎస్ న్యాబ్) రంగంలోకి దిగాలన్నారు.కల్తీ కల్లు ఒక మాఫియా లా తయారైందని పేర్కొన్నారు.కిక్కు కోసం అల్ట్రాజోలం లాంటి రసాయనాలు కలుపుతున్న మాఫియా ఇంకో అడుగు ముందుకేసి ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేట్ డిపోలల్లో కలుపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. తయారీకి వాడే అల్ట్రాజోలం లింక్ చైన్ను ట్రేస్ చేస్తోందన్నారు.అన్ని రకాలుగా టీఎస్ న్యాబ్ సమగ్ర విచారణ చేయాలన్నారు.కల్లు డిపో సొసైటీ సభ్యులను చట్టపరమైన చర్యలు తీసుకోవలేని వారిని కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన యువకుల కుటుంబాలకు రూ.20లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

యువకుల మరణం కలచివేసింది - ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో మద్యం

సేవించి ఇద్దరు యువకులు మృతి చెందడం కలచివేసిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు.సాధారణ పౌరుల మరణానికి కారణమైన వారిని చట్టపరంగా శిక్షించాలని అధికారులను ఆదేశించారు.సాధారణ పౌరుల జీవితాలను,వారి కుటుంబాలను విచ్ఛిన్నం చేసే బాధ్యతారాహిత్య కార్యకలాపాలు చేస్తున్న వారిభరతం పట్టాలన్నారు.ప్రజాప్రభుత్వం అధికారులకు చట్ట పరిధిలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందనే విషయం అందరికి తెలుసన్నారు.తప్పుచేస్తే శిక్ష పడాలన్నారు.కల్లులో డ్రగ్స్ కలిపి అమ్ముతున్న అడ్డాలపై నిఘా పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.కల్తీ వెనకున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలన్నారు.భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని మక్కాన్‌సింగ్ సూచించారు.సంఘ విద్రోహ శక్తుల ఆగడాలను అరికట్టడంలో అధికారులకు గతంలోని టీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన ప్రలోభాలు కారణమని పేర్కొన్నారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి

భూతగాదాలు,ఆక్రమణలపై ప్రత్యేక నిఘా ఉంచండి
కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 18 (జనం సాక్షి) : కరీంనగర్ లోని రూరల్ ఏసీపీ సబ్ డివిజన్ స్థాయి నేరసమీక్ష సమావేశాన్ని గురువారం నాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, రూరల్ ఏసీపీ కార్యాలయంనందు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ... రూరల్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు స్టేషన్ల వారీగా పెండింగులో ఉన్న కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వాటిల్లో పెండింగ్ లకు గల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని దర్యాప్తు జరిపి ముగించాలన్నారు. పోలీస్

స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లు పిటిషన్ మేనేజ్మెంట్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి కేసులైనా నెలల తరబడి పెండింగ్ లో ఉంచకూడదని వీలైనంత త్వరగా సాక్షాదారాలను సేకరించి సంబంధిత కేసులను పూర్తి చేయాలని సూచించారు. నిత్యం నమోదయ్యే క్రిమినల్ కేసులతోపాటు, ఆర్థిక నేరాలు, భూతగాధాలు, అక్రమంగా భూ ఆక్రమణ, రౌడీషీటర్స్ పై నిఘా, పెండింగ్ వారెంట్ ల అమలు, మొదలగు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిపిలు కరుణాకర్ రావు (రూరల్), విజయ్ కుమార్ (సీసీఆర్బి), ఇన్స్పెక్టర్లు గోపతి రవిందర్ (చొప్పదండి), రాజ్ కుమార్ (మానకొండూరు), స్వామి (ఎల్.ఎం.డి) ఎస్సైలు చంద్రశేఖర్ (కొత్తపల్లి), అభిలాష్(గంగాధర), ఉపేంద్ర చారి (చొప్పదండి) రాజేష్ (చిగురుమామిడి) నరసింగరావు (గన్నేరువరం), చేరాలు (ఎల్ ఎం డి.) ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

16 ఏళ్లలోపు వారిని చేర్చుకోవద్దు

రాంకులు, మార్కుల గురించి ఎలాంటి హామీలు ఇవ్వొద్దు
కోచింగ్ సెంట్లర్లకు కేంద్ర విద్యాశాఖ కొత్త మార్గదర్శకాలు

మెరుగుపరచడం, అధిక రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేసేందుకు వీటిని రూపొందించినట్లు వెల్లడించింది. ఇందులో భాగంగా శిక్షణ కేంద్రాలకు పలు సూచనలు చేసింది. సెంకడరీ పాఠశాల విద్య పూర్తి చేసిన వారిని మాత్రమే కోచింగ్ కోసం పేరు నమోదు చేసుకునేందుకు అనుమతించాలి. 16 ఏళ్లలోపు వారిని చేర్చుకోకూడదు. శిక్షణ కేంద్రాల్లో అర్హులైన సిబ్బందిని నియమించుకోవాలి. వారు తప్పనిసరిగా డిగ్రీ పూర్తి చేసుండాలి. విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించేలా.. ర్యాంకులు, మార్కుల గురించి ఎలాంటి హామీలు ఇవ్వకూడదు. సిబ్బంది అర్హత, కోచింగ్ సెంటర్ వివరాలు, శిక్షణ అందించే కోర్సులు, వసతి సౌకర్యాలు, ఫీజు రిఫండ్ గురించిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచాలి.క

శనగ పంటలో ఎండుతెగులు నివారణపై అవగాహన

ఐనవోలు, జనవరి 18 (జనంసాక్షి) : పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మమునూరు వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. రాజన్న మరియు రాజు ఐనవోలు మండలం ఒంటిమామిదడిపల్లి గ్రామంలో శనగ పంటలలో క్షేత్ర స్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనగ, మొక్క జొన్న, వేరు శనగపంటను పరిశీలించారు. దీనిలో భాగంగా శనగ పంటలో ఎండు తెగులు ఉధృతి గమనించారు. రైతులు అప్రమత్తంగా ఉండి సమయానికి అనుగుణంగా చర్యలు చేపట్టలనీ డా. రాజన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ ఈ తెగులు పంట అన్ని దశలలో నేల ద్వారా వ్యాపిస్తుంది దీని నివారణకు ట్రైకో డర్మ 10 గ్రా. కిలో విత్తనాన్ని కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని అలాగే పంట మొలకెత్తిన తర్వాత ఒక ఎకరానికి ఒక కిలో ట్రైకోడర్మా నీటిలో కలిపి మొక్క మొదలు దగ్గర పోయాలని సూచించారు. అలాగే ఉష్ణోగ్రతలు పెరిగి, భూమిలో తేమ తగ్గినప్పుడు మరియు బెట్ట పరిస్థితుల్లో ఎండు తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్‌ను ప్రారంభించిన భారత పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సిందియా

శంషాబాద్, జనవరి 18 (జనంసాక్షి) : జీఎంఆర్ ఎయిర్ కార్గో అండ్ ఏరోస్పేస్ ఇంజినీరింగ్ లిమిటెడ్ (జీఏసీఏఈఎల్) ఎంఆర్వో (మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్హాల్) విభాగమైన జీఎంఆర్ ఏరో టెక్నిక్ ఏరోస్పేస్ పరిశ్రమలో గ్లోబల్ లీడర్ ఎయిర్ బస్‌తో కలిసి జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్‌ను భారత పౌర విమానాయ శాఖ మంత్రి జ్యోతి రాదిత్య సిందియా గురువారం ప్రారంభించారు. విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా విద్యా సంస్థను డిజిటల్‌గా ప్రారంభించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని జీఎంఆర్ ఏరోస్పేస్ అండ్ ఇండస్ట్రియల్ పార్కులో జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్ ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్‌లో దిక్సూచిగా మారనుంది. విద్యాసంస్థలో టైప్ ట్రైనింగ్‌తోపాటు 4 సంవత్సరాల పూర్తి ఇంటిగ్రేటెడ్ ఏఎంఈ ప్రోగ్రామ్‌ను అందించనున్నారు. దీనికి డీజీసీఏ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్), ఈఏఎస్ఏ (యూరోపియన్ యూనియన్ ఏవియేషన్ సేఫ్టీ ఏజెన్సీ) సర్టిఫికేట్ ఇచ్చాయి. ఈ పాఠశాల ఎయిర్బస్ తో సాంకేతిక సహకారాన్ని కలిగి ఉంది. భారతదేశంలో కంబైన్డ్ బి 1.1, బి 2 ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ లైసెన్సింగ్ ప్రోగ్రామ్, ఎయిర్ క్రాఫ్ట్ స్పెసిఫిక్ టైప్ ట్రైనింగ్ కోర్సులు, ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చర్స్, ఎయిర్ క్రాఫ్ట్ కాంపోజిట్ కోర్సులు వంటి అనుబంధ కోర్సులను అందించే మొట్టమొదటి సంస్థ. అకాడమీ ప్యాకేజీ రూపంలో ఎయిర్‌బస్ కాంపిటెన్సీ ట్రైనింగ్ (యాక్ట్)కు

ప్రాప్యత, టెక్నికల్ హ్యాండ్‌బుక్స్, ఎగ్జామినేషన్ డేటాబేస్ వంటి అవసరమైన కోర్సువేర్‌ను ఎయిర్‌బస్ అందిస్తుంది. శిక్షణ కేంద్రం మూల్యాంకనంతోపాటు జీఎంఆర్ బోధకులు కూడా ఎయిర్బస్ అర్హత పొందుతారు.

జీఎంఆర్ ఏరో టెక్నిక్ ప్రెసిడెంట్, అకౌంటబుల్ మేనేజర్ అశోక్ గోపీనాథ్ మాట్లాడుతూ 'ఏవియేషన్ ఎడ్యుకేషన్ రంగంలో మొట్టమొదటి విద్యా సంస్థ జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్ గ్లోబల్ బెంచ్మార్క్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఏవియేషన్ విద్య యొక్క నాణ్యత ను పెంచుతుంది. 2028 నాటికి 2.4 బిలియన్ డాలర్లకు పైగా వృద్ధి చెందుతుందని భావిస్తుమన్నారు. ఎమ్మార్వో పరిశ్రమ ఈ సంస్థ గేమ్ ఛేంజర్ అవుతుంది. విజయవంతమైన కెరీర్ కోసం ఆసక్తి ఉన్న విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేస్తుంది ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన పరిశ్రమకు భవిష్యత్తును ఈ సంస్థ సిద్ధం చేస్తుందన్నారు. భారతదేశంలో సమగ్రమైన సమర్థవంతమైన విమానయాన పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయాలనే ఎయిర్బస్ ఆశయం బలమైన స్వదేశీ ఎమ్ ఆర్ ఒ పరిశ్రమను అభివృద్ధి చేయడం ఎయిర్ బస్ ప్రధాన దృష్టి. జిఎంఆర్‌తో ఈ భాగస్వామ్యం ఎమ్మార్వో పరిశ్రమను ప్రోత్సహించడానికి మా విమానయాన భాగస్వాములకు మరింత మద్దతు ఇవ్వడానికి దేశంలో అర్హత కలిగిన నిర్వహణ నిపుణుల బలమైన పైప్‌లైన్‌ను సృష్టిస్తుంది. జీఎంఆర్ వంటి భాగస్వాములతో కలిసి దేశంలో మానవ మూలధన అభివృద్ధిలో ఎయిర్ బస్ పెట్టుబడులు కొనసాగిస్తుంది' అని ఎయిర్ బస్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రెమి మైలార్డ్ తెలిపారు. ఏవియేషన్ రంగంలో ఔత్సాహికులకు ప్రత్యేక విమానయాన విభాగంలో ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా ఈ విద్యా సంస్థ ఎంతో మంది జీవితాలను తీర్చిదిద్దుతుంది. 'ఆత్మనిర్భర్ భారత్' ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఈ పాఠశాల ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వం కలిగిన ఎమ్మార్వో పరిశ్రమను ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది.

అధిష్టానం ఆదేశిస్తే బిజెపి మల్కాజిగిరి ఎంపీగా బరిలో ఉంటా

- **మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి**

మల్కాజిగిరి, జనవరి18(జనంసాక్షి) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆలయ శుద్ధి కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీ చాడా సురేష్ రెడ్డి గురువారం నేరెడ్ మెట్ లోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి, బిజెపి నాయకులతో కలిసి ఆలయ పరిసరాలను శుభ్రం చేసి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నానని బిజెపి అధిష్టానం ఆదేశిస్తే మల్కాజిగిరి ఎంపీగా

పోటీలో ఉంటానని మాజీ ఎంపీ బిజెపి నాయకులు చాడా సురేష్ రెడ్డి పేర్కొన్నారు.అయోధ్య రామ మందిరంలో ఈనెల 22న రాములవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని దేశ ప్రజలందరూ ఆరోజు పండుగ జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు భాను ప్రకాష్,డీఎన్ వెంకటేష్,టెంపుల్ చైర్మన్ సుధాకర్, బిజెపి నాయకులు వెంకటేష్ నేత, కార్యకర్తలు ,నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నకిలీ మైసూర్ శాండల్ సబ్బులు తయారు చేస్తున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకోండి

- **ఈ నకిలీ దందా వెనకాల ఉన్న బిజెపి నాయకులు**
- **సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్**

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి) : హైదరాబాద్ నగరంలో నకిలీ మైసూర్ శాండల్ సబ్బులు తయారు చేస్తున్న ముఠాపై చర్యలు తీసుకోవాలని సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నకిలీ మైసూర్ శాండల్ సబ్బులను తయారు చేస్తున్న ఇద్దరు బిజెపి కార్యకర్తలను నాలుగు రోజుల క్రితం మలక్ పేట్ పోలీసులు అరెస్టు చేశారని, వీరు కర్ణాటకలోని బిజెపి రాష్ట్ర నాయకుల ప్రోత్సాహంతోనే ఈ దందా నడుపుతున్నట్లు కర్ణాటక రాష్ట్ర ఐటీ మంత్రి పేర్కొన్నారని తెలిపారు. మైసూర్ శాండల్ సబ్బుకు తెలంగాణ రాష్ట్రంలో చాలా పెద్ద ఆదరణ ఉన్న రీత్యా నకిలీవి తయారుచేసి అమ్ముకుంటు ప్రజల్ని ఈ ముఠాలు మోసం చేస్తున్నాయనితెలిపారు. హైదరాబాదులో అరెస్ట్ అయిన ఇద్దరు వ్యక్తులు గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తో దగ్గర సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తో ఫోటోలు దిగినవి బయటికి వచ్చాయని, నకిలీ సబ్బులు దందా నడుపుతున్న ముఠా వెనకాల ఎవరెవరున్నారో పూర్తి విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

టీజీఏఆర్ఐఈఏ యూనియన్ డిగ్రీ కళాశాలల విభాగం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ములుగు, జనవరి 18 (జనంసాక్షి) : తెలంగాణ సాంఘిక సంక్షేమ,గిరిజన సంక్షేమ ,బీసీ సంక్షేమ టీజీఏఆర్ఐఈఏ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ఉమ్మడి ఐక్య వేదిక తరపున మహిళా శిశు సంక్షేమశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి సీతక్కను కలుసుకున్నారు. వారి చేతులమీదుగా టీజీఏఆర్ఐఈఏ యూనియన్ డిగ్రీ కళాశాలల విభాగం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీఏఆర్ఐఈఏ డిగ్రీ కళాశాలల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ శారద, కార్యదర్శి డాక్టర్ సత్య శ్రీదేవి, ఉప కార్య దర్శి సింధూర, ముఖ్య సలహాదారుగా సంధ్యా, ప్రిన్సిపల్స్ ఉమ, వేణుగోపాల్, స్వామి వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆపదలో పాడి రైతులకు అండగా 'హెరిటేజ్'

చౌడాపూర్,జనవరి 18(జనం సాక్షి): ఆపదలో ఉన్న పాడి రైతులకు అండగా ఉంటామని హెరిటేజ్ రీజినల్ హెడ్ సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని వీరాపూర్ గ్రామంలో పాడి రైతులకు ఆవులకు సంబంధించిన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్వోత్తమ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పాడిరైతుల సంక్షేమమే హెరిటేజ్ లక్ష్యమని,పాడిరైతులనుద్దేశించి మాట్లాడుతూ నవాబుపేట్ హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ అందిస్తున్న రైతు రుణాలును పాడి రైతులు సద్వినియోగం చేసుకొని పాడి సంపదను పెంపొందించుకొవాలని సుచించారు.పశువులకు కావలసిన పోషక విలువలతో కూడిన పశువుల దానాను వినియోగించుకొని నాణ్యమైన పాల ఉత్పత్తిని పొందవచ్చని రైతులకు సూచిస్తూ అందుకు హెరిటేజ్ ఉత్పత్తి చేస్తున్న పశువుల దానాలు తాము సూచించిన మోతాదులో వాడినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.తమ సంస్థ ద్వారా ప్రతి పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామని తెలిపి అదే గ్రామంలో

ప్రమాదవశత్తూ గాయపడిన పాడిరైతు చంద్రకాంత్ రెడ్డికి రూ.50 వేల రూపాయలను అందించారు. హెరిటేజ్ ద్వారా పాడి రైతులకు పశువుల దాణా ,క్యాల్షియం ,మినరల్ మీక్షర్, నట్టల నివారణ మందులను సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని తెలిపారు. హెరిటేజ్ వెట్ ప్లస్ మొబైల్ యాప్ ద్వారా పశువుల ఆరోగ్యం పట్ల నిపుణులైన డాక్టర్ల ద్వార ఉచిత సూచనలు సలహాలు పొందవచ్చని తెలిపారు అందుకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఆయన అందించారు. రైతులు తమ తమ గేదెలకు ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట్ ప్లాంట్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, పర్యవేక్షణ అధికారి వజ్రలింగం, వెటర్నరీ అసిస్టెంట్ రమేష్,పాల సేకరణ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి,చంద్రకాంత్ రెడ్డి,ఆనంద్ రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించే దిశగా రవాణా శాఖలో సమగ్ర మార్పులు

- **రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
- **ఆర్టీఓ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి**

ఇబ్రహీంపట్నం, జనవరి18(జనంసాక్షి) : ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర రవాణా శాఖలో ప్రక్షాళనను చేపట్టి సమగ్ర మార్పులు చేయనున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంస్థ ద్వారా సేవలు అందించాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తోందన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ ప్రాంతంలో ఆరు ఎకరాల విస్తీర్ణంలో రూ. 2.15 కోట్ల సి.ఎస్.ఆర్ నిధులను వెచ్చిస్తూ రామోజీ ఫౌండేషన్ నూతనంగా నిర్మించిన ఆర్టీవో కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నానాటికి విస్తరిస్తున్న నేటి సమాజంలో సగటు మనిషి జీవితంతో పోలిస్తే, వాహనాల సంఖ్య అత్యంత వేగంగా పెరుగుతోందన్నారు. 2014లో 71 లక్షలకే పరిమితమైన వాహనాల సంఖ్య, నేడు కోటీ 60 లక్షలు దాటిందంటే వాహనాల విస్తృతిని అర్థం చేసుకోవచ్చని అన్నారు. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగానే రోడ్డు భద్రత అంశాన్ని కూడా ప్రతి ఒక్కరు అంతర్భాగంగా మల్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేనిపక్షంలో ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం ఉంటుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయమై కొందరు కుట్ర చేస్తున్నారని మంత్రి ఆక్షేపించారు. ఇదివరకు మెట్రో, ఓలా, ఉబర్ క్యాబ్ వచ్చిన సమయంలో మిన్నకుండిపోయిన వారు నేడు అనవసర ఆందోళన వెలిబుచ్చుతున్నారని అన్నారు. అయినప్పటికీ ఆటో రిక్షా ఆపరేటర్ల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, వారి సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు ఆటో యూనియన్

ప్రతినిధులతో సమావేశం కానున్నట్లు మంత్రి తెలిపారు. మహిళా సాధికారతకు కట్టుబడి ఇతర సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలోనూ మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు.ఇబ్రహీంపట్నం శాసన సభ సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రామోజీ ఫౌండేషన్ సహకారంతో నూతనంగా ప్రాంతీయ రవాణ కార్యాలయమును నేడు ప్రారంభించుకోవడం జరిగినదని అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న వాహనాలను దృష్టిలో పెట్టుకొని పార్కింగ్ స్థలమును ఎంచుకోవలసి వస్తుందని అన్నారు. అతి త్వరలో మున్సిపల్ కార్యాలయమును ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజల అవసరాలకై అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోసం, ప్రజల అవసరాల కోసం, ప్రజల శ్రేయస్సు కొరకు ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ 6 ఎకరాలలో రామోజీ ఫౌండేషన్ సహకారంతో 2 కోట్ల నిధులతో నూతనంగా ప్రాంతీయ రవాణ కార్యాలయమును అత్యాధునిక పద్ధతిలో నిర్మించుకొని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. మనుషుల అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో అదే స్థాయిలో వాహనాల సంఖ్య పెరుగుతుందని అన్నారు. జిల్లాలో రవాణ శాఖ కార్యాలయాలు స్వంత భవనాలలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతీయ రవాణ కార్యాలయము ఇబ్రహీంపట్నం నియోజకవర్గములోని 11 మండలాల పరిధిలోని ప్రజల అవసరాలకు అందుబాటులో ఉండి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ ద్వారా 1526 కోట్ల రెవెన్యూ సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామోజీ ఫౌండేషన్ ప్రతినిధి విజయేశ్వరి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, బోగారపు దయానంద్, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్, జిల్లా రవాణా శాఖ అధికారి ప్రవీణ్ రావు, స్థానిక రవాణా శాఖ అధికారి రఘునందన్ గౌడ్, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, వైస్ మున్సిపల్ చైర్ పర్సన్ హరిత ధన్ రాజ్ గౌడ్, కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల సుధాకర్ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శరభ శరభ వీరభద్ర నామస్మరంతో మారుమోగిన ఆలయం

భీమదేవరపల్లి, జనవరి 18 (జనంసాక్షి) : ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో జాతర బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో కొలువుతీరిన వీరభద్ర స్వామి ఆలయంలో గురువారం తెల్లవారుజామున 5 గంటలకు అగ్ని గుండాలు ఉత్సాహ ల్లో ఆఖరి ఘటం అగ్నిగుండాలు తెల్లవారుజామున భాంగిమంట పరమేశ్వరయ్య వీర పండితుల ఆధ్వర్యంలో భక్తి ,శ్రద్ధలతో సాగింది భక్తులు శరభ శరభ శరభ వీరభద్ర అని స్మరిస్తూ భక్తి పారవశ్యంతో నిప్పు కణికల పై నడిచారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు నిప్పులు కణికల పై నడిచేందుకు పోటీపడ్డారు. వారి ఇతి బాధలు పోయి సంస్కార దోషములు తొలగి మనో వాక్యాయ కర్మలనుంచి విముక్తి పొందుతారు. భూతప్రేత పిశాచాది దుష్టశక్తుల నుండి సమస్త గ్రహదోషాల నుండి విముక్తి పొందుతారు. స్వామివారి జాతర బ్రహ్మోత్సవాలు ముగించాయి. అనంతరం అగ్ని గుండాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు

చేసుకోకుండా సీఐ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వంగర ఎస్సై నీలోజ్ వెంకటేశ్వర్లు,బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశారు.

ఫిరాయింపులకు అడ్డుగోడ లోకసభ ఎన్నికలు!

ఓడిన పార్టీ తరపున గెలిచి, గెలిచిన పార్టీలోకి అదీ ఓటర్ల వేళ్ళ మీద రంగు పోకముందే మారిపోవడం,అందుకు కావాల్సిన బేరసారాలన్నీ ఏ మాత్రం బెరుకూ బెదురూ లేకుండా జరిగిపోవడం చూస్తుంటే కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి.ప్రధాన పార్టీల గుండె లబ్ డబ్ అంటూ కొట్టు కుంటున్నది.అంతటి కట్టుబాటు ప్రజాప్రతినిధుల్లో ఎందుకు లోపిస్తుంది? అధికారానికి ఎడంగా కొద్దికాలమైన ఎందుకు ఉండలేక పోతున్నారు? పూర్తిగా ఫిరాయించడమో, పాక్షికంగా మొగ్గడమో, మౌనంగా ఉండి సహకరించడమో ఎందుకు చేస్తున్నారు? ఎటువంటి తరహా నేతలను మనం తయారుచేస్తున్నామా? ఎటువంటి వారిని మనం ప్రతినిధులుగా ఎన్నుకుంటున్నామా? అంటే దానికి తప్పు ప్రజలదే అనిపిస్తున్నది.ప్రతిపక్షంగా ఉన్నప్పుడు అధికారపక్షానికి ఉన్నంత చెలాయింపు కుదరదుకదా? దాన్ని తెలుసుకుని,పార్టీ విధేయతతో క్యేడర్ దాన్ని నిలబెట్టుకుంటూ నడువాలి.కాంగ్రెస్ సుద్దపూస ఏమి కాదు,ఇందిరా గాంధీ 1969 తెలంగాణ ఉద్యమాన్ని అటకెక్కించి, 1971లో తెలంగాణ ప్రజాసమితి విలీనం చేసుకొని కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది, అటువంటిది పిరాయింపులతో నమ్మకద్రోహం చేస్తే ఎంత తేలికగా తీసుకుంటున్నాము అనేది పూర్వకాలంలో కళ్లారా చూసాం.దానికి ఏమి చేయలేక నిరాశతో ప్రశ్నలు వేసుకోవడం మానేసి, ఓటే పరిష్కారం అంటూ బారులు తీరిన ప్రజలు ప్రజాస్వామ్యాన్ని బ్రతికించుకోవాలనే తాపత్రయం ఎమర్జెన్సీ కాలంలో కన్పించింది.దశాబ్ద కాలంగా ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు బీఆర్ఎస్ తగినశాస్తి జరిగిందని క్యేడర్ తెగ సంబర పడిపోతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ నుండి 15మంది టచ్ లో ఉన్నారని, కాంగ్రెస్,టిడిపి డీఎస్ఏ ఉన్న వాండ్లంతా తమ వైపు చూస్తున్నారని ప్రచారం చేసుకుంటుంది. ఏ గూటి పక్షులు ఆ గూటికి చేరుతాయని చిలువలు, పలువలుగా చెప్పుకుంటున్నారు. మేమేమైనా తక్కువున్నామా? అంటూ రేవంత్ ప్రభుత్వం ఆరు నెలలే అంటూ ఇప్పటికే ఆ మూలన ఒకరు, ఈ మూలాన ఒకరు గుణగడం ప్రారంభించారు.ఎమ్మెల్యే రాజాసింగ్ కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని జ్యోతిష్యం చెప్పుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ప్రభుత్వం మనుగడపై మాట్లాడుతున్నారు.ఫిరాయింపుల నిరోధకానికి చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ అని తెలియక మాట్లాడుతున్నారని అనుకోవాలా? లేక ప్రజలు తాము చెప్పే వాటిని సులువుగా నమ్ముతున్నారనే అతి విశ్వాసమా? అధికారంలో ఉంటే ఒకలా, అధికారం లేనప్పుడు ఒక్కలా ప్రవరించడం కాంగ్రెస్ డీఎస్ఏ లోనే ఉంది.బీజేపీ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ లోకసభ ఎన్నికల తర్వాత రేవంత్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోతుందని చిలకపలుకులు పలకడం విడ్డురంగా ఉంది.ఒక్కడుగు ముందుకేసి కాంగ్రెస్ లో కేసీఆర్ కోవర్టులు ఉన్నారని,అధినాయకత్వాన్ని డిఫెన్స్ లో పడేసారు.ఇదే తరహాలో నాడు వైఎస్సార్ చేసింది కూడా అదే. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గోకుతుందా? ఎనిమిది రాష్ట్రాలను కూలగొట్టిన అనుభవంతో బీజేపీ గెలుకుతుందా? వేచి చూడాలి. అయినా సీఎం రేవంత్ లో ఒక బాబు,ఒక వైఎస్సార్,ఒక కేసీఆర్ వ్యూహాలు పుష్కలంగా దాగి ఉన్నాయని ఫిరాయింపులకు అడ్డుకట్టవేసి ఐదు ఏండ్లు 'ఈగ' వాలనివ్వడంటే అతిశయోక్తికాదేమో.

2014లో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేసారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్న రాష్ట్రంలో అభివృద్ధికి ఆటంకం కలుగకూడదనే ఉద్దేశంతో ఆంధ్ర పార్టీగా ముద్రపడ్డ టీడీపీని ఖతం చేసినా,వైఎస్సాసీపీ ని ఖాళీ చేసినా కేసీఆర్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని తన ప్రభుత్వం సేఫ్ జోన్ లో ఉండడం కోసం నాడు పలు పార్టీల నేతల నుండి, ప్రజలనుండి వ్యతిరేకత రాలేదు.2018లో భారత రాష్ట్ర సమితి 88 స్థానాల్లో గెలిచినప్పటికీ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడం తెలంగాణ సమాజం జీర్ణించుకోలేదు.పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి పజిత పాలు కావడం దేనికి? ఇప్పటికిప్పుడు అధికారంలో ఉన్న పార్టీకి ఫిరాయింపులు లేకపోయినా వచ్చే నష్టం ఏమిలేదు కానీ, కేసీఆర్ ప్రభుత్వంలో ఏండ్లకు ఏండ్లు పదవులు అనుభవించి,తటస్థంగా వ్యవహరించి,ఇక అధికారం రాదని, పదవులు మళ్ళీ ఇవ్వరని ముందు చూపుతో ఫిరాయింపుల సంప్రదాయం వైఎస్ కాలం నుంచే స్థిరపడింది.బీఆర్ఎస్ హ్యాట్రిక్ మిస్ కావడానికి ఫిరాయింపులే బలిపశువును చేసిందనే అభిప్రాయం సర్వత్రానెలకొంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి అధికారం ఇచ్చారు. ఏమి చేస్తారో .. ఎలా పాలించుతారో వేచి చూడకుండా అప్పుడే విపక్షం మాట్లాడడం ప్రజలు జీర్ణించుకోవడం లేదు.ఆరు దశాబ్దాల పాటు పోరాటం చేసి, అసమాన త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ఆదర్శవంతమైన రాజకీయాలు జరగాలి,గాలి ఉంది కదా? అని తూర్పార పట్టితే నేటి ఫిరాయింపులే రేపు ఫిరంగులై పేలడం ఖాయం. ఇప్పటికే పునరేకీకరణ పేరుతో కేసీఆర్ చేసిన తప్పులను మళ్ళీ ప్రోత్సహించి రాజకీయ సమాధి చేసుకోరు.

2023లో కేవలం 1.8 ఓటు షేరింగ్ తేడాతో బీఆర్ఎస్ ఐదు సీట్ల తేడాతో అధికారాన్ని నిలబెట్టిన కాంగ్రెస్ ను తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. కాంగ్రెస్ ఫిరాయింపులకు పాల్పడుతుందా? గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ ఫిరాయింపులకు దూరంగా ఉంటుందా? అంటే రేవంత్ మాత్రం బిన్నంగా పిరాయింపులతో తలవంపులు తెచ్చుకోవద్దు అంటూ బీష్మించుకొని ఉన్నారని సీనియర్ నాయకులు చెవులు కొరుక్కుంటున్నారు.రేవంత్ ను దించుదామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలకొడదామని ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్న ఉత్సాహవంతులను కేసీఆర్ కూడా చివాట్లు పెట్టినట్టు తెలుస్తుంది.భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం ఒక పార్టీ గుర్తుపై పోటీ చేసి గెలిచాక మరో పార్టీలో చేరితే పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తిస్తుంది. ఎన్నికైన పార్టీని వదిలేసి, మరో పార్టీలోకి చేరే అభ్యర్థులు ఈ చట్టం ద్వారా అనర్హులవుతారు. ఒక పార్టీ పక్షాన ఎన్నికై, మరో పార్టీలో చేరడమనేది అనైతిక, రాజ్యాంగ వ్యతిరేకమైన చర్య.ఈ తరహా చర్యలను నివారించడానికే ఈ చట్టం చేశారు. కానీ ఈ చట్టం వల్ల ఎవరూ ఇంత వరకు అనర్హత వేటుకి గురికాబడలేదు.మీదికి చెప్పిన పిల్లికి గంట ఎవరు కట్టాలని ఇద్దరు చూస్తున్నారని గుసగుసలు పెడుతున్నారు.కూలగొట్టే పరిస్థితి వస్తే బీజేపీ అందదందలతోనే బీఆర్ఎస్ ఘాతుకానికి పాల్పడుతుంది.కేవలం బండి సంజయ్ పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందడానికి బీఆర్ఎస్ పై చిల్లర మాటలకు ఆజ్యంపోసి,బీజేపీ డైరెక్షన్ లోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై కుట్రకు తెరలేపినారనే భావన అందరిలో దాపురించింది.

2004 ఎన్నికల్లో కాంగ్రెస్ తో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పొత్తు పెట్టుకుంది.కేసీఆర్ నాయకత్వంలో 26సీట్లను గెలుపొందింది. ఉప్పెనలా లేస్తున్నా తెలంగాణ వాదాన్ని బొందపెట్టాలని నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పన్నిన కుట్రలో భాగంగా 10మంది ఎమ్మెల్యేలు పార్టీకి గుడ్ బై చెప్పిబలహీనపర్చారు.బలహీన పడుతున్న పార్టీని బలోపితం చేసుకోవడానికి తెలంగాణ కోసం గొంగళి పురుగును సైతం ముద్దాడుతా అని కేసీఆర్ చెప్పినట్లుగానే 2009లో టీడీపీ, సిపిఐ, సిపిఎం తో జతకట్టి 10సీట్లు సాధించడమే తలప్రాణం తోకకు వచ్చింది.పంచభూతాల సాక్షిగా తర్వాత జరిగిన అనేక పరిణామాలు ఉద్యమనేత కేసీఆర్ పట్టుదల, అలుపెరుగని పోరాటం రాష్ట్రం సాధించేందుకు కారణమైంది.దేశానికి రోల్ మోడల్గా నిలుస్తుందని కలలు కన్న తెలంగాణలో పునరేకీకరణ పేరుతో ఒక్కొక్కరిని టార్గెట్ చేస్తూ, ప్రలోభాల పేరుతో బంగారు తెలంగాణ బ్యాన్ ను అక్కున చేర్చుకొన్నా కారణంగా రెండు వర్గాలుగా విడిపోయి,ఓటమికి కారణమైందనే భావం అందరిలో నెలకొంది.ఉద్యమ పార్టీని నడిపించిన ధీరునిగా రాజ్యాంగ విలువలను కాపాడుతారని నమ్మినప్పటికి అవసరం కోసమో,అత్యాశ కోసమో తెలంగాణ సమాజం ఆశలు అడియాసలు అయ్యాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతానని దగా చేస్తే ఏ శిక్ష విదించాలో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి ఫిరాయింపు దారులను ప్రోత్సహించినందుకు నియోజకవర్గ పొలిమేర్లదాకా తరిమికొట్టిన చరిత్ర తెలంగాణ ప్రజలది. లోకసభ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ అందదందలతో షిండేను పుట్టిస్తే సీఎం 'రేవంత్ ' పాత కాంగ్రెస్ నేతలంత మంచోడు కాదని,వేలు పెడితే కాలు పెడతారనే భయం బీజేపీకి వెంటాడుతోందనేది విశ్లేషకుల అభిప్రాయం.

డాక్టర్ సంగని మల్లేశ్వర్
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
9866255355

'గాజ' ఆకలి కేకలు!

'గాజ' లో లక్షల మంది ఆకలి కేకలు ప్రపంచంను కదిలించే పరిస్థితి ఉంది. పసిపిల్లల ఆహా కారాలు ఇప్పుడు మానవత్వం ను ప్రశ్నించే పరిస్థితి ఉంది. సకల ప్రపంచ మానవులు ఇప్పుడు తమ మానవత్వంను రుజువు చేసుకునే పరిస్థితి ఉన్నది.దక్షిణఆఫ్రికా ఇప్పుడు ప్రపంచంలో ఎవరూ చేయలేని ధైర్యం చేసింది.ప్రపంచంలోని మానవ సమాజానికి ఇప్పుడు ఆ దేశం ఒక అండగా కనిపిస్తుంది.ఇజ్రాయిల్ పాలస్తినియుల మీద గాజలో చేస్తున్న జులుం, మారణకాండ మీద ప్రపంచ న్యాయ స్థానం లో కేసు వేసింది. 'గాజా' పై ఇజ్రాయిల్ పీఎం నేతన్యాహు ఏకపక్షంగా హమాస్ ను మట్టుబెట్టే పేరు మీద ఇప్పటికి 24000 మంది పౌరుల ను వారానికి 6 వేల బాంబులు వేసి చంపేశారు. ఇందులో పిల్లలే 10 వేల మంది ఉన్నారు. నవ జాతి శిష్యులను సైతం వదులలేదు.60 వేల మంది గాయపడిన వారికి, అందులో ముఖ్యంగా గర్భిణీ మహిళకు చికిత్స లభించే పరిస్థితి లేదు. ఆకలి తో ను, మంచి నీళ్లు, మందులు దొరకక మృత్యువు వాత పడుతున్నవారు ఉన్నారు.సౌతాఫ్రికా, బాంగ్లాదేశ్, మలేషియా, బోలివియా, టర్కీ, యామెన్, నైజీరియా లాంటి దేశాలు ఇజ్రాయిల్ ను తప్పు పడుతున్నాయి. చైనా కూడ ఈ దేశాల వెంటనే ఉన్నది. నెల్సన్ మండేలా ఆదర్శలను, మహాత్మా గాంధీ బాటను ఇప్పుడు దక్షిణాఫ్రికా పాటిస్తున్నది. ఇజ్రాయిల్ ను ఎదురుకునే శక్తి నిజానికిదక్షిణా ఫ్రికా కు లేదు. అయినా అద్భుతమైన ధైర్యం చేసింది. దేశం లోని ప్రముఖ న్యాయవాదులతో కూడిన లీగల్ టీమ్ ఇప్పుడు ప్రపంచ కోర్ట్ లో కేసు వేసి పోరాడుతున్నది. వెంటనే మిలిటరీ ఆపరేషన్ ను సస్పెండ్ చేయాలని, హెల్త్ కేర్ సిస్టమ్ ను పునరుద్ధరించాలని, మానవ సహాయం అందించాలని, గత 2023 అక్టోబర్ 7 నుంచి 23 వేల మంది పౌరుల ను చంపా రని, లక్షల మంది నిరాశ్రయులు అయ్యారని పేర్కొనడం జరిగింది.

జర్నలిస్టుల హత్యలు

గాజా లో ఇప్పటి వరకు వంద మంది జర్నలిస్టులు ఈ ఏక పక్ష ఇజ్రాయిల్ యుద్ధంలో ఊపిరి కోల్పోయారు. హత్యకు గురి అయ్యారు. ఇందులో నలుగురు ఇజ్రాయిల్ జర్నలిస్టులు కూడ ఉన్నారు. ప్రపంచానికి నిజం చెప్పడం, చూయించడం కోసం వీరు చేసిన కృషి ఇంతా, అంతా కాదు! మొత్తంగా 1800 కుటుంబాల సభ్యులు ఈ ఇజ్రాయిల్ మారణ కాండలో మరణించారు. మరో వైపు దక్షిణఫ్రికా ప్రపంచ కోర్ట్ కు వెళ్ళడాన్ని జీర్ణించుకోలేని ఇజ్రాయిల్ ఆదేశం ను ఆత్మ రక్షణ కోసం కోర్ట్ కు వెళ్లడం జరిగిందని అంటున్నది. కోర్ట్ లో అంత అబద్ధం చెబుతున్నారని, గాజా లో అందరికీ తిండి, మంచి నీరు లభిస్తున్నదని నేతన్యాహు స్టేట్మెంట్ ఇచ్చాడు.నిజానికి అల్ షిఫ ఆసుపత్రి లో కనీస సౌకర్యాలు లేకుండా చేస్తున్నారు. గర్భిణీలకు సంబందించిన మందులను, ఇతర పరికరాలను లభించకుండా ఇజ్రాయిల్ సైనికులు చేస్తున్నారు. పట్టెడు అన్నం కోసం పసి పిల్లలు గిన్నెలు పట్టుకుని తిరుగుతున్న దృశ్యాలు కంట తడి పెట్టిస్తున్నాయి. అన్నం దొరకక జనం చావాలని ఇజ్రాయిల్ చూస్తున్నట్టు ఉంది పరిస్థితి! మరో వైపు ఎలాంటి గ్యారంటీ, భీమా లేకుండా యుద్ధ క్షేత్రం అయిన ఇజ్రాయిల్ కు మన దేశం నుంచి పని కోసం పంపుతున్నారు. వేలాదిగా ఇలా వెళు తున్నారు.పంపుతున్నారు. ఇలా లక్ష మందిని పంపుతున్నారు. మన దేశంలో ఇలా నిరుద్యోగం వారిని బయటకు వెళ్లే పరిస్థితి కీ తెచ్చింది, అంటే అతిషయోక్తి కాదు! ఈ విషయాలు పాలకులకు పట్టవు గాక పట్టవు!ఇక గాజా విషయానికి వచ్చినప్పుడు ఇజ్రాయిల్ అమానవీయ చర్యలు వల్ల అక్కడ పరిస్థితి నిర్జివంగా మారింది.అగ్ర దేశాలు అయిన అమెరికా, రష్యా లు విషయం మీద గట్టి గా మాట్లాడడం లేదు. అమెరికా లో, అటు లండన్ లో పెద్ద ఎత్తున ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా ర్యాలీలు, ప్రదర్శనలు జరుగుతూనే ఉన్నాయి. దక్షిణా ఫ్రికా ప్రపంచ కోర్ట్ కు వెళ్లడం సాహసమే, నోబుల్ బహుమతి కీ అర్హత ఇంత కన్నా ఏమీ కావాలి? అయితే ఇప్పటికిప్పుడు దీని ఫలితం రాకపోయినా, ప్రపంచంలో గాజా మీద ఇజ్రాయిల్ జరుపుతున్న దమన కాండ, నర సంహారం,విషయం ప్రపంచం ను కదిలించే అవకాశం లేకపోలేదు!గాజా ఆకలి కేకలు, మారణ హోమం కు సరి అయిన సమాధానం ఇప్పటికైనా ఇజ్రాయిల్ కు లభిస్తుంది అని ఆశిద్దాం!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మునీర్‌కే మీడియా అకాడమీ చైర్మెన్ పోస్టు?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక కొత్త ఉత్సాహం మొదలైంది. సీఎం రేవంత్‌రెడ్డి నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు మొదలుపెట్టారు. అయితే మీడియా అకాడమీ చైర్మన్‌గా ఎవరిని నియమిస్తారంటూ జర్నలిస్టు వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఏ జర్నలిస్టు యూనియన్‌తో సంబంధాలు లేకుండా తటస్థంగా ఉండే సీనియర్ జర్నలిస్టును నియమించాలనే అభిప్రాయాలు వ్యక్తమమయ్యాయి. ఈ నేపథ్యంలో సీనియర్ పాత్రికేయుడిగా, తెలంగాణ ఉద్యమంలో జేఏసి చైర్మన్‌గా పని చేసిన అనుభవంతో పాటు పౌర హక్కుల సంఘంలో పని చేసిన అనుభవం ఉండటంతో మంచిర్యాలకు చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్‌కు ఈ మీడియా అకాడమీ చైర్మెన్ పోస్టు దాదాపుగా ఖాయమైనట్టు చర్చ నడుస్తోంది.

ఇదే అంశాన్ని పలువురు మంత్రుల దృష్టికి వ్యక్తిగతంగా కొద్దిమంది జర్నలిస్టులు తీసుకెళ్లినట్టు సమాచారం. యూనియన్లతో సంబంధాలున్న వ్యక్తి చైర్మన్‌గా ఉంటే న్యూట్రల్‌గా ఆలోచించే అవకాశాలు ఉండకపోవచ్చని, సొంత యూనియన్ అభిప్రాయాలే నిర్వహణలోనూ ప్రతిబింబిస్తాయన్నది పాత్రికేయుల మదిలో ఉన్నది. ఈ నేపథ్యంలో మునీర్ పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అన్ని సంఘాల పట్ల సమాన దృక్పథంతో వ్యవహరించేలా, అందరినీ కలుపుకుపోయేలా ఉండే వ్యక్తిని నియమించడం సహేతుకంగా ఉంటుందన్న అభిప్రాయమూ ఉన్నది.

కోదండ రామ్, హరగోపాల్, బాలగోపాల్‌లతో అత్యంత సన్నిహితుడిగా ఉండటంతో పాటు ఉద్యమ కారుడిగా పని చేసి అన్యాయానికి గురైన వ్యక్తిగా మునీర్ పై జర్నలిస్టులలో సానుభూతి ఉంది. మీడియా అకాడమీ చైర్మన్‌ను ప్రభుత్వం ఎప్పుడు నియమిస్తుందనే అంశం కొలిక్కి వచ్చినట్లుగా తెలుస్తోంది. అకాడమీ దాని నిర్వహణ విషయంలో ప్రభుత్వం ఆలోచించి యూనియన్లలో యాక్టివ్‌గా లేని, నాయకత్వ బాధ్యతల్లో లేని వ్యక్తి మునీర్‌ను నియమించడం ద్వారా జర్నలిస్టులంతా స్వేచ్ఛగా వారి సమస్యలను, అభిప్రాయాలను షేర్ చేసుకునే వీలు ఉంటుందన్నది దీని ప్రధాన ఉద్దేశంగా తెలుస్తున్నది.

గత పాలనలో అల్లం నారాయణే అకాడమీకి పదేండ్లు చైర్మన్‌గా కొనసాగారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచీ ఆయనే ఎక్స్ టెన్షన్ పేరుతో కంటిన్యూ అయ్యారు. ఒక యూనియన్‌కు ఆయన ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఇతర యూనియన్లు అకాడమీని సంప్రదించడానికి ఆసక్తి చూపలేదు. కొత్త ప్రభుత్వంలోనూ ఇదే ట్రెండ్ కొనసాగరాదన్న భావనతో మంత్రుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లినట్టు సమాచారం. యావత్తు జర్నలిస్టు కమ్యూనిటీ సంతృప్తి చెందేలా ప్రభుత్వం చైర్మన్ నియామకం విషయంలో ఆలోచించి మునీర్‌ను నియమించాలని మంత్రులను కోరినట్టు సమాచారం.

భావాగ్ని వేమన

జన సామాన్యం
బ్రతుకులోంచి
పద్యమై ప్రభవించిన
ప్రజాకవి
సామాజిక చైతన్య
వారధి
పేరుకుపోయిన మూఢ
విశ్వాసాలపై
ఆయనే ఒక
తిరుగులేని తిరుగుబాటు బావుటా
హేతువాదిజి
అభ్యుదయశీలి

చైతన్య శంఖారావమై
జడతలోని లోకాన్ని
మేల్కొల్పిన
విప్లవ వైతాళికుడు
వేమన్న కురిపించిన
భావాగ్ని
మనిషి వికాసానికి దిక్సూచి
(నేడు ప్రజాకవి వేమన జయంతి...)

- డా. తిరునగరి శ్రీనివాస్
8466053933

తెలంగాణలో జిల్లాల పునర్నిర్మాణం- ఒక పరిశీలన!

2 జూన్ 2014న తెలంగాణ ఏర్పడిన సమయంలో హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతం 1948లో భారతదేశంలోని డొమినియన్‌లో చేర్చబడినప్పుడు 8 జిల్లాలను కలిగి ఉంది బీ అవి హైదరాబాద్ , మహబూబ్ నగర్ , మెదక్ , నల్గొండ , నిజామాబాద్ , ఆదిలాబాద్ , కరీంనగర్ మరియు వరంగల్ జిల్లాలు. 1 అక్టోబర్ 1953న వరంగల్ జిల్లాను విభజించడం ద్వారా ఖమ్మం జిల్లా సృష్టించబడింది. 1 నవంబర్ 1956న హైదరాబాద్ రాష్ట్రం మరియు ఆంధ్ర రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేయడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. భద్రాచలం డివిజన్ మరియు అశ్వారావుపేట తాలూకా భాగాలు ఖమ్మం జిల్లాలో విలీనం చేయబడ్డాయి. మెరుగైన పరిపాలన కోసం గోదావరి జిల్లాల నుంచి హైదరాబాద్ జిల్లా 15 ఆగస్ట్ 1978న హైదరాబాద్ అర్బన్ జిల్లా మరియు హైదరాబాద్ రూరల్ జిల్లాగా విభజించబడింది. హైదరాబాద్ అర్బన్ జిల్లాను చార్మినార్ , గోల్కొండ , ముషీరాబాద్ మరియు సికింద్రాబాద్ తాలూకాలు అనే 4 తాలూకాలు, వీటిలో %వీజ%% ప్రాంతం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం మాత్రమే ఉన్నాయి. హైదరాబాద్ రూరల్ జిల్లా తరువాత రంగారెడ్డి జిల్లాగా మార్చబడింది . ఆంధ్ర ప్రదేశ్ నుండి 10 జిల్లాలతో తెలంగాణ ఏర్పడింది . భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను తిరిగి తూర్పుగోదావరి జిల్లాకు ఇచ్చారు . 11 అక్టోబర్ 2016న 21 కొత్త జిల్లాలు సృష్టించబడ్డాయి, ఇది తెలంగాణలో 31 జిల్లాలకు దారితీసింది . హైదరాబాద్ జిల్లా మినహా అన్ని జిల్లాలు కనిష్టంగా 2 నుండి గరిష్టంగా 5గా విభజించబడ్డాయి . ములుగు మరియు నారాయణపేట అనే రెండు కొత్త జిల్లాలు 17 ఫిబ్రవరి 2019న సృష్టించబడ్డాయి, మొత్తం జిల్లాల సంఖ్య 33కి చేరుకుంది .

2.రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ 2014 జూన్ 2న ఆవిర్భవించింది. రాష్ట్ర విస్తీర్ణం 1,12,077 చ.కి.మీ. మరియు జనాభా 3,50,03,674 (2011 జనాభా లెక్కలు). తెలంగాణ ప్రాంతం 17 సెప్టెంబర్ 1948 నుండి నవంబర్ 1, 1956 వరకు, ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేసి ఆంధ్ర ప్రదేశ్ గా ఏర్పడే వరకు హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా ఉంది.

ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాల పాటు సాగిన ఉద్యమం తర్వాత ఏపీ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదించడం ద్వారా తెలంగాణ ఆవిర్భవించింది. తెలంగాణ చుట్టూ ఉత్తరాన మహారాష్ట్ర మరియు ఛత్తీస్‌గఢ్, పశ్చిమాన కర్ణాటక మరియు దక్షిణ మరియు తూర్పు దిశలలో ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం మరియు కరీంనగర్ ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రాన్ని భౌగోళికంగా పునర్నిర్మాణం చేపట్టాల్సిన పరిస్థితులు మన ముందు ఉన్నాయి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది జిల్లాలతో ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా విభజించడమే కాకుండా పైన పేర్కొన్నట్లుగా మండలాలు గ్రామపంచాయతీలు రెవిన్యూ డివిజన్లు ఎమ్మెల్యేలు ఎంపీలు మొత్తం వివరాలతో కూడిన డాటాను పైన పేర్కొనడం జరిగింది .అయితే జిల్లాల విస్తరణ తో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని భావించినప్పటికీ దీనివల్ల పెద్దగా లాభ పడ్డది కేవలం గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం ధోరణితో ఏర్పాటుచేసిన జిల్లాల విస్తరణ కేవలం గత ప్రభుత్వ పాలకవర్గానికి మాత్రమే దోహద పడిందని మేధావులు, ప్రజలు అంటున్నారు.

జిల్లాలను పునర్నిర్మాణం 17 అసెంబ్లీ స్థానాలుగా జిల్లాలుగా చేస్తే ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఒక జిల్లా సరిపోతుందని అదే మాదిరిగా ఆంధ్రప్రదేశ్లో చేపట్టడం జరిగింది. దీనివల్ల పాలన ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు సేకరించాల్సిన వివరాలను అయ్యా జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరఫరాల, కరెంటు, మొదలైన శాఖలో ఉన్న అన్నింటిని సమన్వయ పరచడం చాలా చులక తరంగా ఉంటుంది. ప్రస్తుతం ఒక పార్లమెంటు నియోజకవర్గం లో ఐదు ఆరు జిల్లాలు ఉండడంవల్ల ఏ జిల్లా ఏ అధికారి నుండి వివరాలు సేకరించాలి అనే దానిపై ఇబ్బందికరంగా ఉంటుంది. కాబట్టి ఏది ఏమైనా తెలంగాణలోని 33 జిల్లాలను 17 జిల్లాలుగా చేస్తే ఒక పద్ధతి ప్రకారం గా ఉంటుందని మేధావులు, విద్యార్థులు ప్రజలు అంటున్న మాటలు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించి ఇందుకు కావలసిన కార్యచరణ ప్రణాళికను తయారు చేయాల్సిన అవసరం ఉంద. ఇంతకుముందు డి సెంట్రలైజ్డ్ అనే పదం వాడి జిల్లాలను విస్తరించడం వల్ల జిల్లా పరిధి చాలా తక్కువగా ఉండడం అంతేకాకుండా అధికారికి పర్యవేక్షణ త్వరగా త్వరగా ముగిసే విధంగా ఉంటుంది. ఉదాహరణకు ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించడం వల్ల దీనితో ఆయా జిల్లాల పరిధి కొద్దికొద్దిగా ఉండడం, అంతేకాకుండా ప్రతి జిల్లాకు ఒక పరిపాలన అధికారి ఇందుకు కావలసిన యంత్రాంగం ఎంతో ఖర్చుతో కూడుకున్న విధానం అనవసరపు ఖర్చులు తగ్గించాలి అన్న ఆలోచనలు ప్రభుత్వం ఉంది. జిల్లాలను కుదించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసే దిశగా పయనిస్తుంది. కేంద్రం కూడా 33 జిల్లాలను ఒప్పుకోక పొగ ప్రస్తుతం మనం అనుకుంటున్నా 17 జిల్లాలకే కేంద్రం సుముకుత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దేం దుకు జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టడంలో నిమగ్నం అయిందని చెప్పాలి.

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

తెలంగాణ గణాంకాలు (2011 జనాభా లెక్కల ప్రకారం)

రాజధాని నగరం-హైదరాబాద్
ప్రాంతం-112,077 చ. కి.మీ.
జిల్లాలు-33
రెవెన్యూ డివిజన్లు-74
పట్టణాలు-141
మున్సిపల్ కార్పొరేషన్లు-13
మున్సిపాలిటీలు-129
జిల్లా ప్రజా పరిషత్‌లు-32
మండల ప్రజా పరిషత్‌లు- 540
గ్రామ పంచాయతీలు-12,769
రెవ

ఆగివున్న లారీని ఢీకొన్న కారు

ఇద్దరికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు

సూర్యాపేట, జనవరి 18 (జనంసాక్షి):
సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చివ్వెంల మండలం గుంజలూరు వద్ద జాతీయ రహదారి 65 పై గురువారం చోటు చేసుకుంది. విజయ వాడ నుంచి హైదరాబాద్ వెళు న్న కారు గుంజలూరు వద్ద ప్రమాదానికి గురైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను సూర్యాపేట జనరల్ దవాఖానకు తరలించారు. రోడ్డుపై ప్రమాదం చోటు చేసుకోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

దళితబంధు కోసం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

ములుగు,జనవరి18 (జనంసాక్షి):
గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు పథకాన్ని కొనసాగిస్తూ నిధులను విడుదల చేయాలని కొందరు కోరుతున్నారు. తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న వాటర్ ట్యాంక్‌ను ఎక్కి దళిత బంధు లబ్దిదారులు ఆందోళన చేపట్టారు. మంత్రి సీతక్క, కలెక్టర్ రావాలని డిమాండ్ చేశారు. దళితులు ఆర్థికంగా ఎదిగే ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని ఆలోచన చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితులను ఉద్దేశించి ప్రవేశపెట్టిన పథకానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగించి లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు. దీంతో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

ముందు చేనేతపై 5 శాతం జిఎస్టీ ఎత్తేయండి

బండి సంజయ్‌కు మంత్రి పొన్నం కౌంటర్

హైదరాబాద్,జనవరి18 (జనంసాక్షి): బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సిఎం రేవంత్‌కు రాసిన లేఖపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ట్వీట్ చేశారు. అలాగే సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ రాసారు. దీనిపై మంత్రి ట్వీట్ చేస్తూ...మీ మొసలి కన్నీరు ఆపి.. ముందు మీ బాధ్యత నెరవెర్చి చేనేత కార్మికుల భారాన్ని తగ్గించాలన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని కేంద్రంతో రద్దు చేయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చేనేత బోర్డును పునరుద్ధరించాలి.. చేనేత కార్మికుల భీమాను, రాయితీలను తిరిగి ప్రారంభించాలి.. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.. మల్లా ఆడలేక పాత గజ్జెలు అంటే ఎలా?.. ఎవరి సలహాలు.. అవసరం లేకుండా.. నరులకు నాగరికత నేర్పిన చేనేతను ఆదుకుని తీరుతాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనడం మంచి పద్ధతి కాదని, అక్షింతలు అంటే ఎమిటో మీ కుటుంబ సభ్యులను అడగాలని, వాటి ప్రాముఖ్యత గురించి తెలియకుండా మాట్లాడవద్దన్నారు. రామ మందిర ప్రాణ ప్రతిష్టని రాజకీయం చేయొద్దన్నారు. అక్షింతలను రేషన్ బియ్యం అనే వారికి వాటి ప్రాముఖ్యత, పవిత్రత తెలియదన్నారు. అక్షింతల గురించి కామెంట్లు చేస్తే వారి ఇంట్లో వాళ్ళు అక్షింతలు వేస్తారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

నర్సంపేటలో దొంగల దోపిడీ

వరంగల్,జనవరి 18 (జనంసాక్షి):
వరంగల్ జిల్లా లో దొంగలు బీభత్సం సృష్టించారు. బుధవారం రాత్రి నర్సంపేట పట్టణంలోని ఓంసాయి నగర్‌లో గల ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చొరబడి సుమారు రూ.7.80 లక్షల నగదును అపహరించుకుపోయారు. పొద్దున లేచి చూసేసరికి నగదు మాయమవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దొంగలను త్వరలో పట్టుకుంటామన్నారు. అలాగే ఎవరైనా ఊరిళితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

మైనర్ కారు నడిపినందుకు తల్లిదండ్రులపై కేసు

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి):
జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో డివైడర్ ను కారు ఢీకొట్టడంతో మైనర్ తో సహా తల్లిదండ్రులపై పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డు పక్కన డివైడర్ ను కీయా కారు ఢీకొట్టింది. ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన వ్యాపారి కుమారుడు కారు డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా కారు నడిపి యాక్సిడెంట్ చేసినట్లు తేలడంతో అతడి తల్లిదండ్రులు మీద కూడా జూబ్లీ హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రోడ్లు నిర్మానుష్యంగా మారడంతో అత్యధిక వేగంతో కారు నడిపి డివైడర్ ను ఢీకొట్టిన విషయం తెలిసిందే.

హైదరాబాద్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

మరింత కఠినంగా రూల్స్ అమలు

అడ్డదిడ్డంగా పార్క్ చేస్తే అంతే సంగతలు

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి):
నగర ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే క్రమంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్స్ అమలు చేస్తున్నారు. పెరుగుతున్న రద్దీ దృష్ట్యా కఠిన నిబంధనలు తీసుకొస్తున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాల్స్, థియేటర్స్, వ్యాపార భవనాల వద్ద రోడ్ పై పార్క్ చేస్తున్న వాహనాలకు నోటీసులు ఇస్తామని మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ, డీవీ శ్రీనివాస్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పాదచారులు ఫుట్ పాత్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను వినియోగించుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం వేసుకోవాలని సూచించారు. రాంగ్ రూట్ లో వాహనం నడిపి యాక్సిడెంట్ చేస్తే 304 పార్ట్2 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫుట్ పాత్ అక్రమి స్తున్న వ్యాపారుల మీద చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైబరాబాద్ పరిధిలో 55 పేలికన్ సిగ్నల్స్ ఉన్నాయని తెలిపారు. భారీ వాహనాలు డీసీఎం, వాటర్ ట్యాంకర్స్, ఆర్ఎంసీ, జేసీబీ,ట్రాక్టర్ వంటి వాహనాలకు ఉదయం 7:30గంటల నుంచి 11.30 వరకు, సాయంత్రం 4గంటల నుంచి 10గంటల 30 నిముషాల వరకు అనుమతి లేదని చెప్పారు డీసీపీ శ్రీనివాస్. కన్స్ట్రక్షన్ .. భవనాలు కూల్చివేసే వాహనాలకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10:30 వరకు అనుమతి లేదన్నారు. నిషేధిత సమయాల్లో భారీ వాహనాలు రోడ్లపై తిరిగితే మోటార్ వాహనాల యాక్ట్‌లో సెక్షన్‌ల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కేసులు పెట్టి జైలుకు పంపుతారేమో

అందుకు సిద్ధంగా ఉన్నానన్న గండ్ర

వరంగల్,జనవరి18 (జనంసాక్షి):
అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతారేమో..అందుకు సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తారేమో అని, జైలుకు వెళ్లేందుకు సిద్ధం అని అన్నారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన గండ్ర వెంకట రమణ.. పోలీసులు నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఏది చెబితే అది చేయడం సబబు కాదన్నారు. తనపై, తన కుటుంబ సభ్యులపై ఒక రౌడీ షీటర్‌తో ప్రైవేట్ ఫిర్యాదు ఇప్పించి కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. ఆలయం కడితే స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులపై హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నామన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఆర్ అండ్ బీ అతిథి గృహం, ఆలయం అన్నీ ఒకే సర్వే నెంబర్‌లో ఉన్నాయని వెంకట రమణారెడ్డి వివరించారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన తనపై కూడా అక్రమ కేసులు బనాయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గుడిని ఆనుకునే ఆలయ అవసరాల కోసం కాంప్లెక్స్ కట్టామన్నారు. అది ఆలయం ఆస్తి తప్ప తన సొంత ఆస్తి కాదని అన్నారు. 'కేసు నమోదు చేస్తారు.. జైలుకు పంపుతారేమో వెళ్తాను' అని వ్యాఖ్యానించారు. వెంకటరమణా రెడ్డి.

పార్టీలు మారే చరిత్ర నాకు లేదు

మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ వెల్లడి

వరంగల్,జనవరి18 (జనంసాక్షి): పార్టీలు మారే చరిత్ర నాది కాదని..పార్టీ మారుతున్నట్టు వచ్చే అసత్య ప్రచారాలను నమ్మొద్దని వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హన్మకొండ తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. 2012 లో ప్రజారాజ్యం పార్టీ విలీనం తర్వాత ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అప్పుడి నుంచి క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా పార్టీకోసం అనేక కార్యక్రమాలు చేశానని పేర్కొన్నారు. రాజకీయంగా నన్ను ఎదుర్కోలేని కొంతమంది నేను పార్టీ మారుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డార్గు÷లిచినా, ఓడినా నిరంతరం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కష్ట పడుదుదామని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాగేశ్వర రావు, సునీల్, రజిత,పాక్స్ చైర్మన్స్ వనంరెడ్డి, హరి కృష్ణ, హనన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు రజని కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, వినోద్, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ జాంకు తావివ్వం

వాహనాల మళ్లింపునకు ప్రత్యేక దారుల ఏర్పాటు

జిల్లా ఎస్పి డాక్టర్. శబరిష్.పి

ములుగు ప్రతినిధి, జనవరి18 (జనంసాక్షి):వరంగల్ – మేడారం వెళ్లే మార్గంలో ములుగు పట్టణ ప్రారంభం నందు రహదారి వెంబడి కొలువుదీరి ఉన్న ఘట్టమ్మ తల్లికి తొలి పూజలు జరిపాకే భక్తులంతా మేడారం సమ్మక్క సారలమ్మ దివ్య సన్నిధికి బయలుదేరి వెళ్తారు. కావున ఈ దేవాలయం గేట్ వే ఆఫ్ మేడారం గా ప్రసిద్ధి చెందింది.ఘట్టమ్మ తల్లిని దర్శించు కునేందుకు భక్తులు లక్షల సంఖ్యలో వస్తుం టారు కావున వాహనాల తాకిడి అదే విధంగా ఉన్నందున భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఆర్టీసి బస్సులను ప్రైవేట్ వాహనాలను ద్విచక్ర వాహనాలను క్రమపద్ధతిలో మళ్లించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు జిల్లా ఎస్పి డాక్టర్.శబరిష్ చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ గట్టమ్మ తల్లి ఆలయం వద్ద గల పరిసర ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షించి లక్షల సంఖ్యలో వచ్చు వాహనాలను వేరే దారిలో మళ్ళించే విధంగా రూట్ మ్యాప్ ను రూపకల్పన చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనాల రద్దీని తగ్గించేందుకు అనుభవజ్ఞులైన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిచే బందోబస్తు నిర్వహించడం జరుగు తుందని, అనుకోని విధంగా వాహనాలు చెడి పోయినట్లయితే, వాటిని వెంటనే క్రేన్ల ద్వారా క్లియర్ చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేశామని, రాత్రివేళల్లో డైవర్షన్ పా యిం ట్స్ లో రేడియం స్టికెర్స్ తో సూచిక బోర్డ్స్ ఏర్పాటుచేస్తామని,గట్టమ్మ తల్లి దేవాలయ చుట్టుప్రక్కల ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా దుకాణాలకు ఉంటే వాటిని తొలగించేలా చర్య లు తీసుకుంటామని, మేడారం జాతరకు వచ్చు భక్తులు నిశ్చింతగా రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎస్పి ములుగు రవీందర్,ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇద్దరే నిమినేషన్లు

ఏకగ్రీవం అయ్యే ఛాన్స్

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి):
తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసింది. రెండు స్థానాల కోసం ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు నుంచి మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ఇక, ఎవరూ నామినేషన్లు వేయకపోవడంతో బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. నామినేషన్ దాఖలుకు గురువారం ఆఖరి రోజు కావడంతో కాంగ్రెస్ అభ్యర్థులు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇదిలా ఉండగా.. ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయలేదు. దీంతో, వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. మరోవైపు.. శుక్రవారం నామినేషన్ల పరిశీలన కొనసాగనుంది. ఈనెల 22వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంది. అదే రోజున మధ్యాహ్నం మూడు గంటలకు అభ్యర్థుల ఎన్నికపై ప్రకటన వెలువడనుంది.

మైనార్టీ గురుకులంలో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్ జనవరి 18 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకులం ప్రిన్సిపాల్ గురువారం తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు గురువారం నుంచి ఫిబ్రవరి 6వ తేదీవరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని, టెమ్రీస్ అధికారిక వెబ్సైట్ ద్వారా కూడా ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు 7995057880ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హంతకులే సంతాప సభ పెట్టినట్టుగా ఉంది

కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి):
హంతకులే సంతాప సభ పెట్టినట్టుగా ఉందంటూ కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లను పనుల పేరుతో సస్పెన్షన్‌ల పేరుతో వేధించింది నిజం కాదా? అని నిలదీశారు. ఇప్పుడు మళ్లీ ఆత్మీయ సమ్మేళనలా పేరుతొ రాజకీయాలకు తెరలేపితే మిమ్మల్ని ఎవరూ నమ్మరు కేటీఆర్ అంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటరిచ్చారు. 10 సంవత్సరాల మీ పాలనలో సర్పంచ్‌లు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నది నిజం కాదా? అని కేటీఆర్‌ను మంత్రి ప్రశ్నించారు.మీ హయాంలో సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.1100 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో 20 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మంగళవారం సిరిసిల్లలోని బీఆర్ఎస్ ఆఫీస్‌లో నిర్వహించిన జిల్లా సర్పంచుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కరోనా కారణంగా సర్పంచులకు బిల్లులు చెల్లించలేక పోయాం. వాటిని ఈ సర్కారు ఇస్తుందని ఆశిస్తున్నాం. లేదంటే మీ తరఫున గొంతు విప్పడానికి నేను సిద్ధంగా ఉంటా అని అన్నారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. కాగా సర్పంచుల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. తమ హయాంలో 1,858 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, కొత్తగా 9,355 గ్రామ పంచాయతీ సెక్రటరీలను నియమించారని తెలిపారు. అలాగే స్థానిక సంస్థల అభివృద్ధి కోసం నూతనంగా అడిషనల్ కలెక్టర్ పోస్ట్‌ను కూడా సృష్టించామని చెప్పుకొచ్చారు. దీనికి మంత్రి పొన్నం ఘాటుగా స్పందించారు. అధికారంలో ఉండగా నిర్లక్ష్యంగా, అహంకారపూరితంగా వ్యవహరించి ఇప్పుడు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

వింగ్స్ ఇండియా హైదరాబాద్‌కు గర్వకారణం

అమెరికాకు నేరుగా విమానాలు నడపాలి

జ్యోతిరాదిత్యకు మంత్రి కోమటిరెడ్డి వినతి

హైదరాబాద్,జనవరి18 (జనంసాక్షి):
వింగ్స్ ఇండియా కార్యక్రమానికి హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 'వింగ్స్ ఇండియా' కార్యక్రమం ప్రారంభమవనున్న నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. హైదరాబాద్ నుంచి యూఎస్ఏకు నేరుగా వారంలో కనీసం మూడుసార్లు విమానం వేయాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామన్నారు. ఎయిర్ అంబులెన్స్‌లు ఎక్కువగా హైదరాబాద్‌కు వస్తున్నాయని, డ్రోన్ పైలెట్లకు ఎక్కువగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, అత్యవసరాలకు, శాంతిభద్రతల కోసం డ్రోన్లు వినియోగిస్తున్నా మని, రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానం ఉందని, ఏరో స్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనుకూలంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నుంచి హైద్రాబాద్ మహానగరంలో 'ఇంటర్నేషనల్ వింగ్స్ ఇండియా ఎయిర్ షో' మొదలు అయ్యింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్‌కు దేశ విదేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 తో పాటు అనేక విమానాలను ఇక్కడ ప్రదర్శించనున్నారు. ఈనెల 21వ తేదీ వరకు జరిగే ఈవెంట్‌లో దేశ విదేశాలకు చెందిన ఏరోస్పేస్ కనువిందు చేస్తాయి. ఈ ప్రదర్శనలో 106 దేశాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరవుతారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వింగ్స్ ఇండియా కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

కోలుకుంటున్న తమ్మినేని

ఆస్పత్రిలో పరామర్శించిన భట్టి

హైదరాబాద్,జనవరి18 (జనంసాక్షి):
హైదరాబాద్ ఏఐజి దవాఖానలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం పరామర్శించారు. గుండెపోటుతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తమ్మినేని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వీరభద్రం సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ అజ్మతుల్లా, తదితరులు ఉన్నారు. కాగా, తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం నిలకడగా ఉన్నదని, ప్రాథమికంగా అందిస్తున్న చికిత్సకు ఆయన స్పందిస్తున్నారని ఏఐజీ వైద్యులు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నెల 16న అనారోగ్యంతో ఆయన ఏఐజీలో చేరిన విషయం తెలిసిందే. ప్రత్యేక వైద్యబృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నామని, మరో 24 నుంచి 48 గంటలు అత్యంత కీలకమని, అప్పటివరకు వైద్య బృందం నిరంతరం పర్యవేక్షించడంతో పాటు వెంటిలేషన్‌తో కూడిన చికిత్స అందించడం జరుగుతుందని వెల్లడించారు.

షర్మిల రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్తేజం

● ఏకమవుతున్న కాంగ్రెస్ వాదులు ● పార్టీ బలోపేతానికి కలసి రానున్న పరిస్థితులు

విజయవాడ, జనవరి 18 (జనంసాక్షి):
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా ఎపి కాంగ్రెస్‌లో మళ్లీ కదలిక వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలువురు సీనియర్లు రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు. చురకుగా వ్యవహరించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో ప్రధానంగా ఆనాడు వైఎస్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న కెవిపి రామచవంద్రారవు మరోమారు చురుకుగా వ్యవహరించే అవకాశం ఉంది. దీనినితోడు వైసిపిలో అసంతృప్త నేతలంతా షర్మిల వైపు చేరవచ్చు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇప్పటికే షర్మిలతో కలసి నడుస్తానని ప్రకటించారు. ఉండ వల్లి అరుణ్ కుమార్, హర్షకుమార్, టి. సుబ్బ రామిరెడ్డి వంటి ఉద్దండులు మరోమారు తెరపైకి వచ్చే అవకాశాలు న్నాయి. షర్మిలకు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ చీఫ్‌గా బాధ్యతలు ఇచ్చింది. కుమారుడి పెళ్లి పనుల్లో కాస్త బిజీగా ఉన్న షర్మిల రెండు, మూడు రోజుల్లో బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందన్న నమ్మకాన్ని కలిగించడం కోసం షర్మిల ముందుగా అందరిని కలుసుకుని ముందుకు సాగే అవకాశం ఉంది. అందుకోసం ప్రజల్లో నమ్మకం కలిగించేలా పర్యటనలు చేసే అవకాశం కూడా ఉంది. గతంలో పాదయాత్రతో ప్రజల్లో కదలిక తెచ్చిన చరిత్ర ఆమెది. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. అంటే ఒక శాతం కన్నా తక్కువ. ఇప్పుడు షర్మిలపై కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. ప్రభుత్వ వ్యతిరేకత, కాంగ్రెస్‌పై ప్రజల్లో అభిమానం వెనక్కి తెచ్చుకోవడం వైఎస్ కుమార్తెగా మళ్లీ పార్టీ బాధ్యతలు తీసుకోవడం వంటివన్నీ కలసి ఆరనున్నాయి. వైఎస్ అనుచరులు కూడా ఆమె వెంట నడిచే అవకాశాలు ఉన్నాయి. జగన్‌తో ఇమడలేని వారు ముందుగా షర్మిలను అనుసరిస్తారు. ఇలా అనేక అంశాల ద్వారా కాంగ్రెస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం కోసం ప్రయత్నించవచ్చు ఈ విషయం అంతా షర్మిల చేతుల్లోనే ఉంది. ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు జీరో పొజిషన్‌లో ఉంది. ఆ పార్టీ పోగొట్టుకోవడానికి ఏమీ లేదు. ఎంత వచ్చినా వచ్చినట్లే. కాంగ్రెస్ పార్టీని ఉపయోగించుకుని షర్మిల బలం పుంజుకుంటే ఆమె రాజకీయ జీవితం మలుపు తిరుగుతుంది. ఇప్పటికే తెలంగాణలో షర్మిల రాజకీయ పార్టీ పెట్టి ,సుదీర్ఘమైన పాదయాత్ర చేసి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పార్టీని నడిపినా నాన్ లోకల్ అన్న భావన ప్రజల్లో నాటుకు పోయింది. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి పోటీ నుంచి విరమించుకోవడం ద్వారా వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారనే చెప్పాలి. అక్కడ పోటీ చేసి ఉన్నట్లయితే ఇప్పుడు ఏపీలో రాజకీయంగా ఎదిగే అవకాశం వచ్చివుండేద ఇకాదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్ల ఆమెకు సువర్ణావకాశం వచ్చినట్లే. రాజకీయం గా బలోపేతం అవ్వాలనుకుంటే.. షర్మిలకు కాంగ్రెస్ గొప్ప చాన్స్ ఇచ్చినట్లేనని భావించాలి. ఏ రాజకీయ పార్టీకి అయినా ఓటు బ్యాంక్ అనేది ఉండాలి. అలా ఉంటేనే ఆ పార్టీ ఎన్నికల రేసులోకి వస్తుంది.కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంక్ జగన్‌కు బదలా యింపు జరిగింది. ఓ రకంగా ఇప్పుడ షర్మిల కాంగ్రెస్ పగ్గాలు చేపట్టడం వల్ల ఆ ఓటుబ్యాంక్ ఎంతోకొంత కాంగ్రెస్‌కు చేరుతుంది. గట్టిగా ప్రయత్నిస్తే జగన్‌పై ఉన్న అసంతృప్తి కారణంగా మరింత జమకాగలదు. సంప్రదాయ కాంగ్రెస్ వాదులు అందరూ ఇష్టం ఉన్నా లేకపోయినా ఇంతకాలం వైఎస్

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం..!

సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఎవరికి వచ్చిన అధిష్టానం నిర్ణయాన్ని గౌరవిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం గా పని చేస్తామని సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. గురువారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజక వర్గాల పరిధిలోని పార్లమెంట్ నియో జకవర్గం స్థాయి ప్రతినిధుల సమీక్షా సమావేశంలో మహబూబ్ నగర్‌లో నిర్వహిం చడం జరిగింది.ఈ సమావేశంలో వంశీ చంద్ రెడ్డి తోపాటు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్య క్షులు శివషేనా రెడ్డి, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా వంశీ మాట్లాడుతూ రాష్ట్రం లోని 17 పార్లమెంట్ నియోజకవర్గంలకు సంబందించిన భవిష్యత్తు

కార్యాచరణ పై సమావేశంలో చర్చించా మని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను బలోపేతం చేయడా నికి తీసుకోవలసిన నిర్ణయాలను చర్చించామ న్నారు. ఇప్పటివరకు ప్రతి కాంగ్రెస్ సైనికుడు గత ప్రభుత్వ అవినీతి పాలనకు వ్యతిరేకంగా పోరాడడం చేయడం జరిగిందని, ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకా లను ప్రజలకు అందేలా చేయడం కాంగ్రెస్ సైనికుల తక్షణ కర్తవ్యం అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా, ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి గడపకు కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారం టీ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలా యువజన కాంగ్రెస్ ప్రతినిధులు కృషి చేస్తారని పేర్కొన్నారు . కాంగ్రెస్ భావజాలం నర నరాన నింపుకున్న కాంగ్రెస్ సైనికులు రాబోయే పార్లమె ంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పిలుపునిచ్చారు .రాహుల్ గాంధీ చేపట్టిన జోడో న్యాయ్ యాత్ర సిద్ధాంతాలు, ఉద్దేశ్యాలు ప్రజలకు వివరించాలని ప్రతినిధులకు సూచించారు. రానున్న పది పదిహేను రోజుల్లో మళ్ళీ సమావేశం నిర్వహిస్తామని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలు అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులపై పార్టీలు సహకరించాలి

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురు వారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎస్ఎస్ఆర్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20, 21 తేదీలలో ఓటర్ జాబితాపై స్పెషల్ కంపైన్ నిర్వహిస్తున్నట్లు తెలి పారు. బిఎల్వోలు అన్ని డీటెయిల్స్ ఇస్తారని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు బూతు లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేయాల న్నారు. రాజకీయ పార్టీ వాళ్లకు పోలింగ్ స్టేషన్లో వారీగా ఓటర్ల జాబితా, బియల్ఓ డీటెయిల్స్, డ్రాఫ్ట్ రోల్, టోటల్ పిఎస్. ఈ. డిఎస్ఈ.అందజేశారు. ఫా రం 9, 10, డిలేషన్స్ లిస్ట్ చని పోయిన వారి జాబితా అందజే శారు. ఫిబ్రవరి 8న తుది ఓటర్ల జాబితా వెలువ డుతుందని తెలిపారు. ప్రతి బుధవారం పొలి టికల్ పార్టీలతో సమావేశం ఉంటుందన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఫోటో డబల్ ఎంట్రీ ఉంటే తొలగిస్తామని తెలిపారు. నారాయణ పేటలో 200, మక్తల్‌లో 400 తొలగింపుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. నారాయణపేట లో 1268 మక్తల్‌లో 1482 ఓట్లను నోటీసులు ఇచ్చి డిలీట్ చేసినట్లు తెలిపారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్. డి. ఓ.రామచందర్, టిడిపిబి జెపిఐయన్, సిబిఆర్ఎస్ ఎంఐఎం, సిపిఎం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను సన్మానించిన సంజీవ్ ముదిరాజ్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎన్నికైన ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లను గురువారం హైదరాబాదులో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు చంద్రకుమార్ గౌడ్ పాల్గొన్నారు.

తనవారి కోసం తపించే ఎమ్మెల్యే మేఘా రెడ్డి

అపోలో ఆసుపత్రిలో కిడ్నీ బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో జనవరి 18 (జనం సాక్షి)

తన వద్ద పనిచేసే గోపాల్ భార్య యాదమ్మ కిడ్నీ సమస్యతో ఇబ్బంది ఎదుర్కొంటుందని సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తక్షణమే స్పందించి హైదరాబాద్ ఫిలింనగర్ లోని అపోలో ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందజేయాలని అందుకు అయ్యే ఖర్చు గురించి ఆలోచించకుండా మెరుగైన వైద్యం చేయించాలని సూచించారు. ఈ క్రమంలో గత మూడు రోజులుగా అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా యాదమ్మను ఆయన గురువారం హాస్పిటల్‌లో పరామర్శించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక శ్రద్ధతో మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న తన కుటుంబానికి నేనున్నానంటూ భరోసా కల్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసి కాపీని అందజేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ జనవరి 18 (జనం సాక్షి)

కృష్ణా మండలం కున్సి గ్రామానికి చెందిన కావాలి కమలకు గుండె సంబంధిత ఆపరేషన్ కోసం 150000 ఎల్వోసీ కాపీని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. గురువారం మక్తల్ పట్టణంలోని ఆయన నివాసంలో ఎల్ఓసి కాపీని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడ్డ సమయంలో వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

దేవరకద్ర నియోజకవర్గం లోని కొత్తకోట మున్సిపాలిటీలో గురువారం మున్సిపల్ కమిషనర్, విద్యాశాఖ, తదితర ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నిర్మాణంలో బాలుర పాఠశాలను పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి పాఠశాల భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలకు అనుకుని ప్రమాదకరంగా ఉన్న 11కె.వి విద్యుత్ లైన్, ట్రాన్స్ఫార్మర్ వద్ద భద్రత చర్యలు చేపట్టాలని విద్యుత్ ఏఈని ఆదేశించారు. తదనంతరం బాలికల హైస్కూల్ వద్ద పెండింగ్‌లో ఉన్న బాత్రూం పనులను వెనువెంటనే పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం గుంటలను ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. పాఠశాల భవనానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి తీసుకురావాలని అధికారులను సూచించారు. ప్రతిపాదనలు అందిన వెంటేనే ముఖ్యమంత్రి తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్ బ్యూరో జనవరి 18 జనం సాక్షి:

స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయిలో గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో, గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామ సభల ద్వారా గ్రామ అబివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గ్రామ ప్రణాళికలు 3 విధానాల్లో గ్రామ ,మండల ,జిల్లా స్థాయి లో తయారు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి

ప్రణాళికలు జనవరి 27 లోపు తయారు చేసి జనవరి 31 వరకు గ్రామ్ స్వారాజ్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీలో పేదరికం, ఆరోగ్యం, పరిశుభ్రత, సుపరిపాలన, బాల బాలికల సంరక్షణ,మహిళ సాధికారత ల పై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రజలకు మిషన్ భగీరథ నీటి సమస్య రాకుండా చూడాలని, ఉపాధి హామీ పథకంలో పనులు మొదలు చేయాలని, కూలీలకు పని కల్పించాలని, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న కూలీల డబ్బులు త్వరగా చెల్లించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, సీఈఓ శైలేష్, శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబు,జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్ ,ఎంపిడిఓ లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వికసిత భారత్ ప్రధాని మోడి లక్ష్యం

బిజెపి రాష్ట్ర నేత శాంతికుమార్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

భారత్‌ను వికసింప జేసి విశ్వగుతు స్థానంలో నిలు పడమే ప్రధాని నరేంద్ర మోడి ప్రధాన లక్ష్యమని బిజెపి రాష్ట్ర బిజెపి నేతలు శాంతి కుమార్, కే.రథగ్ పాండు రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట మండలం శ్యాసన్ పల్లి,సింగారం గ్రామాల్లో నిర్వహించిన వికసిత భారత్ కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోడి ప్రసంగాన్ని వీక్షించారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో 10ఏళ్ల పాలనలో బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసిందన్నారు. మహిళలు, బాలికల సంకషేమం, రహదారులు, దేశ రక్షణ తదితర అంశాలపై అనేక నిర్ణయాలు తీసుకుని అభివృద్ధి సాధించిందన్నారు.కుల వృత్తులు అభివృద్ధికి విశ్వకర్మ యోజన, విధి వ్యాపారులకు ముద్ర యోజన ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా ఆర్థిక సహాయం అందించిందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వికసిత భారత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా

ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్, అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, నాయకులు మిర్చి వెంకటయ్య, అపిరెడ్డి పల్లి రాము, శ్రీనివాస్ రెడ్డి, కే.బాల్ రెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గణప, భింశెన్ జోషి, అయప్ప ,లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం..!

రక్తదాన శిబిరం శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి జనవరి 18 (జనం సాక్షి)

రక్తదానం మహాదానం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో లైన్స్ క్లబ్ కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ శిబిరంలో 117 మంది రక్తదానం చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన సందర్భంగా లైన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉండి ప్రాణాపాయం స్థితిలో ఉన్న వారికి రక్తం ఎంతో అవసరం అని రక్త దానముతో ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక సేవలో లయన్స్ క్లబ్‌లో పాత్ర ఎంతో ముఖ్యమన్నారు.సామాజిక సేవలో కల్వకుర్తి లైన్స్ క్లబ్ ముందు వరుసలో ఉందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరు గొప్పవారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చురామకృష్ణ, లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బావన్ద వెంకటేష్, క్లబ్ కార్యదర్శి శ్రీధర్ కోశాధికారి గోవింద శ్రీనివాస్ఆ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మిరియాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్, రాఘవేందర్, శ్రీనివాస్, కొండూరు కృష్ణ గోవింద కృష్ణయ్య, గుబ్బ కిషన్, తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఈ నెల 20, 21న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్ బ్యూరో జనవరి 18 జనం సాక్షి:

ఈ నెల 20 ,21 వ తేదీ శని ,అది వారాలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఎంపిడివోలు ,మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జనవరి 20,21 తేదీలో శని,అది వారాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం గురించి గ్రామాలలో చాటింపు వేసి ప్రచారం చేయాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ,గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. 1 జనవరి,2024 కు 18సం: నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి అని, సరైన గుర్తింపు కార్డ్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకున్నవారు చిరునామా మార్పు, ఫోటో మార్పులు – చేర్పులు చేసుకోవచ్చు అని, మరణించిన వారి వివరాలు రికార్డ్ చేయాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో ఫామ్ 6,7,8లు కూడా అందుబాటులో ఉన్నాయ న్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వారు దగ్గరలోని ఆర్డీఓ కార్యా లయలో కూడా నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఓటరుగా నమోదు కావడానికి ఇదే చివరి అవకాశం కావున, జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ను వినియోగించుకోవాలని తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ రమేష్, శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, ఎంపిడిఓ లు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

వనపర్తి బ్యూరో జనవరి18 (జనం సాక్షి)

కొత్తకోట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి శుక్రవారం కల్యాణ లక్ష్మి షాది ముబారక్ రైతు బీమా చెక్కులు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో రెండు ఇప్పటికే అమలు చేశామని, మరో పథకాన్ని అమలు చేయబోతున్నామని తెలిపారు.హామీలు ఇచ్చి కాలయాపన చేయడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కాదన్నారు. మండలంలో అన్ని శాఖల అధికారులు సమనీయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పల్లెపాగు ప్రశాంత్, పి కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎన్ జే బోయోజ్, మాజీ జెడ్పిటిసిలు జితేందర్ నాథ్ రెడ్డి, పి జే బాబు, ఎంపీటీసీలు రాధా, చిట్టెమ్మ, సర్పంచులు శేఖర్ రెడ్డి, శివరాజ్, విశ్వనాథం, శివరాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్, నరేందర్ రెడ్డి, గొల్ల బాబు, మోహన్ రెడ్డి, సాయిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

గద్వాల నడిగడ్డ జనవరి 18 జనం సాక్షి:

జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలనీ జిల్లా అధికారుల సమన్వయంతో పని చేసి జిల్లా ను అభివృధి పథంలో ఉండేలా చూడాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాలు నందు వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందుబాటులో ఉండి పనులు పురోగతి లో ఉండేలా చూడాలన్నారు. ఆయా శాఖల వారిగా జిల్లా అధికారులు వారు శాఖ తరపున చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు తమ శాఖల పరిధిలోని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అదికారులకు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోండి

తహసిల్దార్ హరికృష్ణ

మల్దకల్ జనవరి 18 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జనవరి 20, 21రెండు రోజులలో స్పెషల్ క్యాంపెయిన్ డేలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ హరికృష్ణ తెలిపారు. కావున ఈ రెండు రోజులు బిఎల్ ఓ లు తమ తమ పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటరు జాబితాతో హాజరవుతారు. ప్రజలు తమ తమ ఓటును అందులో చెక్ చేసుకుని 01.01.2024 నాటికి 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు ఓట్లు లేని యెడల ఫామ్ 6 ద్వారా ఓటును అప్లై చేసుకోవాలని ఆయన కోరారు. ఎవరైనా ఓటరు మరణం చెంది వోట్ లిస్టులో ఉన్న ఎడల వారి తరపున వారి కుటుంబ సభ్యులు ఫామ్ 7 అప్లికేషన్ చేయవలెను.ఓటరు లిస్టులో ఓటరు యొక్క వివరాలలో ఏవైనా మార్పులు చేసుకో దలచిన ఎడల ఫార్మ్ 8లో దరఖాస్తు సమర్పించాలి.ఈ కార్యక్రమాన్ని మల్దకల్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గ్రామ అభివృద్ధి ప్లాన్‌ను వెంటనే గ్రామ సభలో ప్రవేశ పెట్టాలి

జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

నిర్మల్ బ్యూరో, జనవరి18,జనంసాక్షి: గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్లాన్ రూపొందించి ఈనెల 27 లోగా గ్రామ సభలలో తీర్మాణాలు చేపట్టాలని, ఉపాధి హామీ పనులలో కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి నిర్దేశిత లక్ష్యాల ను సాధించాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు.ప్రతీ మండల్లో మోడల్ అంగన్వాడి ఏర్పాటు చేసే అన్ని పనులకు ప్రాధాన్యతనిచ్చేలా పనులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని, పనులకు హాజరు అయ్యే కూలీలకు వంద శాతం మొబైల్ యాప్ ద్వారా హాజరు చేపట్టాలని, చేసిన పనులకు భువన సాఫ్ట్ వేర్ లో అప్లోడ్ చేయాలని, పనులలో నాణ్యత పాటించాలని, ఎం.బి. రికార్డులు చేపట్టి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛభారత్ సంబంధించి అన్ని కార్యాలయాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛ భారత్ పారిశుద్యం పనులపై ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని, మురికి కాలువల చివరి భాగంలో ప్రజలకు అవసరమైన కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి పారిశుద్యం మెరుగుపరచాలని తెలిపారు. నర్సరీలలో అన్ని మొక్కలు వంద శాతం బ్రతికేలా, పెరిగేలా సంరక్షణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని, నర్సరీలలో ప్రజలకు అవసరమైన కరివేపాకు, కుంకుడు, గంగరేగి, సీతాఫలం, ఈత, బొడ్డుమల్లె, సీతమ్మ జెడ, కాగితం పూల చెట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం వాటరింగ్ డే చేపట్టి ప్లాంటేషన్ మొక్కలకు వాటరింగ్ చేపట్టాలని, సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేయాలని తెలిపారు. మండల కార్యాలయాలు, పరిసరాలు ఎలాంటి చెత్తచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండాలని, అలాగే ఉపాధి హామీ సంబంధించిన రికార్డులు, రిజిష్టర్ల నిర్వహణ శుభ్రంగా, క్రమపద్ధతిగా ఉండాలని, సరైన చోట వాటిని భద్రపరచాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా పరిషత్ ముఖ కార్యనిర్వహణ అధికారి సుధీర్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఎంపిడిఒ లు, ఎంపీ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

వికాస భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్

ములుగు ప్రతినిధి, జనవరి 18 (జనంసాక్షి): ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఐటీడీఏ ఏటూర్ నాగారం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నా వికాస భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవన నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వికాస భవనం లో దివ్యాంగ విద్యార్థుల కోసం ఒకే చోట వసతి మరియు విద్య అందించడం జరుగుతుందని అన్నారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని అదే ఆవరణలో 10 గుంటల స్థలాన్ని పోలీస్ భరోసా కేంద్రానికి కేటాయించాలని సంబంధిత ఎమ్మార్వోను ఆదేశించారు.

ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

నిర్మల్ బ్యూరో, జనవరి 18, జనంసాక్షి: గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరములో వైద్యాధికారులతో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో %ANC% వివరాలు, రిజిస్టర్‌లో నమోదు , ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు , నార్మల్ డెలివరీ ల పై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.అనీమియా సే నిర్మల్ ముక్త్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని ఆన్నారు.ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని, ఆరు హామీల్లో వైద్యానికి సంబంధించిన ఆరోగ్యశ్రీ పరిమితి , ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో పేదలు ఎక్కువగా ఉంటారని, పేదలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్యసేవలు అందించాలని , సిజరిన్ కేసులను తగ్గించి నార్మల్ డెలివరీల ను పెంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలవరిలు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆన్నారు.ఈ సారి సమావేశానికి ఆన్ని సమాచారలతో రావాలని, ఆన్ని ఆసుపత్రులలో బయో మెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని ఆన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ దన్ రాజ్, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కెసిఆర్‌ను ఓడించేందుకు కుట్ర

కాంగ్రెస్, బిజెపిలు పోటీపోటీగా కుట్రలు

అయినా ప్రజలు కెసిఆర్ వెంటే నడిచారు

గజ్వేల్ బిఆర్ఎస్ కృతజ్ఞతా సభలో హరీష్ రావు

గజ్వేల్, జనవరి 18 (జనంసాక్షి): మొన్నటి ఎన్నికల్లో గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడించేందుకు రెండు జాతీయ పార్టీలు కూడబలుక్కుని పని చేశాయని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కులాలు, మతాలు చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారన్నారు. అయినా కూడా ఎంతో అద్భుతంగా పని చేసి కేసీఆర్ గెలుపు కోసం కృషి చేశారన్నారు.ఈ విజయం బీఆర్ఎస్ కార్య కర్తలదేనని అన్నారు. బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాన న్నారు. ఈ విజయం కార్యకర్తలదేనని.. అందరి కష్టమన్నారు. శ్రేణులకు కృతజ్ఞతలు చెప్పేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కృతజ్ఞత సభ గురువారం జరిగింది. కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. బీఆర్ఎస్ అధినేత పై 154 నామినేషన్లు వేశారని.. అనేక కుట్రలు.. విత్ డ్రా తర్వాత 47 నామినేషన్లు మిగిలాయన్నారు. నాలుగు మిషన్ల ఏర్పాటుతో కొందరు గందరగోళానికి గురయ్యారన్నా రు. కారు గుర్తుకు పడాల్సిన ఓట్లు వేరే గుర్తులకు పడ్డాయన్నారు. ఇన్ని కుట్రలు జరిగినా కేసీఆర్ 45వేల మెజారిటీతో గెలిపించి.. మూడోసారి గెలుపు అందించారన్నారు. గజ్వేల్ ప్రజలందరికీ కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. గజ్వేల్ అభివృద్ధి ఎంతో జరిగిందని.. మొన్న జరిగిన అసెంబ్లీలో గజ్వేల్‌పై అక్కసు కాంగ్రెస్ వెళ్లగక్కిందని విమర్శించారు. కేసీఆర్ ఇక్కడికి వచ్చాక తాగు, సాగునీటి సమస్య లేదన్నారు. కేసులు తగ్గాయని.. కుట్రలు తగ్గాయ న్నారు. గత చరిత్రను బీఆర్ఎస్ తిరగరాసిందన్నారు. ఒక్క నాడు కాంగ్రెస్ నాయకులపై కేసుకు పెట్టలేదన్నారు. గజ్వేల్ ఎలా బాగు చేయాలి అని నిరంతరం కేసీఆర్ ఆలోచిం చార న్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి నెల రోజుకు కాలేదని.. బెదిరింపులకు పాల్పడుతూ కేసులు పెడుతున్నారన్నారు. కేసీఆర్ గజ్వేల్‌ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తే.. కాంగ్రెస్ వాళ్లు కేసులు, కుట్రలతో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ అన్నారని.. రూ.4వేలకు ఫించన్లు పెంచుతామన్నారని.. కరెంట్ బిల్లు కట్టొద్దు అన్నారన్నారు. రైతుబంధు పెంచుతాం అన్నారని.. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామన న్నారని.. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పుడు చేతులెత్తేశారన్నారు. ప్రగతి భవన్‌లో 250 గదులున్నాయని.. బంగారు బాత్ రూములు ఉన్నాయని ఆరోపణలు చేశారని.. అక్కడ ఉంటున్న ఉప ముఖ్యమంత్రి భట్టి వాస్తవాలు చెప్పాలన్నారు. బీజేపీతో కోట్లాడతం అని దోస్తీ చేస్తున్నది ఎవరని ప్రశ్నించారు. బండి సంజయ్, అరవింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌ను ఓడగొట్టింది బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. ఈ దేశం అదానీ, అంబానీల చేతుల్లో ఉందని.. అదానీ అవినీతి వెనుక ప్రధాని ఉన్నారని.. ఈ ఇద్దరి చేతుల్లో 500 కంపెనీలు ఉన్నాయని రాహుల్ గాంధీ అంటున్నారని.. రేవంత్ రెడ్డి, అదానీ కలిసి హగ్‌లు, షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటున్నారన్నారు. ఇందులో రాహుల్ కరెక్టా, రేవంత్ కరెక్టా.. ? అంటూ ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వబోమంటే బీజేపీ కాంగ్రెస్ వాళ్లు ఎందుకు కొట్లాడం లేదని నిలదీశారు. మెడలు వంచుతామని చెప్పిన కాంగ్రెస్ వాళ్లు, బీజేపీ కేంద్రమంత్రుల మెడలో నేడు పూలదండలు వేస్తు న్నారని విమర్శించారు. ఎవరు ఎవరితో కుమ్మక్కయ్యారో తెలంగాణ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతున్నదన్నారు. కేటీఆర్ దావోస్ వెళ్లి పెట్టుబడులు తీసుకువస్తే దండగా అన్నారని.. ఉత్తమ్ కుమార్‌రెడ్డి అక్కడికి వెళ్లడం వేస్ట్ అన్నారని.. మరి ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి సైతం దావోస్ వెళ్లారని.. దానిపై ఏం సమాధానం చెబుతారని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు.

మంత్రి దనసరి అనసూయ సీతక్కకు ఘన సన్మానం..

ములుగు ప్రతినిధి, జనవరి 18 (జనంసాక్షి): ములుగు జిల్లా ములుగు గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో గురువారం ములుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క కు పాలక వర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.శ్రీజ హాజరు అయ్యారు. సన్మాన కార్యక్రమానికి హాజరైన మంత్రి దనసరి అనసూయ సీతక్కజిల్లా కలెక్టర్ కు వేద పండితులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు.అనంతరం గ్రామ పంచాయతీ పాలక వర్గం స్థానిక సర్పంచ్ నిర్మల హరినాథం ఆధ్వర్యం లో మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో ప్రతి కుటుంబంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నానని అందరూ సహకరించాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రం లో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ ను అద్భుత రితి లో తీర్చి దిద్దుతాం అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన నేతగా మంత్రి సీతక్క ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా ఉన్నారని అన్నారు. కిష్ట పరిస్థితుల్లో సైతం నేను ఉన్నానని ఎంతో మంది కి అండగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే మంత్రి గా ఉండటం చాలా సంతోషం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ,సీతఓ ప్రసూన రాణీ,జిల్లా పంచాయతి అధికారి వెంకయ్య, డీఎల్ పి ఓ స్వరూప రాణి,స్థానిక సర్పంచ్ బండారి నిర్మల,ఉప సర్పంచ్ వంగ సుమలత, పంచాయతి పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- గంగాపూర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి
- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

ఖానాపూర్ జనవరి 18 (జనంసాక్షి)
నియోజకవర్గంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. గురువారం కడెం మండలంలోని గంగాపూర్ గ్రామంలో పర్యటించి, బ్రిడ్జిని పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామానికి మొదటి సారిగా వస్తున్న బొజ్జు పటేల్ ను గ్రామస్తులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గంగాపూర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని, నిరుపేద కుటుంబాల సమస్యల పరిష్కారానికి తనవంతుగా బాసటగా నిలుస్తానని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో ప్రజల వద్ద నుండి ఫోన్ లో ఎమ్మెల్యే మాట్లాడి పరిస్థితులను వివరించారు. అనతరం ఎమ్మెల్యే ప్రజలకు దుప్పట్లు, స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి కోఆప్షన్ యూసుఫ్ ఖాన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య, సతీష్ రెడ్డి లతోపాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల మూసివేతపై మహిళలు ర్యాలీ

మునుగోడు జనవరి18(జనంసాక్షి): మండలంలోని కొరటికల్ గ్రామంలో బెల్టు షాపులను నిషేధించాలని నిర్ణయంతీసుకున్నందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీకి గురువారం గ్రామస్తులు పాలాభిషేకం చేశారు.అనంతరం మహిళల ఆధ్వర్యంలో గ్రామంలో బెల్ట్ షాపులు నిషేధించాలని భారీర్యాలీ నిర్వహించారు.ఈర్యాలీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బెల్ట్ షాపులు మూసేయాలని ఇటీవల మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాత్రి సమయంలో కొరటికల్ గ్రామస్థులతో సమావేశమైన సంగతి అందరికీ తెలిసిందే.బెల్ట్ షాపుల నిషేధించాలంటూ బెల్టు షాపుల నిర్మూలన కమిటీ గ్రామంలో మద్యం అమ్మకూడదని తీర్మానం చేశారు.ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు,గ్రామశాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి,మాజీ గ్రామశాఖ అయితగోని సైదులు,మందుల అంజయ్య,బొల్లం యాదగిరి,మందుల పాండు,శ్రీను,సుధాకర్ రెడ్డి,సైదులు వెంకన్న,శ్రీశైలం,గ్రామమహిళలు యువకులు తదితరులు ఉన్నారు.

గుంతల మయమైన తాటికొండ రోడ్డు

ఇబ్బందులు పడుతున్నా వాహనదారులు

స్టేషన్ ఘన్ పూర్ , జనవరి 18, (జనంసాక్షి) : మండల కేంద్రము నుండి కొత్తపల్లి మీదుగా తాటికొండ కు వెళ్లే రోడ్డు గుంతల మయమై వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.తాటికొండ, జిట్టగూడెం, గాలిగుట్ట తండా,జీబీ తండా ,కొత్తపల్లి తదితర గ్రామాల ప్రజ లు నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణం చేస్తూ ఉంటారు. చుట్టు పక్కల మండలాల నుంచి కూడా మల్లన్న గండి రిజర్వాయర్ చూడటానికి పర్యాటకులు ఇదె రోడ్డు మీదుగా ప్రయాణం చేస్తూఉంటారు.గత ఎనిమిది సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రభుత్వంలో తాటి కొండ నుండి కొత్తపల్లి మీదుగా మండల కేంద్రము లోని నేషనల్ హైవే రోడ్డు వరకు బీటీ రోడ్డును రెన్యువల్ చేసి బీటీ వేసారు. గతంలో నేషనల్ హైవే రోడ్డు విస్తరణకు తాటికొండ నుండి మండల కేంద్ర ముకు భారీ టిప్పర్లతో మట్టిని తరలించారు. దీంతో అప్పటి కే గుంతల మయమైన బీటీ రోడ్డు టిప్పర్లు నడవడం వలన రోడ్డు మరింత గుంతల మయమైంది. రోడ్డు ను బాగు చేయిం చాలని అనేక మార్లు గత ఎంఎల్ఏ కు,ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా ఎవరు పట్టించుకోలేదని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎంఎల్ఏ, సంబందిత అధికారులు పట్టించుకుని తాటికొండ రోడ్డును బాగుచేయించాలని వాహన దారులు, ప్రయాణికులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): రాష్ట్ర పునర్విభజన చట్టం 2014లో ఆనాటి కేంద్రప్రభుత్వం రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ విమర్శించారు.ఈనెల 21న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించిన మాట్లాడారు. రాష్ట్ర స్థాయి సంస్థలను ఆస్తులను విభజించడానికి, ఉద్యోగుల పంపిణీకి, నదీజలాల న్యాయమైన వాటా, హార్టికల్చర్ యునివర్సిటీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, భాజీపేటలో రైల్వే కోచ్, తదితర హామీలను తెలంగాణకు ఇచ్చిందన్నారు. 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పై హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.పెండింగ్ ప్రాజెక్ట్ లకు అనుమతులు ఇవ్వకపోగా నదీ జలాలపై తెచ్చిన గెజిట్ తో తెలంగాణ ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటి వరకు కృష్ణాజలాల్లో మన వాటా తేల్చకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఒకవైపు కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వివక్షతతో వ్యవహరిస్తుంటే గత పదేండ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ నిలదీసింది లేదని, పోరాడింది లేదని ఆరోపించారు.తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ జన సమితి విభజన హామీలను అమలు అమలు చేయాలని కోరుతూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఇతర మంత్రులకు వినతి పత్రాలు సమర్పించిందన్నారు. 2023 జనవరి 30న ఢిల్లీలో దీక్షలు చేపట్టినట్లు తెలిపారు.విభజన హామీల సాధన ఉద్యమం తీవ్రం చేయుటలో భాగంగా 21 జనవరి 2024న నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పనుకోటి సూర్యనారాయణ, జన సమితి జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, నాయకులు గడ్డ యాకూబ్ రెడ్డి, నరేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం

చిలుకూరు, జనవరి 18(జనంసాక్షి): ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలైన అంశాలపై నిర్వహించే చిలుకూరు మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా కొనసాగింది. చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, అందించినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. కోదాడ నియోజకవర్గంలో డ్రగ్స్ కు తావు లేకుండా పోలీసులు పర్యవేక్షించాలన్నారు. సమాజంలో యువతను చెడు అలవాట్లకు భానిసను చేస్తున్న మాదక ద్రవ్యాల వినియోగం గురించి పోలీసులు, ప్రజా ప్రతినిధులు చేపడుతున్న చర్యల గురించి ప్రత్యక్షంగా %ూూ×% పులి వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. మండల ఎం.పి.పి బండ్ల ప్రశాంతి కోటయ్య మండలంలో కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వలన మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లేదని నా దృష్టికి తీసుకొచ్చారన్నారు. వీలైనంత త్వరగా మరిన్ని బస్సులను అమల్లోకి తీసుకువచ్చి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది ఎం.పి.టి.సిలు, సర్పంచులు రానున్న వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని తెలియజేయడంతో వీలైనంత త్వరగా రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఆమె తెలిపారు. మండలంలో పలు గ్రామాలలో చిన్నారులకు, మధ్య వయస్కుల వారు కీళ్ల నొప్పులతో, జ్వరంతో బాధపడుతున్నారు. దీనిపై తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై ఎవరు స్పందించకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమం అనంతరం ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ,జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏ.ఎస్.ఐ,ఎం.పి.ఓ, ఏ.పి.ఎం, ఏ.పి.వో, ఎంపీటీసీలు, సర్పంచ్లు,అన్ని శాఖల అధికారులు, పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
19 జనవరి 2024

రైతులకు ఎరువులు సిద్ధం చేయండి

పంటలకు అనుగుణంగా స్టాక్ చేర్చాలి

గ్రామస్థాయి ప్రణాళికతో ముందుకు వెళ్లాలి

అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి): రైతులకు కావలసినటువంటి అన్ని రకాల ఎరువులను సిద్ధంగా పెట్టడమే కాకుండా, గ్రామస్థాయి వరకు చేర్చే ప్రణాలికతో సంసిద్ధంగా ఉండాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో, అగ్రికల్చర్ సంచాలకులు బి. గోపి, ఏం.డి మార్క్‌ఫెడ్ సి.హెచ్. సత్యనారాయణ, ఏం.డి ఆగ్రోస్ కె .రాములు , ఏం.డి టెస్ కాబ్ ఎన్. మురి లిధర్, ఇతర డిపార్టుమెంట్ అధికారులు ఎరువుల కంపెనీలతో యాసంగి ఎరువుల లభ్యత మరియు సరఫరా పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నోడల్ ఏజెన్సీ, ఎరువుల కంపెనీల తో చర్చించి సిద్ధం చేయమని ఆదేశించారు. అంచనా ప్రకారం రైతుల అవసరాల మేరకు, ఎరువులను ముందస్తుగానే గ్రామ స్థాయి వరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మార్క్ ఫెడ్ , వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ నుండి లారీ డ్రైవర్ల సమ్మె కారణంగా నిర్మల్ జిల్లాలోని రెండు ప్రాంతాలలో ఎరువుల సరఫరాలో జాప్యం పై స్పందిస్తూ జిల్లా అధికారులను సకాలంలో కావలిసిన ఎరువులను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎరువుల పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రాంతాల వారీగా, పంటల వారీగా, పంట దశల వారీగా ఎరువుల అవసరాలను ముందస్తుగానే గుర్తించి, అవసరం మేరకు ఎరువులను అంచనా వేసుకుని గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో వుంచవలసిందిగా అధికారులను నిర్దేశించారు. దీనిపై రైతులు ఎటువంటి ఆందోళన గురి కావాల్సిన అవసరం లేదని కావాల్సిన ఎరువుల నిల్వలు ఉన్నయని తెలిపినారు. పాత రుణాల బకాయిల గురించి సమీక్షించారు, ఈ సమీక్షలో మొండి బకాయిలు మరియు నాన్ అగ్రికల్చర్ రుణాలను తీర్చని వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుణాలను నియమాల ప్రకారం ఆమోదించాలని ఆదేశించారు. నిజామాబాద్ పర్యటనలో రైతులు ఇచ్చిన వినతి పత్రాలు పై సానుకులముగా స్పందించి ఫాక్స్ లో నిభందనలకు విరుధముగా తీసుకున్న రుణాల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏం.డి టెస్ కాబ్ ని ఆదేశించారు. అలాగే ఫాక్స్ సంఘాలని బలోపేతం చేయాలని సూచించారు. వారం రోజులలో రుణాలను తీర్చనీ వారి పై, రుణాల రికవరీ చేయని అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకోమని ఆదేశించారు.

పాలమూరు రెండుసీట్లపై పార్టీల గురి

రెండింటా గెలుపుకోసం బిఆర్ఎస్ దృష్టి

ఉమ్మడి జిల్లాపై పట్టుబిగించిన సిఎం రేవంత్

మహబూబ్‌నగర్, జనవరి 18 (జనంసాక్షి): తెలంగాణలోని అన్ని పార్టీలు పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. సిఎం రేవంత్ రెడ్డికి ఓ రకంగా ఉమ్మడి పాలమూరు జిల్లా సొంతం కావడంతో ఆయన ఇక్కడి రెండు స్థానాలపై దృష్టి సారించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఇక్కడ గెలవడం కోసం స్కెచ్చ వేసినట్లు సమాచారం. అధికారంలో ఉండడం వల్ల గతంలో బీఆర్ఎస్ పార్టీ రెండు స్థానాలు గెల్చుకుంది. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. అధికారం లేకపోవడంతో పాటు, వారి అవినీతి కూడా బద్దలవుతున్న కారణంగా వారిని నమ్మి ప్రజలు ఓటేసే పరిస్థితి లేదు. ఇది గమనించి బిఆర్ఎస్ సిట్టింగులకు మళ్లీ సీటు ఇస్తుందా లేక కొత్త వారికి అవకాశం ఇస్తుందా అన్న సస్పెన్స్ కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికల విషయంలో ఉత్సాహం తగ్గింది. ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడాల్సి పరిస్థితి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో గులాబీ పార్టీ గెలిచింది కేవలం రెండు సీట్లు మాత్రమే. అందులో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అయితే ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలుచుకోలేదు. ఓటమి నుంచి కోల్కొని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో రెండు పార్లమెంట్ స్థానాలపై బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టింది.ఇక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ పాలమూరు జిల్లాలోని ఎంపీ స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై బీఆర్ఎస్ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. 2019లో మహబూబ్ నగర్ ఎంపీగా మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీగా పోతుగంటి రాములు విజయం సాధించారు. ఈ ఇద్దరు ఎంపీలు ప్రజల మెప్పును సాధించడంలో విఫలం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. మహబూబ్ నగర్ ప్రస్తుత ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మళ్లీ పోటీ చేస్తారా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలకు బలమైన అభ్యర్థులను బరిలో దించాలనే యోచనలో బిఆర్ఎస్ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే అధికార కాంగ్రెస్, బిజెపిలు కూడా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేయాలని అధిష్టానం సంప్రదించినట్లు సమాచారం. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీపై ఆల వెంకటేశ్వర్ రెడ్డి అసక్తి చూపలేదని తెలిసింది. బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలనలో మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజేందర్ రెడ్డి పేర్లు సైతం ఉన్నట్లు తెలుస్తోంది.నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోనూ సిట్టింగ్ ఎంపీ రాములును మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో బీఆర్ఎస్ అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇదే స్థానం నుంచి పోటీ చేసేందుకు మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. ఇదే సమయంలో కాంగ్రెస్ గట్టి అభ్యర్థలను రంగంలోకి దింపే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ నుంచి బిజెపి మరోమారు మాజీ ఎంపి జితేందర్ రెడ్డిని బరిలోకి దింపవచ్చని అంటున్నారు. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్ని పార్టీల నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగా బలమైన అభ్యర్థులను బరిలో దింపి సత్తా చాటాలనే ప్రయత్నంలో సిట్టింగ్‌ల సీట్లు ఉంటాయా.. ఊడతాయా అంటూ గులాబీ పార్టీలో చర్చ నడుస్తోంది. రెండు సీట్లను గెలుస్తామని కాంగ్రెస్ భరోసాగా ఉంది.

స్టాటస్టిక్స్ ఒలంపియాడ్ ప్రిలిమ్స్ పరీక్షల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి..

మణుగూరు,జనవరి 18 (జనంసాక్షి): ఏఐఎంఎస్సీఎస్ నిర్వహించే జాతీయస్థాయి స్టాటస్టిక్స్ ఒలంపియాడ్ ప్రిలిమ్స్ పరీక్షల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి శ్రీనివాస్ ఓ ప్రకటనలో వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నెల 28, ఫిబ్రవరి 3, 4 తేదీల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనికోసం విద్యార్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఆన్లైన్ ఒలంపియాడ్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ సమాచారం కోసం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా జూనియర్ లెవెల్ 8,9,10 విద్యార్థుల , సీనియర్ లెవెల్ 11,12, డిగ్రీ విద్యార్థుల కోసం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులు ఆన్లైన్ లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ స్టాటిస్టిక్స్ ఒలంపియాల్లో భాగస్వాములు అవ్వాలని తెలిపారు. ఈ పరీక్షలలో ప్రతిభ కనపరిచిన వారికి విలువైన బహుమతులు అందజేస్తారు. మొదటి బహుమతిగా 25000, రెండో బహుమతిగా 20000, మూడో బహుమతిగా 15000, నాలుగో బహుమతిగా 10,000 మరియు ఐదవ బహుమతిగా 5000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మణుగూరు పరిసర ప్రాంత విద్యార్థులతో పాటు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని స్టాటస్టిక్స్ ఒలంపియాడ్ ఎగ్జామ్ లో భాగస్వాములు కావాలని తెలిపారు.%https://crraoaimscs.res.in/statistics-olympiad - 2024.php% ఈ లింకు ద్వారా జనవరి 22 నుంచి 25 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

యూసుఫ్ కప్ విజేత గా గుంటుపల్లి భద్రాచలం జట్టు

బూర్గంపహాడ్ జనవరి 18 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కేంద్రంలో నిర్వహిస్తున్న యూసఫ్ కప్ విజేతగా గుంటుపల్లి భద్రాచలం నిలిచింది. మండల కేంద్రంలో గత 16 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్న యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచులో టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన స్కై లెవల్ బూర్గంపహాడ్ జట్టు 15 ఓవర్లకు గాను 8 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేసింది. 130 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన గుంటుపల్లి ఎలెవన్ భద్రాచలం జట్టు 13.2 ఓవర్ లలో 2 టికెట్ల నష్టపోయి 130 పరుగులు చేసి విజయం సాధించి, 16వ యూసుఫ్ కప్ ని కైవసం చేసుకుంది. 82 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచిన గుంటుపల్లి ఎలేవన్ భద్రాచలం ప్లేయర్ ప్రేమ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెలుచుకున్నాడు. మ్యాన్ అఫ్ ది సిరీస్ ప్రేమ్ భద్రాచలం, బెస్ట్ బ్యాట్స్మెన్ రాజు భద్రాచలం, బెస్ట్ బౌలర్ మంద ప్రసాద్, బెస్ట్ కీపర్ వెంకీ బూర్గంపహాడ్, బెస్ట్ ఫీల్డర్ జోంటీ బూర్గంపహాడ్, బెస్ట్ ఆల్రౌండర్ పండు బూర్గంపహాడ్ వ్యక్తిగత ట్రోఫీలు గెలుచుకున్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి బూర్గంపహాడ్ ఎస్ ఐ రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇన్ని రోజులు ఇంత విజయవంతంగా గా నిర్వహించిన, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సిరుపరపు స్వప్న, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, ట్రోఫీ స్పాన్సర్ డేగల రాజు యాదవ్, మొదటి మగదు బహుమతి ప్రదాత సొసైటీ డైరెక్టర్ బొల్లు రవికుమార్, ద్వితీయ నగదు బహుమతి ప్రదాత గుంటుపల్లి రామకృష్ణ, స్పాన్సర్స్ ముత్యాల కిషోర్, షేక్ సాదిక్, ఎండి నజీరుద్దీన్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎండి సోహెల్ పాషా, గోనెల నాని, భజన సతీష్, గోనెల సర్వేశ్వరరావు, భజన ప్రసాద్, షేక్ అబ్దుల్ సలీం, కన్నబోయిన సారథి, సత్తిపండు, బబ్బు రాయుడు, శనగ కిషోర్, మంద ప్రసాద్, అనిల్ చౌదరి, నాగరాజు, క్రికెట్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రజల జీవితాల్లో వికాసం.. రహదారుల నిర్మాణంతోనే : మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) : ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజన ప్రజల జీవితాల్లో వికాసం రహదారుల నిర్మాణంతోనే సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తీవ్ర వాద ప్రభావిత ప్రాంతాలలో ఎల్ డబ్లు ఈ అభివృద్ధి పనులపై రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరాతీశారు. పనులు ఆలస్యం పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫారెస్ట్ క్లియరెన్స్ ల కోసం సీఎం కార్యాలయ అధికారులతో మాట్లాడి తదుపరి కార్యాచరణకు ఆదేశించారు. వామపక్ష ఉగ్రవాదాన్ని అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందించే లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజం నిధులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చేపట్టిన పనులు పై మంత్రి తుమ్మలనాగేశ్వర రావు అధికారులతో గురువారం సమీక్ష జరిపారు. ఏజెన్సీ ప్రాంతంలో రహదారులు బ్రిడ్జిల నిర్మాణం ఆలస్యం పై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 76 పనులకు గాను 341 కోట్ల 26 లక్షలు మంజూరు అయ్యాయని, వాటిలో 38 రోడ్లు 227 కిలోమీటర్లు నిడివి తో మొత్తం 38 బ్రిడ్జి ల నిర్మాణం సాగుతుంద న్నారు. ఫారెస్ట్ క్లియరెన్స్ లు లేక నిలిచిన పనుల పై మంత్రి తుమ్మల సీ.ఎం.వో ఉన్నత అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలనలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల చొరవతో 7 రహదారులు, 10 బ్రిడ్జి లకు ఫారెస్ట్ క్లియరెన్స్ లు రాగా అట్టి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా 25 పనులకు ఫారెస్ట్ క్లియరెన్స్ రావాల్సి ఉండగా ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటివ్ అఫ్ ఫారెస్ట్ తో సీ.ఎం.వో అధికారులతో మాట్లాడి త్వరిత గతిన అనుమతులు మంజూరు అయ్యేలా చూడాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజనుల జీవితాల్లో వెలుగులు రావాలంటే రహదారులు ప్రగతి బాటలుగా మారాలని, గ్రామాలకు విద్యా, వైద్యం, మార్కెటింగ్, వ్యవసాయ రంగంలో అభివృద్ధికి రహదారులు శ్రీ రామ రక్ష అని అన్నారు. వాగులు, వంకలు, నదులపై బ్రిడ్జిలు నిర్మాణంతో ఏజెన్సీ వాసులను ఆధునిక సమాజం వైపు అడుగులు వేసేలా అభివృద్ధి పనులు చేయాలనీ సంబంధిత అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

ఖమ్మం పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏరియా జిఎం..

ఇల్లందు జనవరి 18 (జనంసాక్షి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఈరోజు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దుత్ ఐ.పి.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఉసిరికాయల పల్లి లో గల సోలార్ ప్లాంట్ గురించి వారికి వివరించారు,అదేవిధంగా సింగరేణి సంస్థ యొక్క ఆస్తుల పరిరక్షణకు తమ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. దీనికి పోలీస్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ కిశోర్, సెక్యూరిటీ గార్డ్ రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ క్యాంపెయినింగ్ డేస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2024 పై స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించ బడినందున బూత్ లెవల్ అధికారులు ఈ రెండు రోజులు ఆయా పోలింగ్ కేంద్రాలలో సంబంధిత ఫారంలతో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని తెలిపారు. యువత 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు, ఓటరుగా నమోదు కానీ వారు, ఓటరు జాబితాలో పేరు, చిరునామా తదితర సవరణల అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా శాసనసభ నియోజక వర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక కేంద్రంనకు మార్పు , ఇతర శాసనసభ నియోజకవర్గ మార్పిడిపై అభ్యంతరాల దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు.. ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ సందర్భంగా ఈ నెల 22, 23 తేదీలలో మండల స్థాయిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించాలని, అలాగే నియోజక వర్గాల వారీగా బిఎల్ఓలు, స్థానిక ఉద్యోగులకు కబడ్డీ పోటీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు. ఈ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసపత్రాలతో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ వారికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మండల, నియోజక వర్గాల అధికారులు తప్పక హాజరు కావాలని సూచిం చారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో అన్ని మండలాల తహశీల్దార్లు ఓటరుగా నమోదు కావాలని, అలాగే మండలాల్లో అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరు నమోదు చేయించా లని సంబంధిత అధికారు లను ఆదేశించారు.

సంక్షేమ కార్యక్రమాలు అందరూ వినియోగించుకోవాలి

తిరుమలగిరి జనవరి 17 జనంసాక్షి:

కేంద్ర ప్రభుత్వ చేపడుతున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు అందరూ వినియోగించుకొని అభివృద్ధి చెందాలని స్టేట్ బ్యాంకు మేనేజర్ గంగుల వెంకట రవి కోరారు బుధవారం నాడు తిరుమలగిరి మండలం జిల్లాల పురం గ్రామంలో భారత్ వికసిత్త సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగి పేదరిక నిర్మూలన కోసం తీవ్రంగా కృషి చేశారని చెప్పారు వీధి వ్యాపారుల అభివృద్ధి కోసం వడ్డీ లేకుండా ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారని అవి అదే విధంగా కొనసాగుతుందని చెప్పారు చిన్న మధ్యతర వ్యాపార అభివృద్ధి కోసం ఏ రకమైన పూచికత లేకుండా ముద్ర రుణాలు ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు అంతేగాకుండా రానున్న రోజుల్లో చేతివృత్తుల వారి ఆర్థిక అభివృద్ధి కొరకు విశ్వకర్మ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద పెద్ద ఎత్తున రుణాల అందజేస్తున్నట్టు చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వేల్పుల బంగారు స్వామి స్థానిక సర్పంచ్ వెంకన్న పంచాయతీ కార్యదర్శి ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిటిజన్ బుడ్డి యాప్ ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లాలో పౌర సేవల కొరకు సిటిజన్ బుడ్డి యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 14, 36వ వార్డులలో మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డితో కలిసి పర్యటించారు.యాప్ గురుంచి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ లలో సిటిజన్ బుడ్డి ద్వారా పౌర సేవలు, ఫిర్యాదులు, ఆన్లైన్ సర్వీసెస్, పన్నుల చెల్లింపులు, ప్రకటనలు, సలహాలు, సూచనలు తదితర అంశాలపై తెలుసుకోవచ్చని తెలిపారు. శానిటేషన్, నీటి సరఫరా, వీధిలైట్ల సమస్యలు ఉంటే ఫిర్యాదులు అందిన వెంటనే పరిష్కరించబడునని తెలిపారు. సిటిజన్ బుడ్డి ద్వారా సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

ఆహ్వాన పత్రిక అందజేత

సూర్యాపేట ప్రతినిది (జనంసాక్షి): జిల్లాలోని పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో ఈ నెల 25 నుండి 28వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించే జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానిస్తూ గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు దర్గా ముజావర్ ఎస్ డి.జానీ, కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ ఏడాది విద్యుత్ వాహన అమ్మకాల్లో 40-45% వృద్ధి

టాటా మోటార్స్ అంచనా

దిల్లీ జనం సాక్షి:

ఈ ఏడాది దేశంలో విద్యుత్ వాహనాల (ఈవీ) అమ్మకాల్లో వృద్ధి 40-45 శాతానికి పరిమితం కావొచ్చని టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మేనేజింగ్ డైరెక్టరు శైలేష్ చంద్ర తెలిపారు. విద్యుత్ వాహన అమ్మకాల పరంగా పరిశ్రమ వృద్ధికి మించి తాము వేగంగా సాగుతామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 'రెండేళ్ల క్రితం చూస్తే.. అంతకుముందు ఏడాదిలో ఈవీల అమ్మకాలు తక్కువగా ఉండటంతో (లో బేస్/ తక్కువ ప్రాతిపదిక), వాటితో పోల్చినప్పుడు మరుసటి ఏడాది ఎక్కువ వృద్ధి ఉన్నట్లుగా ఉండేది. ఆ తర్వాత నుంచి ఈవీల అమ్మకాలు పెరుగుతున్నందున (హై బేస్/ ఎక్కువ ప్రాతిపదిక) ముందు సంవత్సరంతో, ఇప్పటి సంవత్సర అమ్మకాలు పోల్చినప్పుడు అమ్మకాల్లో వృద్ధి తక్కువగా ఉండనుంది. ఈ ఆర్థిక సంవత్సరం చివరికల్లా ఈవీల అమ్మకాలు 90,000 నుంచి లక్ష వరకు ఉండొచ్చు. ఎక్కువ ప్రాతిపదిక కారణంగా 2024లో ఈవీ పరిశ్రమ వృద్ధి సుమారు 40-45 శాతానికి నెమ్మదించే అవకాశం ఉంద'ని చంద్ర తెలిపారు. 2023లో టాటా మోటార్స్ మొత్తంగా 69,153 విద్యుత్తు వాహనాలను విక్రయించింది. 'మేం విడుదల చేయబోతున్న మోడళ్ల ద్వారా వచ్చే మూడేళ్లలో మొత్తం అమ్మకాల్లో 25 శాతం వాటాను ఈవీ విభాగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2024లో ఇది 15-17 శాతంగా ఉండొచ్చు'ని చంద్ర పేర్కొన్నారు. ఈవీల అమ్మకాలు పెంచుకునేందుకు టాటా మోటార్స్ బుధవారం పంచ్.ఈవీని విడుదల చేసింది. మరో 4 ఈవీ మోడళ్లను (కర్వ్, హారియర్ ఈవీ, సియెరా, ఆల్ట్రోజ్ ఈవీ) కూడా ఈ ఏడాదే విడుదల చేసేందుకు యోచిస్తోంది.

150 'బోయింగ్ 737 మ్యాక్స్' విమానాలకు

ఆకాశ ఎయిర్ ఆర్డర్

పౌరవిమానయాన రంగంలోకి నూతనంగా అడుగుపెట్టిన 'ఆకాశ ఎయిర్ తన సేవలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే తాజాగా 150 'బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. హైదరాబాద్‌లో జరుగుతున్న 'వింగ్స్ ఇండియా' కార్యక్రమంలో కంపెనీ ఈ విషయాన్ని ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయంగా కొత్త మార్గాల్లో సర్వీసులను ప్రారంభించేందుకు వీటిని వినియోగించనున్నట్లు తెలిపింది. 'మ్యాక్స్ 10, 'మ్యాక్స్ 8-200' శ్రేణి విమానాల కోసం తాజా ఆర్డర్ చేసినట్లు పేర్కొంది. కాగా.. 2021లో ఆకాశ ఎయిర్ 72 బోయింగ్ 737 మ్యాక్స్‌లను బుక్ చేసుకుంది. గతేడాది మరో నాలుగింటికి ఆర్డర్ ఇచ్చింది. ఈ మొత్తంలో ఇప్పటికే 22 విమానాలను బోయింగ్ డెలివరీ చేసింది. ఇప్పుడు అదనంగా మరో 150 లోహ విహంగాల కొనుగోలుకు సిద్ధమైంది. తాజా ఆర్డర్‌తో కలిపి మొత్తం విమానాల సంఖ్య 226 కు చేరనుంది. రానున్న ఎనిమిదేళ్లలో వీటి డెలివరీలను అందుకోనున్నట్లు కంపెనీ వెల్లడించింది. 2022లో ఆకాశ ఎయిర్ తన సేవలను ప్రారంభించింది. ప్రస్తుతం విమానయాన రంగంలో దీని మార్కెట్ వాటా 4శాతంగా ఉంది. ఇప్పటి వరకు దేశీయంగానే సేవలందిస్తున్న ఈ సంస్థ.. త్వరలోనే అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించనుంది. ఇందుకు గతేడాదే అనుమతులు లభించాయి. నిబంధనల ప్రకారం కనీసం 20 విమానాలు నడిపే ఎయిర్‌లైన్‌కే అంతర్జాతీయ కార్యకలాపాలు ప్రారంభించడానికి అనుమతి లభిస్తుంది. ఈ ఏడాదిలోనే దోహా, రియాద్‌కు తొలి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ఆకాశ ప్రణాళికలు చేస్తోంది.

అల్యూమినియం డోర్ల తయారీలో రోబోలు

హైదరాబాద్ జనం సాక్షి:

హైదరాబాద్ కేంద్రంగా అల్యూమినియం తలుపులు, కిటికీలు తయారు చేసే ఎన్‌కోర్-ఆల్కమ్ సంస్థ, మరో అధునాతన ప్లాంటును రూ.60 కోట్ల పెట్టుబడితో గుజరాత్‌లోని సూరత్‌లో నెలకొల్పుతున్నట్లు బుధవారం ప్రకటించింది. ఆటో రోబోటిక్ సదుపాయంతో ఈ యూనిట్‌ను 1.80 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివ కోటి రెడ్డి వెల్లడించారు జర్మనీ సాంకేతికత సాయంతో రోజుకు 30,000 చదరపు అడుగుల మేర అల్యూమినియం డోర్లు, కిటికీలను వినియోగదారులు కోరుకున్న విధంగా ఆ ప్లాంటులో తయారు చేయగలమని వివరించారు. ఈ రంగంలో రోబోలను వినియోగిస్తున్న తొలి ప్లాంటు తమదేనని స్పష్టం చేశారు. విస్తీర్ణంలోనూ అతి పెద్దదైన ఈ ప్లాంటును ఈ ఏడాది మార్చిలో ప్రారంభిస్తామని, ఇందువల్ల 180 మందికి ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ప్రస్తుతం సూరత్‌లో ఉన్న ప్లాంటులో రోజుకు 10,000 చదరపు అడుగుల మేర అల్యూమినియం డోర్లు, కిటికీలు తయారు చేస్తున్నామని చెప్పారు. మోకిలాలో ఫ్యాబ్రికేషన్ యూనిట్: హైదరాబాద్ సమీపంలోని మోకిలాలో 27,000 చదరపు అడుగుల ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను నెలకొల్పుతున్నట్లు శివకోటిరెడ్డి తెలిపారు. ఇందులో కార్యకలాపాలూ రెండు నెలల్లో ప్రారంభమవుతాయని ప్రకటించారు. ఇక్కడా 180 మందికి ఉద్యోగావకాశాలుంటాయన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఈనెల 19 నుంచి జరిగే ఏస్‌టెక్ ట్రేడ్‌ఫెయిర్‌లో తమ ఉత్పత్తులు ప్రదర్శిస్తామన్నారు.

ఐపీఓకు నోవా అగ్రిటెక్

హైదరాబాద్ జనం సాక్షి:

తెలంగాణ కేంద్రంగా పనిచేస్తున్న వ్యవసాయ రంగ సంస్థ నోవా అగ్రిటెక్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ఈ నెల 22-24 తేదీల్లో జరగనుంది. షేరు ధరల శ్రేణి రూ.39-41. ఈ ఐపీఓ ద్వారా రూ.143.81 కోట్లు సమీకరించాలన్నది సంస్థ లక్ష్యం. ఇందులో రూ.112 కోట్ల విలువైన తాజా షేర్లతో పాటు సంస్థలో 11.9% వాటా ఉన్న నూతలపాటి వెంకట సుబ్బారావుకు చెందిన 77.58 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద విక్రయించనుంది. సమీకరించిన మొత్తంలో రూ.14.20 కోట్లతో అనుబంధ సంస్థ నోవా అగ్రి సైన్సెస్‌కు కొత్త ఫార్ములేషన్ ప్లాంటు ఏర్పాటు చేయనుంది. రూ.10.49 కోట్లను నోవా అగ్రిటెక్ మూలధన వ్యయం, రూ.26.65 కోట్లను నిర్వహణ మూలధన అవసరాలకు వినియోగిస్తామని సంస్థ తెలిపింది. మరో రూ.43.36 కోట్లను నోవా అగ్రిసైన్సెస్ కోసం, మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకుంటామని వెల్లడించింది. 2007లో ప్రారంభమైన ఈ సంస్థ వ్యవసాయానికి కావాల్సిన పలు రకాల పోషకాలను, సస్య రక్షణ ఉత్పత్తులను అందిస్తోంది.

ద్రవ్యోల్బణం దిగి వస్తుంది

2024-25లో వృద్ధి 7%ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

దావోస్ జనం సాక్షి:

వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత ఆర్థిక వ్యవస్థ 7 శాతం వృద్ధిరేటును నమోదుచేసే అవకాశం ఉందని, ద్రవ్యోల్బణం మరింత తగ్గొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, భారత ఆర్థిక వ్యవస్థకు మధ్య, దీర్ఘకాలంలో వృద్ధి అవకాశాలను ఇవి పెంచుతున్నట్లు వెల్లడించారు. ప్రతికూల అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో కూడా మన దేశ వృద్ధి మెరుగ్గా ఉందని, స్థిరత్వం కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో భాగంగా, సీఐఐ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ద్రవ్యోల్బణం తగ్గడం ఆశావహ పరిణామమని అన్నారు. భౌగోళిక ముప్పులు, వాతావరణ ఇబ్బందులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాదిలో భారత వాస్తవ జీడీపీ వృద్ధి 7.2 శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు. బలమైన దేశీయ వృద్ధితో భారత్ ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని, ఇటీవలి అంతర్జాతీయ ప్రతికూలతలను బలంగా ఎదుర్కొందన్నారు. విదేశీ ఒడుదొడుకులు ఎదుర్కొనేందుకు సరిపడా విదేశీ మారకపు నిల్వలు ఉన్నాయని తెలిపారు.

నష్టాల్లోనే మార్కెట్ సూచీలు..

21,500 దిగువకు నిఫ్టీ

ముంబయి జనం సాక్షి::

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల్లో గురువారమూ నష్టాల పరంపర కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు ప్రభావం చూపుతున్నాయి. ఉదయం 9:22 గంటల సమయంలో సెన్సెక్స్ 362 పాయింట్లు నష్టపోయి 71,138 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 120 పాయింట్లు కుంగి 21,451 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.15 దగ్గర ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో టాటా మోటార్స్, రిలయన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ, ఎస్‌బీఐ, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో ఉన్నాయి. పవర్‌గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌యూఎల్, నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఐరోపా సూచీలూ నష్టాల బాటలో పయనించాయి. అమెరికా మార్కెట్లు బుధవారం నష్టాలతో ముగిశాయి. ఆసియా-పసిఫిక్ సూచీలు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర గత 24 గంటల్లో 0.22 శాతం పెరిగి 78.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ.10,578.13 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.4,006.44 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. ఈ రోజు ఇండస్‌ఇండ్ బ్యాంక్, టాటా కమ్యూనికేషన్స్, సౌత్ ఇండియన్ బ్యాంక్, షాపర్స్ స్టాప్, పాలీక్యాబ్ వంటి ప్రముఖ సంస్థలు త్రైమాసిక ఫలితాలు ప్రకటించనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా స్టాక్స్‌పై మదుపర్లు దృష్టి సారించొచ్చు.

చివరి నిమిషంలో చండీగఢ్ మేయర్ ఎన్నికలు వాయిదా.. ఆప్ విమర్శలు

చండీగఢ్ జనం సాక్షి:

చండీగఢ్ నగర మేయర్ ఎన్నికలు చివరి నిమిషంలో వాయిదా పడ్డాయి. ప్రిసైడింగ్ అధికారి అనిల్ మాసిహ్ అస్వస్థతకు గురవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జనవరి 18న జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడ్డాయని తమకు సందేశం అందిందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు మున్సిపల్ కార్యాలయానికి ఎవరూ రావొద్దంటూ కౌన్సిలర్లకు అధికారులు సందేశం పంపారు. దీనిపై విపక్ష 'ఇండియా' కూటమిలోని కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్)లు ఆగ్రహం వ్యక్తం చేశాయి. భాజపానే దీనికి కారణమని ఆరోపించాయి. ఈ వాయిదాపై పంజాబ్, హరియాణా హైకోర్టును ఆశ్రయిస్తామని ఆప్ నేత రాఘవ్ చద్దా తెలిపారు. ఓటమిని ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయంతో భాజపానే ఎన్నికలను ఆలస్యం చేస్తోందని ఆరోపించారు. భాజపా గెలిస్తేనే ఎన్నికలు జరుగుతాయా?.. లేదంటే వాయిదా పడేంత బలహీనంగా మన ప్రజాస్వామ్యం ఉందా? అంటూ ప్రశ్నించారు. మేయర్ పదవికి పోటీపై కాంగ్రెస్, ఆప్‌లు తొలుత ఏకాభిప్రాయానికి వచ్చిన విషయం తెలిసిందే. మేయర్ పదవికి ఆప్ పోటీ చేస్తుండగా.. సీనియర్ డిప్యూటీ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీపడనున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆప్, కాంగ్రెస్, భాజపా కార్యకర్తల మధ్య వివాదం చోటుచేసుకొంది.

ఇరాన్ మళ్లీ కవ్వించొద్దు..

సంయమనం పాటించు: పాక్

ఉద్రిక్తతలను పెంచే ఎటువంటి చర్యలు చేపట్టకుండా ఇరాన్ సంయమనం పాటించాలని పాకిస్థాన్ విదేశాంగశాఖ గురువారం కోరింది. ఒక వేళ ఏదైనా ప్రతీకార చర్యకు దిగితే పరిస్థితి మరింత దిగజారుతుందని హెచ్చరించింది. నేటి ఉదయం ఇరాన్ సియెస్తాన్-ఒ-బలూచిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసినట్లు ప్రకటించింది. విదేశాంగశాఖ ప్రతినిధి ముంతాజ్ జహ్రా బలూచ్ మాట్లాడుతూ "మా దేశ ప్రయోజనాలు, భద్రతను కాపాడుకొనేందుకే దాడి చేశాము. మా సైన్యం శక్తిసామర్థ్యాలకు నిదర్శనం. విశ్వసనీయ సమాచారం ఆధారంగా అత్యంత కచ్చితత్వంతో దాడి చేశాము" అని తెలిపారు. పాక్ ఏడు చోట్ల దాడులు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ దాడుల్లో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరింది. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా ధ్రువీకరించింది. ఇరుదేశాల మధ్య

ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. ఇరు దేశాల మధ్య 900 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. సాయుధ మూకలు తరచూ ఒక దేశం నుంచి మరో దేశంలోకి మారడానికి ఇది ఉపయోగపడుతోంది. 1988లో ఇరాక్‌తో యుద్ధం ముగిసిన తర్వాత తొలిసారి ఇరాన్ భూభాగంపై దాడి జరిగింది.

ఇరాన్‌పై పాకిస్థాన్ ప్రతీకార దాడి!

పాక్ సరిహద్దుల్లో భారీ ఎత్తున యుద్ధ విన్యాసాలు నిర్వహించాలని ఇరాన్ నిర్ణయించింది. ఐఆర్‌జీసీకి చెందిన ఖతామ్ అల్ అన్‌బియా ఎయిర్ డిఫెన్స్ వీటిని నిర్వహించనున్నారు. ఈ యుద్ధ విన్యాసాల్లో విమానాలు, డ్రోన్‌లు పాల్గొనున్నాయి.

జాతీయ భద్రత విషయంలో పాక్ రాజీ పడదు: ఆరీఫ్ అల్వీ

ఇరాన్‌పై చేసిన దాడులను పాక్ అధ్యక్షుడు ఆరీఫ్ అల్వీ సమర్థించుకొన్నారు. జాతీయ భద్రతతో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. మా భూభాగాన్ని రక్షించుకొనేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటామని వెల్లడించారు. పౌర మరణాలను తప్పించేలా పాక్ సైన్యం అత్యంత కచ్చితత్వంతో దాడి చేసిందన్నారు.

డ్రోన్ దాడికి గురైన అమెరికా నౌకకు ఐఎన్ఎస్ విశాఖపట్నం సాయం

అమెరికాకు చెందిన 'జెన్‌కో పికార్డీ' అనే కంటైనర్ నౌకను లక్ష్యంగా చేసుకొని హౌతీ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో ప్రయాణిస్తున్న ఈ నౌకపై డ్రోన్‌తో బాంబులు జారవిడిచారు. దీంతో కొంతభాగం ధ్వంసమైంది. ఈ విషయం తెలుసుకున్న భారత నౌకాదళం తక్షణమే స్పందించింది. దానికి సమీపంలోనే విధులు నిర్వహిస్తున్న ఐఎన్ఎస్ విశాఖపట్నంను ఘటనా స్థలానికి పంపించినట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. 'బుధవారం రాత్రి 11.11 గంటల సమయంలో మార్షల్ ఐలాండ్ జెండాతో ఉన్న 'ఎంవీ జెన్‌కో పికార్డీ' నౌకపై డ్రోన్ దాడి జరిగింది. సాయం కావాలని దాని నుంచి అభ్యర్థన వచ్చింది. గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో యాంటీ-పైరసీ ఆపరేషన్‌లో ఉన్న మన డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ విశాఖపట్నం వెంటనే స్పందించింది. అర్ధరాత్రి తర్వాత జెన్‌కో పికార్డీ నౌక వద్దకు చేరుకుని సాయం అందించింది" అని నౌకాదళం ఎక్స్ ఖాతాలో తెలిపింది.

యూఎస్ నౌకలే లక్ష్యంగా

మరోసారి హౌతీ రెబెల్స్ దాడి

దాడి సమయంలో అమెరికా నౌకలో 22 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది భారతీయులు. ఘటనలో వీరికి ఎలాంటి హానీ జరగలేదని, మంటలు అదుపులోకి వచ్చినట్లు నేవీ తెలిపింది. ప్రస్తుతం నౌక సురక్షితంగా ప్రయాణాన్ని తిరిగి మొదలుపెట్టిందని పేర్కొంది. గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధానికి నిరసనగా హౌతీలు ఈ దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఇజ్రాయెల్, అమెరికా నౌకలనే లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నారు. అటు అగ్రరాజ్యం కూడా రక్షణ చర్యలకు దిగింది. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారుల స్థావరాలపై క్షిపణి, వైమానిక దాడులు జరుపుతోంది.

'బాధ్యతలున్నాయ్.. మరింత సమయం ఇవ్వండి'

సుప్రీంకు బిల్కిస్‌బానో కేసు దోషులు

దిల్లీ జనం సాక్షి:

తమకు కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయని, లొంగిపోయేందుకు మరింత సమయం ఇవ్వాలంటూ బిల్కిస్‌బానో కేసులోని ముగ్గురు దోషులు గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు తన అవసరం ఉందంటూ దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. 'వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత నాదే. నా ఇద్దరు పిల్లల అవసరాలు చూడాలి. ఇప్పుడు నా వయసు 55 సంవత్సరాలు. నేను ఆస్తమాతో బాధపడుతున్నాను. ఇటీవలే నాకు శస్త్రచికిత్స జరిగింది. అలాగే విడుదల సమయంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారమే నేను నడుచుకుంటున్నాను' అని కోర్టుకు తెలిపాడు. అతడితోపాటు మరో ఇద్దరు దోషులు కూడా లొంగిపోవడానికి అదనపు సమయం కోరారు. 2002లో గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది దోషులు 15ఏళ్లు కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ ఏడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం.. వారి విడుదల చెల్లదని జనవరి 8న తీర్పు వెలువరించింది. వారంతా రెండువారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. ఇదిలా ఉంటే.. ఆ దోషుల్లో కొందరు అదృశ్యమైనట్లు కొద్దిరోజుల క్రితం పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి.

జాతీయం అంతర్జాతీయం

అయోధ్య ప్రసాదం ఆన్‌లైన్ విక్రయాల్లేవ్.. స్పష్టతనిచ్చిన ట్రస్ట్

అయోధ్య జనం సాక్షి:

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం కోసం భక్తులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇదే అదనుగా కొందరు కేటుగాళ్లు ఆలయం పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. అయోధ్య రామమందిర ప్రసాదం ఆన్‌లైన్‌లో విక్రయిస్తామంటూ ప్రచారం మొదలుపెట్టారు. ఇది కాస్తా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ దృష్టికి రావడంతో దీనిపై స్పష్టతనిచ్చింది. ప్రస్తుతానికి ప్రసాదాన్ని ఏ ఆన్‌లైన్ మాధ్యమాల్లో విక్రయించట్లేదని స్పష్టం చేసింది. ఇందుకోసం ఏ విక్రేతను, ఏజెన్సీని నియమించుకోలేదని వెల్లడించింది. "రామాలయ ట్రస్ట్ లాభాపేక్ష లేని సంస్థ. అయోధ్యను దర్శించుకునే భక్తులకు ప్రసాదాన్ని కేవలం ఆలయ ప్రాంగణంలో మాత్రమే ఉచితంగా అందజేస్తున్నాం. ఇందుకోసం ఎలాంటి ఆన్‌లైన్ సేవలను ప్రారంభించలేదు. ఎవరికీ ఆ బాధ్యతలు అప్పగించలేదు. రామమందిరం, ట్రస్ట్ పేరుతో అలా ఎవరైనా ప్రసాదాన్ని విక్రయిస్తామంటే వాటిని నమ్మొద్దు. దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని ట్రస్ట్ క్యాంప్ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ ప్రకాశ్ గుప్తా వెల్లడించారు. ఇటీవల 'ఖాదీ ఆర్గానిక్', 'మందిర్ దర్శన్' పేరుతో కొన్ని వెబ్‌సైట్లు ఆన్‌లైన్‌లో రామమందిర ప్రసాద విక్రయాలు చేపడుతున్నట్లు ప్రకటించాయి. 'మీ ఇంటికే ప్రసాదాన్ని డెలివరీ చేస్తాం" అంటూ ప్రచారం చేశాయి. ఇది నెట్టింట వైరల్ అవడంతో ట్రస్ట్ నేడు స్పష్టతనిచ్చింది. ఇక, అయోధ్య రామాలయ సందర్శనకు వచ్చే భక్తులకు ఏలకుల (ఇలాచీదానా) ప్రసాదాన్ని అందించనున్న విషయం తెలిసిందే. దీని తయారీ బాధ్యతను రామ్‌విలాస్ అండ్ సన్స్ దుకాణానికి అప్పగించారు. పంచదార, ఏలకులతో తయారుచేసే ఇలాచీదానాను ఇప్పటికే దేశంలోని కొన్ని ఆలయాల్లో భక్తులకు అందిస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
19.01.2024

అర్హులకు పథకాలు అందాలి

కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన వారు లబ్ధి పొందేలా అవగాహన కల్పించాలి

మల్లికార్జున్ రెడ్డి లాంటి విద్యావంతులు ఎందరికో ఆదర్శం కావాలి: ఎంపీ బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో / చొప్పదండి (జనంసాక్షి) : ఉన్నత అభ్యసించినప్పటికీ స్వగ్రామంలో వ్యవసాయం పై మక్కువ చూపే మల్లికార్జున్ రెడ్డి లాంటి వారు యువత కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా యువతకు, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గురువారం రోజు భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో భారత ప్రధాని న్యూఢిల్లీ నుండి వర్చువల్ గా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చొప్పదండి పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ యోగేష్ మోహన్ దీక్షిత్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలతో ఎంపీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొని తెలంగాణ, రాజస్థాన్ , హర్యానా, మేఘాలయ, మహారాష్ట్ర, రాష్ట్రాలకు చెందిన వారితో మాట్లాడుతూ వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మొదటగా చొప్పదండి మండలం పెద్ద కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున్ రెడ్డి తో ప్రధాన

మంత్రి మాట్లాడుతూ, ఉన్నత విద్యను అభ్యసించి కార్పోరేట్ సంస్థలో మంచి ఉద్యోగాన్ని వదులుకొని స్వగ్రామంలో వ్యవసాయం చేస్తున్న మల్లికార్జున్ ఎంతో మందికి ఆదర్శమని ప్రధాని అభివర్ణించారు. అనంతరం ప్రధానమంత్రి యోజన పథకాలు, కిసాన్ క్రెడిట్ కార్డు ల ద్వారా పొందిన లబ్ధిని గురుంచి వివరాలను మల్లికార్జున్ నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయాల్లో నిర్వహించే సెమినార్ ల ద్వారా మల్లికార్జున్ లాంటి వారు యువతకు స్వయం అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. వ్యవసాయంలో భర్తకు చేదోడుగా నిలుస్తున్న మల్లికార్జున భార్య లాంటి వారు భారత నారి శక్తులని అభివర్ణించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న పలు పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధి దారులకు చేర్చడం తో పాటు పథకాలను గురుంచి అవగాహన కల్పించే దిశగా ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అనుకున్న లక్ష్యాలను చేరుకోగలిగిందని, ఈ సంకల్ప యాత్రను ఫిబ్రవరి 2024 లో కూడా కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ ,డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ యోగేష్ మోహన్ దీక్షిత్, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎల్దియం ఆంజనేయులు, సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, పిడి మెప్మా రవీందర్, ఎన్ఐఓ శ్రీరాములు, వార్డ్ కౌన్సిలర్ మాధురి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శాంత కుమార్ , వివిధ శాఖల, అధికారులు బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు వెంకట్‌ను కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

జమ్మికుంట, జనవరి 18 (జనంసాక్షి): డాక్టర్ బల్మూర్ వెంకట్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అభ్యర్థిగా అసెంబ్లీ లో నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న గారలు ఈరోజు హైదరాబాదులోని బల్మూర్ వెంకట్ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించడమైనది.హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాషా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, వొల్లాల శ్రీనివాస్, బాలరాజు గౌడ్, మాధవరావు, లింగారావు,మారపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు వెంకట్‌ను కలిసిన తుమ్మేటి సమ్మిరెడ్డి

హైదరాబాదులోని అసెంబ్లీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్సీలు గా ఈరోజు నామినేషన్ దాఖలు చేస్తున్న బల్మూరీ వెంకట్ ను, మహేష్ గౌడ్ ను జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానిం చారు .సమ్మిరెడ్డి మాట్లాడుతూ పార్టీ పక్షాన ఎమ్మెల్సీ అభ్యర్థిగా బల్మూరు వెంకట్ ను ప్రకటించడం హర్షణీయం అని ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి విద్యార్థుల సమస్యలపై పోరాడినందుకు సరైన గౌరవం దక్కిందని తెలిపారు.

గడువులోగా రుణాలను చెల్లించాలి

– మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, (జనంసాక్షి) : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి..మంథని యందు రైతులు తీసుకున్న రుణాలను గడువు తేదిలోగా చెల్లించాలని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. గురువారం సంఘ కార్యాలయంలో బిట్టుపల్లి గ్రామానికి చెందిన మందల ప్రకాష్ రెడ్డికి దీర్ఘకాలిక రుణం కింద మంజూరైన రూ.6 లక్షల విలువ గల చెక్కును అంద జేశారు.సంఘ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, ఎంపిటీసీ గుమ్మడి సత్యవతి–రాజయ్య, కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

రంగసాయిపల్లి గ్రామంలో రూ. 4.60 లక్షలతో సిసి రోడ్ పనులను ప్రారంభించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

కరీంనగర్ బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) : కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం రంగసాయిపల్లి గ్రామంలో రూ. 4.60 లక్షలు సిడిపి నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరతామన్నారు. ఇప్పటికే రెండు పథకాలు అమలై ప్రజలు వాటి ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. మిగతావి కూడా తొందలోనే నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు సాదు పద్మ మునిందర్ రెడ్డి , కోల రమేష్, ఎంపీటీసీలు గుర్రం దేవిక, బొమ్మర వేణి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ , పంజాల శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీల నామినేషన్ ప్రక్రియలో బోధన్ ఎమ్మెల్యే

బోధన్(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో గురువారం ఎమ్మెల్సీలుగా నామినేషన్ దాఖలు చేసిన వెంకట్ నర్సింగ్ రావు, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల నామినేషన్ ప్రక్రియలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీల నామినేషన్ లో భాగంగా స్వయంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి అయిన అసెంబ్లీ కార్యదర్శికి అందించడం జరిగింది.ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా అసెంబ్లీలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు వి. హనుమంతరావు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తదితరులు వెంటరాగా అసెంబ్లీ కార్యదర్శికి మహేష్ కుమార్ గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, మరో సెట్ నామినేషన్ ను జిల్లాకు చెందిన సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి, సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీలతో కలిసి రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ విప్ ఈరవత్రి అనిల్, డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ తాహెర్ బిన్ హందాన్, టిపిసిసి డెలికేట్ గంగాశంకర్ తదితరులు ఉన్నారు.

రాబోయే ప్రతీ ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే

నా కోసం కష్టపడ్డ సర్పంచ్లకు అండగా ఉంటా కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్, జనవరి 18 (జనంసాక్షి) : శాసన సభ ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపించడానికి కష్టపడ్డ సర్పంచ్లకు అండగా ఉంటానని, రాబోయే ఎన్నికలలో మీ గెలుపు కోసం అదే విధంగా నేను కష్టపడతానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ నెల 31న సర్పంచుల పదవీ కాలం పూర్తి కానున్న నేపథ్యంలో హుజూరాబాద్ నియోజకవర్గంలోని 93 మంది సర్పంచులను గురువారం స్థానిక సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపించ డానికి కష్టపడ్డ ప్రజాప్రతినిధులకు అండగా ఉంటానని, రాబోయే ఎన్నికలలో మీ గెలుపు కోసం అదే విధంగా నేను కష్టపడతానని హామీ ఇచ్చారు. ఏ సర్పంచ్ కూడా అధైర్య పడద్దని. ప్రతి ఒక్క సర్పంచ్కి అండగా ఉంటానన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు హరీష్ రావులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ప్రజల తీర్పును గౌర వించి రానున్న రోజుల్లో కలిసికట్టుగా పని చేసి ప్రజల సమస్యలపై పోరాడాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలని ఎప్పటికప్పుడు ఎండగ డుతూ ప్రజల మధ్యలోనే ఉండాలన్నారు. పార్టీ

కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు తప్పక ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల గడవకముందే ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతి రేకత ఎదుర్కొంటుందని గుర్తు చేశారు. జెడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, ఎంపీపీలు ఇరుమల్ల రాణి సురేందర్రెడ్డి, ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, దొడ్డె మమత దుర్గాప్రసాద్, సరిగొమ్ముల పావని వెంకటేష్, జెడ్పిటిసిలు పడిదం బక్కారెడ్డి, మాడ సాదవరెడ్డి, కళ్యాణి లక్ష్మణ్, సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్రెడ్డి. సీనియర్ నాయకులు బాలకిష్ణ్రావు, మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణరావు. ఇంద్రసేనా రెడ్డి, వైస్ ఎంపీపీ లతా శ్రీనివాస్, తిరుప తిరావు, బండి రమేష్, అశోక్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పారమిత విద్యార్థిని ప్రతిభ

కరీంనగర్ బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) : ఇటీవల నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ , స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ , మహారాష్ట్ర సహకారంతో పూణెలోని బాలేవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ప్రతిష్టాత్మక జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు తన వినూత్న ప్రాజెక్ట్ ఆగ్రో మెషిన్‌కు గాను మహారాష్ట్ర గవర్నర్ చే ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమాన్ని మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బైస్, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవర్, విద్యా మంత్రి దీపక్ కేసర్కర్ సమక్షంలో వైజ్ఞానిక ప్రదర్శన ను ప్రారంభించారు. ప్రముఖ విద్యావేత్తలు, దేశంలోని శాస్త్రవేత్తలు, స్టేట్ బోర్డ్, సి.బి.యస్.ఇ బోర్డు, కేంద్రీయ విద్యాలయంతో సహా దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, నవోదయ విద్యాలయ కేంద్ర పాఠశాలలు ఈ ప్రతిష్టాత్మక జాతీయ ప్రదర్శనలో భాగంగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా 11 సి.బి.యస్.ఇ పాఠశాలలతో సహా మొత్తం 173 పాఠశాలలు జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడానికి ఆహ్వానిం

చబడ్డాయి. సి.బి.యస్.ఇ సైన్స్ ఫెయిర్ ఫైనలిస్ట్‌గా ఎగ్జిబిట్‌ను ప్రదర్శించడానికి ఆహ్వానించబడిన 11 సి.బి.యస్.ఇ పాఠశాలల్లో పారమిత ఒకటి కావడం గర్వించదగ్గ విషయం అన్నారు. శుభశ్రీ తన గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో పర్యావరణ అనుకూలమైన, మల్టిఫంక్షనల్, తక్కువ ధర , పోర్టబుల్ వ్యవసాయ యంత్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేసిందని శుభశ్రీ రూపొందించిన యంత్రం మార్పిడి ధాన్యాన్ని వేరు చేయడం, గడ్డిని కత్తిరించడం, వినోవింగ్ , బ్యాగ్ కుట్టడం వంటి నాలుగు వేర్వేరు కార్యకలాపాలతో సమర్థవంతంగా పని చేస్తుందని, ఒకే ప్రక్రియలో మేతగా ఉపయోగించబడుతుందని శుభశ్రీ తయారు చేసిన మోడల్ సౌర శక్తితో పనిచేస్తుందని తద్వారా అధిక విద్యుత్ వినియోగం, భారీ వ్యయం, యూనిట్ పనితీరు వంటి అంశాలను తొలగిస్తుందన్నారు. శుభశ్రీ, కె.వి.ఆర్.ఎస్.ఎస్. సొసైటీ నుండి స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డును, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి ఇన్‌స్పైర్ అవార్డును అందుకుందన సి.బి.యస్.ఇ నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్ 2023 విజేతగా నిలిచింది. ఇటీవల ఓఎల్ ఎల్ – సిఎన్బిసి టివి–18 నిర్వహించిన స్కిల్ టైటాన్ 2023లో శుభశ్రీ గెలుపొందింది, తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ నుండి యంగ్ అచీవర్ అవార్డ్ –2023 ని పొందింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు శుభశ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు లు శుభశ్రీ ని అభినందించారు.

పాత్రికేయుడికి ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి పరామర్శ

వీణవంక, జనవరి 18(జనంసాక్షి): వీణవంక మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు పత్తి కొండాల్ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో పక్షవాతానికి గురికాగా గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పత్తికొండల్ రెడ్డి ని పరామర్శించారు. కొండల్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయుడు పత్తి కొండల్ రెడ్డి కి అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఆరోగ్యం మెరుగు కావడానికి వైద్యం అందిస్తానని అన్నారు వారి వెంట ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి,వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్, సర్పంచ్ నీల కుమారస్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (ట్రాఫిక్) ప్రవీణ్‌కుమార్..

గోదావరిఖని(జనంసాక్షి) : ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు ఖచ్చితంగా పాటించాలని రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. పెద్దపల్లి–కరీంనగర్ యువకేంద్ర సహకారంతో యువజన వారోత్సవాల్లో భాగంగా జాతీయ రోడ్డు–భద్రత వారోత్సవాలను గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలుర)లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులనుద్దేశించి ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ప్రధానంగా విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలేదని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలువాలని సూచించారు. విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని..తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమన్నారు. క్రమశిక్షణ భవిష్యత్‌కు నాందిపలుకుతుందని సీఐ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్, లైసెన్స్, వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇన్సురెన్స్ వెంట ఉంచుకోవాలన్నారు. నేషనల్ యూత్ ప్రాజెక్టు (ఎన్‌వైపీ) అధ్యక్షులు కె.యాదవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్‌వైపీ కో–ఆర్డినేటర్ రవీందర్,ప్రిన్సిపాల్ మాధవి, మంథెన శ్రీనివాస్, శ్రీధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కనకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

డిపో-1 డైరెక్టర్లు..సొసైటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలి..

– కాంగ్రెస్ నాయకుల డిమాండ్..

గోదావరిఖని, జనవరి 18, (జనంసాక్షి) :స్థానిక కల్లు డిపో–1 డైరెక్టర్లు, సొసైటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 17న కల్తీకల్లు సేవించి రమేష్, నవీన్ అనే యువకులు ప్రాణాలు పోగొట్టుకున్నారని, అమాయక ప్రజల ప్రాణాలతోనే చెలగాటమాడుతున్న కల్లు డిపో యాజమాన్యం కల్తీకల్లు అమ్మి చావుకు కారణమవుతందని ఆరోపించారు. డైరెక్టర్లు,సొసైటీ సభ్యుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై కేసు నమోదు చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి,పాతపెల్లి ఎల్లయ్య, తిప్పారపు శ్రీనివాస్, సాంబమూర్తి,కళ్యాణ సింహాచలం, గట్ల రమేష్ ఏసీపీ తులా శ్రీనివాసరావు, వన్‌టౌన్ సీఐ ప్రమోదరావును కోరారు.

మణిపూర్‌లో మళ్లీ హింస

సోమోర్జిత్ (32), తఖ్ఖెల్లంబం శైలేశ్వర్‌లను పశ్చిమ ఇంఫాల్ జిల్లా వాసులుగా గుర్తించారు. ఇమా కొండోంగ్ లైరెంబీ దేవి ఆలయం వద్ద ఉదయం సోమోర్జిత్‌ను ఉగ్రవాదులు కాల్చారు. తీవ్రంగా గాయపడిన ఆయన అస్సాం రైఫిల్స్‌కు చెందిన కీ లొకేషన్ పాయింట్ (కేఎల్‌పీ)లో చికిత్స పొందుతూ మరణించారు. సాయంత్రం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో శైలేశ్వర్ అమరుడయ్యారు. కానిస్టేబుల్ ఎన్.భీమ్ (35) ఎడమకాలిలో బులెట్ గాయం కాగా, ఏఎస్ఐ సిద్ధార్ద్ థోక్‌చోమ్ (35) ముఖం, చెవులకు గాయాలయ్యాయి. ఆయన్ను ఇంఫాల్‌లోని రిమ్స్‌కు చికిత్స కోసం హెలికాప్టర్‌లో తరలించారు. ఎస్‌బీఐ మోరే యూనిట్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక పోలీసు స్థావరంపై ఉగ్రవాదులు రాకెట్ ఆధారిత గ్రనేడ్‌ను పేల్చడంతో రెండువైపులా కాల్పులు మొదలయ్యాయని అధికారులు వివరించారు. దాడిలో పోస్ట్ వద్దనున్న పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. నిరుడు మే నెలలో మణిపుర్ పోలీసు శిక్షణ కేంద్ర ఆయుధాగారం నుంచి రైఫిళ్లు, ఇతర ఆయుధాలను లూటీ చేసిన అయిదుగురిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) చార్జిషీటు దాఖలు చేసినట్లు బుధవారం అధికారిక ప్రకటన వెలువడింది. అస్సాంలోని కామరూప్ చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టుకు ఇటీవలే చార్జిషీటును సమర్పించారు. సీబీఐ చార్జిషీటులో పేర్కొన్న అయిదుగురిలో ఆనంద్ సింగ్ అనే వ్యక్తి నిషిద్ధ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ మాజీ సభ్యుడు.

ప్రజల మధ్యనే ఉంటా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతా

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి (జనంసాక్షి):రుద్రంగి మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వారి సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యే దిశగా పనిచేస్తానన్నారు. ఎమ్మార్వో శ్రీలత ఎంపీడీవో శంకర్ సర్పంచ్ ప్రబలత ఎంపీఓ సుధాకర్ ఆర్ ఐ నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇద్దరే నిమినేషన్లు

మధ్యాహ్నం మూడు గంటలకు అభ్యర్థుల ఎన్నికపై ప్రకటన వెలువడనుంది.

కాంగ్రెస్‌లో కష్టపడిన వారికి గుర్తింపు:మంత్రి ఉత్తమ్

ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులుగా కాంగ్రెస్ నుంచి మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు దక్కుతుందని చెప్పారు. అందుకు మహేశ్‌గౌడ్, బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అవకాశం రావడమే ఉదాహరణ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతాయని భావిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్‌ల బిల్లులు ఆపిందే గత భారాస ప్రభుత్వమని.. ఇప్పుడు వారి తరఫున పోరాడుతామని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

నిర్మాణంలోనే కుప్పకూలింది

కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను హెచ్‌డీ ఇన్ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ నిర్మిస్తుంది.

టీఎస్ జెన్‌కో పవర్‌హౌస్ విస్తరణకు.. డైరెక్టర్ అజయ్‌ని కలిసిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్..

గోదావరిఖని, జనవరి 18, (జనంసాక్షి) : రామగుండానికి పూర్వవైభవం రావాలంటే బి–హౌస్‌ను 500 మెగావాట్లతో విస్తరించాలి రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అన్నారు. మాంచెస్టర్ ఆఫ్ సిటీ రామగుండం పారిశ్రామిక ప్రాంతం చీకటిమయంగా మారోద్దంటే ప్రస్తుతం మూతపడ్డ 62.5 మెగావాట్లతో ఉన్న టీఎస్ జెన్కో విద్యుత్ ఉపకేంద్రాన్ని 500 మెగావాట్లతో విస్తరణ ప్రారంభ పనులు మొదలుపెట్టాలని కోరారు. రామగుండంలో సహజ వనరులన్నీ ఉన్నాయని, బొగ్గు, నీరు లాంటి సౌకర్యాలు స్థానికంగానే అందుబాటులో ఉన్నాయని, రామగుండంలో విద్యుత్తు ఉపకేంద్రం విస్తరణ పనులు చేపట్టినట్లయితే అందులో పని చేస్తున్న ఉద్యోగులకు భరోసాగా ఉంటుందన్నారు. అలాగే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, విస్తరణ పనులకు కావలసిన అనుమతులు, అలాగే అన్ని రకాల సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ టీఎస్ జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విస్తరణ పనులు ప్రారంభించాల

ఆట

శివాలయాన్ని స్వచ్ఛందంగా శుభ్రం చేసిన గౌతమ్ గంభీర్

ప్రస్తుతం దేశమంతా రామనామం జపిస్తోంది. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనెల 22న జరిగే ఈ మహాక్రతువు కోసం అంగరంగ వైభవంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఈ చారిత్రక ఘట్టం ఆవిష్కృతం కానుంది. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం రోజున దేశంలోని అన్ని ఆలయాలు కూడా సిద్ధం కావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ఇందుకోసం దేవాలయాలన్నింటినీ స్వచ్ఛందంగా శుభ్రం చేయాలని సూచించారు. ప్రధాని పిలుపును అందుకున్న ఇప్పటికే చాలామంది తమ తమ ప్రాంతాల్లోని దేవాలయాలను శుభ్రం చేస్తున్నారు. అనంతరం వీటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను తీసి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో భాగం కానున్నారు. ఆలయాలను క్లీనింగ్ చేస్తున్నారు. తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ కూడా ఈ జాబితాలో చేరిపోయారు. ఢిల్లీలోని కరోల్ బాగ్‌లోని శివాలయాన్ని సందర్శించిన ఆయన స్వయంగా ఆలయాన్ని క్లీన్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. స్టార్ క్రికెటర్, ఎంపీ అయి ఉండి కూడా గంభీర్ తన సింప్లిసిటీని చాటుకున్నారంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక బాలీవుడ్ సీనియర్ హీరో జాకీష్రాఫ్ కూడా రామాలయాన్ని శుభ్రం చేశారు. స్వయంగా గుడి మెట్లను క్లీన్ చేస్తూ కనిపించారు. అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దేవాలయాలను శుభ్రం చేసిన తర్వాత ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని ప్రధాని మోడీ పిలుపు ఇచ్చారు. సెలబ్రిటీలు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు.

కోహ్లీకళ్లు చెదిరే క్యాచ్.. మలుపు తిరిగిన మ్యాచ్

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా బుధవారం (జనవరి 17)ఆఫ్ఘనిస్థాన్ తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఉత్కంఠ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసింది. టీమిండియా తరుపున రోహిత్ శర్మ (121) భారీ సెంచరీ సాధించాడు . మిడిలార్డర్‌లో రింకూ సింగ్ (69) ఆకట్టుకునే అర్ధశతకం సాధించి జట్టుకు ఆసరాగా నిలిచాడు. దీంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 212 పరుగుల భారీ స్కోరు చేసింది. 13 పరుగుల కఠినమైన లక్ష్యాన్ని ఛేదించిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించింది. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (50), ఇబ్రహీం జద్రాన్ (50) హాఫ్ సెంచరీలకు తోడు మహ్మద్ నబీ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఫలితంగా చివరి 4 ఓవర్లలో 51 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ దశలో మరింత దూకుడుగా ఆడిన గుల్బుద్దీన్ నాయబ్ భారత అభిమానుల్లో గుబులు రేపాడు. అయితే బ్యాటింగ్‌లో గోల్డెన్ డక్ అయిన విరాట్ కోహ్లీ కళ్లు చెదిరే ఫీల్డింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. కీలకమైన 17వ ఓవర్‌లో విరాట్ కోహ్లి అద్భుత ఫీల్డింగ్‌ను ప్రదర్శించాడు. వాషింగ్టన్ సుందర్ వేసిన 17వ ఓవర్ 4వ బంతికి కరీం జనత్ లాంగ్ ఆన్ దిశగా భారీ షాట్ కొట్టాడు. బంతి బౌండరీ లైన్ దాటబోతుండగా.. విరాట్ కోహ్లీ సూపర్‌మ్యాన్‌లా దూకి బంతిని ఆపగలిగాడు. విరాట్ కోహ్లి సిక్స్‌ను ఆపడం ద్వారా 5 పరుగులు ఆదా చేశాడు. కింగ్ కోహ్లీ అద్భుత ఫీల్డింగ్ టీమ్ ఇండియాకు వరంగా మారింది. ఎందుకంటే చివరకు అఫ్గానిస్థాన్ 6 వికెట్లు కోల్పోయి 212 పరుగులు మాత్రమే చేసింది. దీంతో మ్యాచ్ టైగా ముగిసి సూపర్ ఓవర్ల దాకా వెళ్లింది. విరాట్ కోహ్లి అద్భుత ఫీల్డింగ్‌తో 5 పరుగులను కాపాడుకోకపోతే ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఈ మ్యాచ్‌లో గెలిచి ఉండేది. కానీ విరాట్ కోహ్లి మాత్రం సూపర్బ్ ఫీల్డింగ్ చేసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. మ్యాచ్ టైగా ముగియడంతో సూపర్ ఓవర్‌కు వెళ్లింది. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు 16 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా కూడా 16 పరుగులు చేసి సూపర్ ఓవర్‌ను టై చేసింది. రెండో సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 5 బంతుల్లో 2 వికెట్లు కోల్పోయి 11 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు 1 పరుగు చేసే సమయానికి 2 వికెట్లు కోల్పోయి 10 పరుగుల తేడాతో ఓడిపోయింది. మొత్తానికి కోహ్లీ సూపర్బ్ ఫీల్డింగ్‌కు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

కొలుకుంటున్న సూర్య

టీమిండియా స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్‌కు శస్త్రచికిత్స జరిగింది. కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అతను ప్రస్తుతం జర్మనీలో చికిత్స పొందుతున్నాడు. తాజాగా మేజర్ సర్జరీ పూర్తి చేసుకున్న సూర్య.. తాను కోలుకోవాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపాడు. ఆస్పత్రి బెడ్‌పై ఉన్న తన ఫొటోను షేర్ చేసిన మిస్టర్ 360 ప్లేయర్.. ' శస్త్రచికిత్స జరిగింది. నా ఆరోగ్యం గురించి ఆరా తీసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. త్వరలో పునరాగమనం చేస్తా' అని రాసుకొచ్చాడు. %ూ×% ప్రకారం, సూర్యకుమార్ పూర్తి ఫిట్‌నెస్ తిరిగి పొందడానికి కనీసం ఒక నెల సమయం పడుతుంది. తద్వారా ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్-17 నాటికి పునరాగమనం చేసే అవకాశం ఉంది. అలాగని ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు సూర్య దూరమయ్యే అవకాశాలను కూడా కొట్టిపారేయలేం. ఎందుకంటే రాబోయే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని పూర్తి ఫిట్‌నెస్‌తో తిరిగి మైదానంలోకి రావాలని సూర్యకుమార్ యాదవ్‌కు బీసీసీఐ సూచించింది. అందుకే ఐపీఎల్‌లో తొలి కొన్ని మ్యాచ్‌ల నుంచి అతడు దూరం కానున్నట్లు సమాచారం. దీని ప్రకారం టీ20 ప్రపంచకప్‌కు ముందు సూర్యకుమార్ యాదవ్ రంగంలోకి దిగడం ఖాయం. అమెరికా, వెస్టిండీస్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో కూడా పాల్గొంటానని టీమిండియా ఆటగాడు ధీమాగా చెబుతున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో టీమిండియాకు సూర్యకుమార్ యాదవ్ అనివార్యం. ఎందుకంటే గత రెండేళ్లలో పొట్టి క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేస్తున్నాడీ మిస్టర్ 360 ప్లేయర్. సూర్య 57 ఇన్నింగ్స్‌ల్లో 4 సెంచరీలు, 17 అర్ధసెంచరీలు సాధించాడు. 171.55 స్ట్రైక్ రేట్‌తో 2141 పరుగులు చేశాడు. తద్వారా మిడిలార్డర్‌లో తన బలాన్ని పెంచుకునేందుకు సూర్యకుమార్ యాదవ్ పునరాగమనం టీమిండియాకు అనివార్యం. 2024 టీ20 ప్రపంచకప్ జూన్ 1 నుంచి ప్రారంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ జూన్ 29న బార్బడోస్‌లో జరగనుంది.

షోయబ్‌తో డివోర్స్‌పై సానియా కీలక వ్యాఖ్యలు

భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్ విడిపోయారని, త్వరలో విడాకులు కూడా తీసుకుంటారని గత కొన్ని నెలలుగా వస్తూనే ఉన్నాయి. ఇప్పటికే వారు వేర్వురుగా జీవిస్తున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ రూమర్లకు బలం చేకురుస్తూ సానియా తన ముద్దుల కుమారుడు ఇజాన్‌తో కలిసి దుబాయ్‌లోనే ఉంటోంది. అదే సమయంలో షోయబ్ ఎక్కువగా పాకిస్తాన్‌లోనే కనిపిస్తున్నాడు. ఆ మధ్యన కుమారుడి పుట్టిన రోజు వేడుకలకు సానియా, షోయబ్ ఇద్దరూ హాజరయ్యారు. అయితే ఎడమొహం, పెడమొహంగానే కనిపించారు. దీంతో వీరిద్దరూ నిజంగానే విడిపోతున్నారా? అంటూ అనుమానాలు, సందేహాలు తలెత్తాయి. మరోవైపు తమ విడాకుల వార్తలపై ఇటు సానియా మీర్జా గానీ, అటు పోయబ్ మాలిక్ గానీ ఇంతవరకు స్పందించిన దాఖలాలు లేవు. అయితే వీరిద్దరూ అప్పుడప్పుడు చేసుకుంటున్న పోస్టులతో భార్యాభార్తల మధ్య దూరం పెరిగిందని తెలుస్తోంది. తాజాగా సానియా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పెళ్లి, విడాకుల గురించి ఒక ఆసక్తికర పోస్టును షేర్ చేసింది. దీంతో వీరద్దరి విడాకుల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఇంతకీ సానియా ఏం రాసుకొచ్చిందంటే? 'పెళ్లి కష్టం.. విడాకులు ఇంకా కష్టమే.. మీరు కఠినంగా ఉంది ఎంచుకోండి. లావు (ఒబెసిటీ)గా ఉండటం కష్టం.. ఫిట్‌గా ఉండటమూ కష్టమే.. మీరు కఠినంగా ఉంది ఎంచుకోండి. అప్పు ఉండటం కష్టం, ఆర్థిక క్రమశిక్షణ పాటించడమూ కష్టమే.. మీరు కఠినంగా ఉంది ఎంచుకోండి. ఇతరులతో కలిసిమెలిసి మాట్లాడటం కష్టం.. ఏ సమాచారమూ లేకుండా ఉండడమూ కష్టమే.. మీరు కఠినంగా ఉంది ఎంచుకోండి. జీవితం అనేది అంత సులభమేమీ కాదు అది ఎప్పటికీ కష్టమే. కానీ ఎప్పుడూ మన కష్టాన్నే మనం ఎంచుకోవాలి అని ఇన్‌స్టా స్టోరీస్ లో రాసుకొచ్చింది సానియా. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. తన భర్త షోయబ్ మాలిక్‌ను ఉద్దేశించే సానియా ఈ పోస్ట్ పెట్టిందా? అతనితో విడాకులపై ఇన్ డైరెక్టుగా హింట్ ఇచ్చేసిందా? అని నెట్టింట కామెంట్స్ వినిపిస్తున్నాయి.

చిరుకు పద్మవిభూషణ్ !

సోషల్ మీడియాలో వార్తతో అభిమానుల్లో ఆనందం మెగాస్టార్ చిరంజీవిని మరోసారి పద్మ పురస్కారం వరించనుందన్న ప్రచారం సాగుతోంది. పద్మ అవార్డుల్లో అత్యున్నత పురస్కారంతో ఆయన్ను సత్కరించాలని భారత ప్రభుత్వం సిద్ధం అయినట్లు సమాచారం. చిరంజీవిని 2006లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రజలకు ఆయన చేసిన సేవలకు గాను, సినిమాలతో ప్రేక్షకులను కొన్నేళ్లుగా అలరిస్తున్న అందుకు గాను పద్మ పురస్కారంతో గౌరవించింది. ఇప్పుడు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి దేశంలో రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ ఇవ్వనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే... అధికారికంగా ఎటువంటి సమాచారం లేదు. ప్రతి ఏడాది రిపబ్లిక్ డేకి ముందు రోజు పద్మ పురస్కారాలు ప్రకటించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ప్రకటించబోయే పేర్లలో చిరంజీవి పేరు ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. కరోనా సమయంలో ప్రపంచమంతా స్తంభించింది. అన్ని రంగాల్లో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అందుకు చిత్రసీమ ఏమీ అతీతం కాదు. ఆ కష్ట కాలంలో చిరంజీవి ముందడుగు వేశారు. ఇండస్ట్రీ ప్రముఖులను ఏకం చేసి పెద్దన్న పాత్ర పోషించారు. లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన సినీ కార్మికులకు, విలేకరులకు నిత్యావసర సరుకులు అందించారు. వ్యక్తిగతంగా కొంత మందికి ఆయన సాయం చేశారు. సకాలంలో ఆక్సిజన్ లభించక ఇబ్బందులు పడుతున్న సామాన్యుల కోసం ఆక్సిజన్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు అంబులెన్స్ సర్వీసులు నడిపారు. ఈ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరిస్తున్నట్లు తెలిసింది. సోషల్ మీడియాలో ప్రచారం మెగా అభిమానులకు అమితానందం కలిగిస్తోంది. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వర రావు, కృష్ణ తరానికి చెందిన హీరోలు రెండు, మూడు వందల సినిమాలు చేశారు. అయితే... ప్రస్తుతం, ఈ తరంలో తెలుగులో అత్యధిక సినిమాలు చేసిన అగ్ర హీరో చిరంజీవి అని చెప్పాలి. హీరోగా 150కు పైగా సినిమాలుచేశారు.

ట్రైలర్‌తో అదరగొట్టిన.. ఊరుపేరు భైరవకోన !

టాలీవుడ్ మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ..ఊరు పేరు భైరవకోన. వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు. సందీప్ కిషన్ , వర్ష బొల్లమ్మ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. కన్నులతో చూసేది కొంచెమే..గుండెల్లో లోతే కనిపించెనే.. అంటూ హీరోయిన్ అందం గురించే వర్ణించే సన్నివేశాలతో ట్రైలర్ మొదలవుతుంది. గరుడపురాణంలో మాయమైన ఆ నాలుగు పేజీలే ఈ భైరవ కోన.. భగవంతుడి ఆధీనంలో లేనిది కర్మ సిద్ధాంతం.. లిఖించబడ్డదే జరుగుతుంది. రక్తపాతం జరగనీ అంటూ గూస్‌బంప్స్ తెప్పించే సంభాషణలతో సాగుతున్న ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ భైరవకోనలో ఏం జరిగిందనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన ట్రైలర్ మూవీపై అంచనాలు పెంచేస్తుంది. ఏఎంబీ సినిమాస్‌లోని స్క్రీన్ 2లో ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ నిజమే నే చెబుతున్నా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు రెండో సింగిల్ హమ్మ హమ్మ సాంగ్‌కు మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది.

జనంసాక్షి సినిమా

విడుదలకు ముందే దేవర ఓటిటి రైట్స్

ఓటీటీ రైట్స్, శాటిలైట్ రైట్స్ కోసం పోటీ మొదలయిపోతోంది. ఇప్పటికీ ఎన్నో సినిమాల విషయంలో అదే జరిగింది. ఇప్పుడు ఆ లిస్ట్‌లోకి 'దేవర' కూడా యాడ్ అయ్యింది. ఎన్‌టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో మూవీ అని తెలియగానే ప్రేక్షకుల్లో విపరీతంగా ఆసక్తి పెరిగిపోయింది. ఇక ఇందులో ఎన్‌టీఆర్ లుక్‌తో పాటు టైటిల్ రివీల్ చేయగానే ఫ్యాన్స్ అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. అప్పటినుండే ఈ మూవీ ఓటీటీ రైట్స్ కోసం సంస్థలు పోటీపడ్డాయి.ా÷నైల్‌గా 'దేవర' ఓటీటీ రైట్స్‌ను రికార్డ్ ప్రైజ్‌తో నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుందని సమాచారం. కొరటాల శివ, ఎన్‌టీఆర్ కాంబినేషన్‌లో ఇప్పటికే 'జనతా గ్యారేజ్' సినిమా వచ్చి బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఒక మంచి మెసేజ్ ఓరియెంటెడ్ కథకు కమర్షియల్ ఎలిమెంట్స్‌ను జోడించి హిట్ కొట్టడం కొరటాల శివ స్టైల్. అలాంటి ఈసారి ఎన్‌టీఆర్‌తో 'దేవర' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ మూవీ ఫస్ట్ లుక్ విడుదలయినప్పటి నుండి కొరటాల ముందు సినిమాల్లో లేని డిఫరెంట్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయని ప్రేక్షకులు బలంగా నమ్మడం మొదలుపెట్టారు. పైగా ఇందులో వైలెన్స్ కూడా బాగానే ఉంటుందని దర్శకుడు చెప్పుకొచ్చాడు. దానికి తగినట్టుగానే తాజాగా విడుదలయిన 'దేవర' గ్లింప్స్ కూడా పూర్తి యాక్షన్‌తో ఉంది.

ధనుష్ హీరోగా ..శేఖర్ కమ్ముల కొత్త సినిమా

చాలామంది దర్శకులు అగ్ర నటులతో పనిచేస్తూ, పెద్ద బ్జడెట్ సినిమాలు తీస్తూ పేరు తెచ్చుకుంటారు, కానీ చిన్న బడ్జెట్ తో సృజనాత్మకమైన సినిమాలు తీసి అగ్ర దర్శకులతో సమానంగా పేరు తెచ్చుకున్న దర్శకుడు ఎవరైనా వున్నారు అంటే, అది ఒక్క శేఖర్ కమ్ముల మాత్రమే. అతను తీసిన ప్రతి సినిమాలోనో ఒక మంచి సందేశం ఉంటుంది, వినోదం ఉంటుంది, అలాగే తెలుగుదనం ఉంటుంది. తాను రాసుకున్న కథలకి వెండితెర మీద ఒక రూపం కల్పించి, ప్రేక్షకుల మదిలో కలకాలం ఉండేట్టు చిత్రాలు తీయగల దిట్ట శేఖర్ కమ్ముల. శేఖర్ కమ్ముల ఇప్పుడు తమిళ నటుడు ధనుష్‌తో సినిమా చేస్తున్నారు. దీనికి సునీల్ నారంగ్, పుష్కర్ రామ్ మోహన్ రావులు నిర్మాతలుగా వున్నారు. తెలుగు అగ్ర నటుల్లో ఒకరైన నాగార్జున ఈ సినిమాలో ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ మొదలయ్యింది. ఈమధ్యనే 'యానిమల్' లో నటించి, సంచలనం సృష్టించి నేషనల్ క్రష్ గా పేరుగాంచిన రష్మిక మందన్న ఇందులో కథానాయిక. ఈ సినిమా ఒక్క తెలుగులోనే కాకుండా, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది. ఇది దర్శకుడు శేఖర్ కమ్ముల కెరీర్ లో ఒక మైలురాయి గా నిలబడే సినిమా. ఇంతకు ముందు నిర్మాత సునీల్ నారంగ్ తో 'లవ్ స్టోరీ' సినిమా చేశారు. అదే నిర్మాతలతో మళ్ళీ జతకట్టి ఈ ధనుష్ సినిమా చేస్తున్నారు. ఇప్పుడు తెలుగు దర్శకులతో సినిమాలు చేయడానికి ధనుష్ ఆసక్తి చూపిస్తున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'సార్' చేశారు. అది ఆయనకు తొలి తెలుగు సినిమా. నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఇంకో సినిమా అంగీకరించారు. రెగ్యులర్ షూటింగ్ కూడా స్టార్ట్ చేశారు.

విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. విశ్వక్ సేన్ 11 గా వస్తోన్న ఈ చిత్రానికి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇటీవలే సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. విశ్వక్ సేన్ ఊరమాస్ అవతార్‌లో చేతిలో పందెం కోడి పట్టుకుని కనిపిస్తున్న కొత్త లుక్ విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఈ మూవీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయి. షూటింగ్ మొత్తం ఈ నెల చివరి నాటికి పూర్తి కానుంది. షూట్ పూర్తవగానే విశ్వక్‌సేన్ ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టనున్నా డని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్‌ను నెక్స్ట్ లెవల్‌లో చూపించబోతన్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్, లుక్స్ చెబుతున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి నుంచి మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ సింగిల్ సుట్టంలా సూసి పోకలా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణ లో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

జనంసాక్షి సర్వే నూటికి నూరుపాళ్లు నిజమైంది

- ప్రజా సమస్యల పరిష్కారంలో జనంసాక్షి పాత్ర కీలకం
- క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

చంద్రుగొండ /అన్నపురెడ్డిపల్లి, జనవరి 18(జనంసాక్షి): తెలంగాణ లో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జనంసాక్షి నిర్వహించిన సర్వే నూటికి నూరుపాళ్ళు నిజమైందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. జనంసాక్షి దినపత్రిక 2024 క్యాలెండర్ ను గురువారం ఆయన ఆవిష్కరించారు. తొలుత చంద్రుగొండ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని పలు సమస్యలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల ముందు ప్రీ పోల్ సర్వే చేపట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని నిర్భయంగా ఫలితాలను వెల్లడించి సంచలనం సృష్టించిందని అన్నారు. జనంసాక్షిలో వస్తున్న కథనాలు తాను ప్రత్యేకంగా చదువుతానని నిజమైన వార్తలు ప్రచురించడంలో జనంసాక్షి ముందుంటుందని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు పాత్ర కీలకమని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలను, ఇబ్బందులను, వాస్తవికతను బహిర్గత పరచడంలో జనంసాక్షి మరింత దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్న తీరును ఆయన అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో భాస్కరాచారి, చంద్రుగొండ రిపోర్టర్ పాషా, అన్నపురెడ్డి పల్లి రిపోర్టర్ కృష్ణ, శ్రీనివాసాచారి, సతీష్, వంశిరాజ్, మండల ఎంపీపీ భానోత్ పార్వతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యనాయక్, ఉప్పతల ఏడుకొండలు, ఎంపీడీవో రేవతి, మండల ప్రత్యేక అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ కుటుంబానికీ ఆర్టీసీ ఆర్థికసాయం

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి) : రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన కండక్టర్ కుటుంబానికి టీఎస్ఆర్టీసీ అండగా నిలిచింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూ.40 లక్షల ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించింది. హైదరాబాద్ బస్ భవన్ లో గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాండూరు డిపో కండక్టర్ లక్ష్మణ్ కుటుంబానికి రూ.40 లక్షల విలువైన చెక్కును యూబీఐ అధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అందజేశారు. తాండూరు డిపోనకు చెందిన కండక్టర్ లక్ష్మణ్ రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. శిక్షణకు జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీకి వెళ్తుండగా ద్విచక్రవాహనం ఢీకొని ఆయన మృతి చెందారు. హైదరాబాద్ శివారు హకీంపేటలో గత ఏడాది జూన్ 22న జరిగిందీ ప్రమాదం. ఈ ఆపద సమయంలో యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ బాధిత కుటుంబాన్ని ఆదుకుంది. ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉంది. ప్రమాదాలు జరిగిన సమయంలో సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ కింద (ఉద్యోగి వేతనం ప్రకారం) కనీసం రూ.40లక్షలు వరకు యూబీఐ అందజేస్తోంది. రూ.40 లక్షల ఆర్థిక సాయం అందించడంపై టీఎస్ఆర్టీసీ, యూబీఐకి కండక్టర్ లక్ష్మణ్ భార్య జ్యోతి, కుమారుడు అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఈడీ ఎస్.కృష్ణకాంత్, ఫైనాన్స్ అడ్వజర్ విజయపుష్ప, సీపీఎం ఉషాదేవి, యూబీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, తాండూరు బ్రాంచీ మేనేజర్ అరుణ్ కుమార్, రంగారెడ్డి డిప్యూటీ ఆర్ఎం రాజు, తాండూరు డీఎం సమత, తదితరులు పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్‌ను జయించడంలో హెచ్‌పివి వ్యాక్సిన్‌ది కొత్త యుగం

ఖైరతాబాద్, జనవరి 18 (జనం సాక్షి) : గర్భాశయ క్యాన్సర్ చికిత్సలో హెచ్.పి.వి వ్యాక్సిన్‌ను ప్రవేశ పెట్టడం అనేది క్యాన్సర్ నివారణలో ఒక అద్భుత మైన అభివృద్ధి అని హెచ్.పి.వి కంపెనీ ప్రతినిధు లు గురువారం నగరంలో విడుదల చేసిన ప్రకటన లో పేర్కొన్నారు. దీర్ఘకాలంగా మహిళల ఆరోగ్యం లో అత్యంత భయంకరమైన విరోధులలో గర్భాశ య క్యాన్సర్ ఒకటని, ఏటా 70 వేల మంది ప్రాణా లు కోల్పోతున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం, వేలాది మంది మహిళలు ఈ వ్యాధితో తమ జీవి తాలను కోల్పోతుండటం వినాశకరమైన వాస్తవం అన్నారు. కానీ ఇటీవలి కాలంలో గర్భాశయ క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాటంలో కొత్త శకానికి హెచ్.పి.వి సంకేతం అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) ప్రకారం 30 ఏళ్ళు అంత కంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు ప్రతి ఐదు నుండి పది సంవత్సరాలకు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని అన్నారు. ముందస్తుగా గుర్తించడం విజయవంతమైన చికిత్స, మనుగడ అవకాశాలను గణనీయంగా పెంచుతుందన్నారు.

తమ్మినేనికి సీపీఎం నాయకుల పరామర్శ

ఖమ్మం, జనవరి 18 (జనంసాక్షి) : హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను పరామర్శించేందుకు ఖమ్మం జిల్లా సీపీఎం బృందం గురువారం హైదరాబాద్ వెళ్లారు. కుటుంబ సభ్యులను కలిసి తమ్మినేని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై విక్రమ్, నాయకులు మాదినేని రమేష్, మడుపల్లి గోపాలరావు పాల్గొన్నారు.

28న కరీంనగర్‌కు అమిత్‌షా రాక

- కార్యకర్తల సమ్మేళనానికి హాజరుకానున్న అమిత్ షా
- బీజేపీని గెలిపిస్తేనే తెలంగాణకు కేంద్రం అదనపు నిధులు
- మోదీ ప్రభుత్వ విజయాలను, అందించిన నిధుల వివరాలను జనంలోకి తీసుకెళ్లండి
- సిరిసిల్ల బీజేపీ సమావేశంలో బండి సంజయ్ వ్యాఖ్యలు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, జనవరి 18 (జనంసాక్షి) : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈనెల 28న కరీంనగర్ రానున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని క్రియాశీల కార్యకర్తలతో నిర్వహించే సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించనున్నారని వివరించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని లహరి ఫంక్షన్ హాలులో గురువారం జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి హాజరైన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈ విషయాన్ని ప్రకటించారు. సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ, అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, రాష్ట్ర నాయకులు మీసాల చంద్రయ్య, క్రిష్ణారెడ్డి, చెన్నమనేని వికాస్ రావు, ఆరెపల్లి మోహన్, బాస సత్యనారాయణ, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన నాయకుల్లోని జోష్ ను చూసిన సంజయ్ మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తల జోష్ చూసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయడానికే భయపడుతున్నాయని వ్యాఖ్యానించారు. 'సిరిసిల్ల జిల్లాలో అధికారంలో ఉన్నన్నాళ్లు కేటీఆర్ బీజేపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టినా భరించారు. కొట్లాడారు. జైలుకు వెళ్లారు. మీ పోరాటానికి హ్యాట్సాఫ్' అని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ సర్కారేననే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. రాష్ట్రంలోనూ బీజేపీ నుండి అత్యధిక మంది ఎంపీలు గెలిస్తేనే తెలంగాణకు అదనపు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే మోదీతోనే సాధ్యమనే భావన కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని ఆ పార్టీల కార్యకర్తలు కూడా చెబుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తనను ఎంపీగా గెలిపించిన తరువాత చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తరువాత ఏనాడూ ఖాళీగా కూర్చోలేదని, బీజేపీ కార్యకర్తలు తలెత్తుకుని కాషాయ జెండా పట్టుకుని తిరిగేలా పోరాటాలు చేశానన్నారు. కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్, మోదీ చేసిందేమిటని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పసలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎంపీగా గెలిచాక దాదాపు 10 వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందనే పూర్తి వివరాలను వెల్లడించడంతోపాటు అతి త్వరలో గ్రామ గ్రామాన ఈ మేరకు ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నోళ్లు మూయిస్తానని చెప్పారు.

ప్రజలపై భారం పెట్టొద్దు

- ఎంత కష్టమైనా అధికారులు, ప్రభుత్వం కలిసి పని చేసి ప్రజలకు మేలు చేద్దాం
- ప్రజల అవసరాలు తీర్చేలా ఆరు గ్యారంటీలకు అవసరమైన నిధులను సమకూర్చుకోవాలి
- ఆస్తులు సృష్టించడం ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజలకు పంచడమే ప్రజా పాలన లక్ష్యం
- బడ్జెట్ ప్రతిపాదనల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి) : ప్రజలపై భారం మోపకుండ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యామ్నాయ వనరుల సమీకరణపై దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుదామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక బడ్జెట్ ప్రతిపాదనల తయారీపై రెవెన్యూ, గృహ నిర్మాణం, ఐ అండ్ పిఆర్, ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్తులు సృష్టించి, సృష్టించిన ఆస్తులతో వచ్చిన ఆదాయం ప్రజలకు పంచడానికి ఎంత కష్టమైన అదికారులు, ప్రభుత్వం కలిసి పని చేసి ప్రజలకు మేలు చేద్దామని దిశానిర్దేశం చేశారు. తెలంగాణను ప్రజాస్వామిక, సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి చేయడమే ప్రజా పాలన లక్ష్యమని వివరించారు. ప్రజలకు మేలు చేయడమే ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని కోరారు.

ధరణితో ప్రజల హక్కులను కాలరాయొద్దు

గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలో కాస్తు కాలం తొలగించి రైతుల హక్కులను కాలరాసిందన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి ఉండొద్దని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రతి సంవత్సరం జమా బంధీ చేసేవారని గుర్తు చేశారు. 2014 తరువాత ఆ విధానం పాటించకుండ ఐదారు సంవత్సరాలు రెవెన్యూ సదస్సులు నిర్వహించకుండ జమా బంధీని నిలుపుదల చేయడం వల్ల అనేక సమస్యలతో రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి సాఫ్ట్వేర్ తీసుకొచ్చి ప్రభుత్వ, అసైన్డ్, మాన్యం, ఎండోమెంట్, అనేక త్యాగాలు, పోరాటాలు చేసిన ఫలితంగా వచ్చిన చట్టాల ద్వారా వచ్చిన భూములను పార్ట్ బి లో పెట్టి ఆ రైతుల హక్కులను కాలరాసిందన్నారు. పార్ట్ బిలో ఉన్న భూములను క్లియర్ చేయడానికి కావాల్సిన సిస్టం కూడా లేకుండా చేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధరణి వల్ల ప్రజలకు సంబంధించిన భూములు కొంత మంది ఆధీనంలోకి వెళ్లాయని, అదే విధంగా ప్రభుత్వ భూములు సైతం కొద్ది మంది చేతుల్లోకి వెళ్లాయని వాటిని గుర్తించి తిరిగి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. 2014 సంవత్సరం వరకు రాష్ట్ర వ్యాప్తంగా అసైన్ చేసి పంపిణీ చేసిన భూముల వివరాలు? 2014 నుంచి 2024 సంవత్సరం వరకు గత ప్రభుత్వం వెనక్కి తీసుకున్న భూములు? వాటిని ఏ అవసరాల కోసం వాడారు? వెనక్కి తీసుకున్న భూముల్లో మిగిలి ఉన్న భూమి ఎంత? అన్ని వివరాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖను అదేశించారు.

తెలంగాణలో జరిగిన ప్రతి పోరాటం భూమి కోసమే

తెలంగాణలో జరిగిన ప్రతి పోరాటం భూమి కోసమే జరిగిందని డిప్యూటి సీఎం వివరించారు. 1945-1952 మధ్యన జరిగిన తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం, ఆతరువాత జరిగిన నక్సల్ బరి ఉద్యమం, 1969 తెలంగాణ పోరాటం ఇలా అనేక పోరాటాలు భూమి కోసమే జరిగాయని ఆపోరాటాల ఫలితంగా గత ప్రభుత్వాలు చట్టాలు తెచ్చి టెనన్సీ యాక్ట్, భూ సంస్కరణల చట్టం ద్వారా రైతులకు భూములపై హక్కులు కల్పించారని చెప్పారు. ఈ హక్కులను ధరణి పేరిట కాలరాయడం సరికాదన్నారు. 2004- 2009 మధ్య ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నక్సల్స్ తో జరిపిన చర్చలు ప్రజా సంఘాల నాయకులు చేసిన 104 రికమండేషన్స్ లో 93 రికమండేషన్స్‌కు కోనేరు రంగారావు కమిటి ద్వారా చట్టాలు చేసి భూ సమస్యలు పరిష్కారం కొరకు సీసీఎల్ఏ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రత్యేక అధికారులు నియమించినట్టు గుర్తు చేశారు. ప్రజలు చేసిన పోరాటాలు, త్యాగాలతో చేసిన చట్టాల ద్వారా భూమిపై ప్రజలు తెచ్చుకున్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన ఆపద్బాంధు, పిడుగుపాటుతో చనిపోయిన కుటుంబాలకు అందించే ఆర్థిక సహాయానికి సంబంధించిన పథకాలకు నిధులు కేటాయించకుండ గత ప్రభుత్వం ఆపివేసిందని అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో తెలంగాణకు 1.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి మాత్రమే నిధులు ఇచ్చిందని, 2023-24 సంవత్సరంలో ఇండ్ల నిర్మాణ పథకానికి తాత్కలిక బ్రేకులు వేసిందని అధికారులు చెప్పారు. వచ్చే వార్షిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం తయారు చేసిన ప్రతిపాదనలను డిప్యూటీ సీఎంకు వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2లక్షల ఇండ్ల నిర్మాణానికి గాను 67 వేల ఇండ్ల నిర్మాణం పూర్తి చేశామని, మిగతా ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయని చెప్పారు.

మంత్రి తమ్మలతో కలిసి వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత జౌలి, ఉద్యానవన శాఖలపై సమీక్ష

2024-25 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత జౌలి, ఉద్యానవన శాఖలపై డిప్యైటీ సీఎం సమీక్షించారు. రైతు బీమా, పంటల బీమా, రైతుబంధు, ఆయిల్ ఫామ్ పంటల సాగు, ధాన్యం కొనుగోలు, డ్రిప్ సాగుకు కేటాయించిన నిధుల ఖర్చులపై చర్చించారు. నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా సంపూర్ణంగా అరికట్టాలని, విత్తన తయారీలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని కంపెనీలపై ఉక్కు పాదం మోపాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. చేనేత జౌలి శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. బతుకమ్మ చీరలు, విద్యార్థులకు అందించే యూనిఫామ్ వస్త్ర తయారీ గురించి ఆరా తీశారు. ఈ వార్షిక సంవత్సరానికి కావలసిన బడ్జెట్ ప్రతిపాదనలు ఆయా శాఖల అధికారులు ఆర్థిక శాఖ అధికారులకు అందజేశారు. ఈ సమవేశంలో ర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, శ్రీనివాసరాజు, ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఫైనాన్స్ జాయింట్ సెక్రెటరీ హరిత, వ్యవసాయ శాఖ సెక్రటరి రఘునందన్ రావు, డిప్యూటి సీఎం సెక్రటరి కృష్ణ భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనలో

ముందు వరుసలో తెలంగాణ

- తెలంగాణ ఏర్పాటైనప్పుడు రాష్ట్రంలో 13.18 శాతం పేదరికం
- నీతి ఆయోగ్ సర్వేలో పదేళ్ళలో 13.18 శాతం నుంచి 3.76 శాతానికి తగ్గిన పేదరిక నిర్మూలన
- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్

కరీంనగర్, జనవరి 18 (జనంసాక్షి) : గడిచిన పదేండ్లలో పేదరిక నిర్మూలనలో తెలంగాణ రాష్ట్రం ముందువరుసలో నిలిచిందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ తెలిపారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియూ సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వ్యసాయం పెరిగిందని, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో నిలిచిందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పేదరికం తగ్గిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజన బిడ్డలు అనారోగ్యం నుంచి బయటపడ్డారని తెలిపారు. పరిశ్రమలకు 24 గంటల కరెంటు ఇవ్వడంతో మూడు షిఫ్టుల్లో కార్మికులు పని చేస్తున్నారని, నీతి ఆయోగ్ సంస్థ ప్రతి ఏడాది వివిధ అభివృద్ధి కార్యక్రమాల పని తీరు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పేదరికం ఏ విధంగా నిర్మూలన చేయడం జరిగింది అనే దానిపై ప్రకటన చేసిందని, తెలంగాణ రాష్ట్రం పేదరిక నిర్మూలన లో ముందు వరుసలో నిలవడం గర్వంగా ఉందని అన్నారు. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు రాష్ట్రంలో 13.18 శాతం మంది ప్రజలు కటిక దరిద్రంలో ఉండే వారని ఇటీవల నీతి ఆయోగ్ సంస్థ దేశవ్యాప్తంగా 10 అంశాలపై సర్వే నిర్వహించిందని, తెలంగాణ లో 12 అంశాలపై సర్వే నిర్వహిస్తే 13.18 శాతం నుంచి 3.76శాతానికి పేదరికం నిర్మూలన తగ్గిందని స్వయంగా నీతి ఆయోగ్ సంస్థనే పత్రిక ప్రకటన జారీ చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం తగ్గిందని, దీనికి ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై కేసీఆర్ గారు సీఎం అయ్యాక గోదావరి, కృష్ణ నదులపై ప్రాజెక్టుల,తెలంగాణ లో ఉన్నటువంటి 44 వేల చెరువులను పునరుద్ధరించడం ద్వారా రెండు పంటలకు సాగునీళ్లు ఇవ్వడంతో పాటు వ్యవసాయ విస్తీర్ణం పెరగడంతో పాటు ధాన్యం ఉత్పత్తి లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గ్రామాల్లో సర్పంచ్ లు గ్రామాల్లో పరిశుభ్రత వంటి అంశాలపై శ్రద్ధ పెంచడంతో, అనారోగ్య కారణాల నుంచి ప్రజలు బయట పడ్డారు. పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ ఉద్యమ నేత ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నీ రంగాల్లో అభివృద్ధి చేశారు కాబట్టే తెలంగాణ రాష్ట్రం పేదరిక నిర్మూలన రాష్ట్రంగా దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105